ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
11-4-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 70, పేజీలు : 12 వెల : 6.50

కారు నంబరుకు రూ. 132 కోట్ల ధర! 9లో

అమృత్‌పాల్ సన్నిహితుడు పపల్ ప్రీత్‌సింగ్ అరెస్టు


ఎన్‌సిపి అధినేత పవార్


సిపిఐ అగ్రనేత డి. రాజా


టిఎంసి అధినేత్రి మమత

# 3 పార్టీలకు ఝలక్


## ఎన్‌సిపి, టిఎంసి, సిపిఐల జాతీయ హోదాను రద్దు చేసిన సిఇసి

### ఆమ్ ఆద్మీ పార్టీకి జాతీయ హోదా

### ఆరు పార్టీలకు రాష్ట్ర హోదా రద్దు

### బిఆర్‌ఎస్‌కు ఎపిలో రాష్ట్ర హోదా లేదు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** పార్లమెంటుకు జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అనేక సమీకరణాలు హటాత్తుగా తెరపైకి వస్తున్నాయి. అందులోభాగంగానే సోమవారం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటివరకూ జాతీయ పార్టీలుగా చెలామణి అయిన తృణమూల్‌కాంగ్రెస్, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, భారత కమ్యూనిస్టు పార్టీలకు జాతీయ హోదాను తొలగిస్తూ తన నిర్ణయాన్ని ప్రకటించింది. దీనితో కేంద్ర రాజకీయాల్లో క్రియాశీలకంగా మారుతున్న శరద్‌పవార్, బెంగాల్ టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీలకు ఒకవిధంగా ప్రతిష్టకు భంగం వాటిల్లినట్లే భావించాలి. అంతేకాకుండా కేంద్ర ఎన్నికలసంఘం ఇపుడు ఆమ్ ఆద్మీపార్టీకి జాతీయ హోదాను కల్పించింది. పంజాబ్, ఢిల్లీల్లో అధికారంలో ఉన్న ఆపార్టీ జాతీయ హోదాకు అవసరమైన అన్ని నిబంధనలు భర్తీచేసుకుంది. గతనెలలోనే ఎన్నికల సంఘం ఎన్‌సిపి, టిఎంసి, సిపిఐల వాదనలను విన్నది. ఇందుకు సంబంధించి గతంలోనే ఈపార్టీలకు నోటీసులు జారీచేయడంతో వారంతా తమతమ వాదనలు వినిపించారు. సార్వత్రిక ఎన్నికలవరకూ తమ పార్టీలకు జాతీయ హోదాను కొనసాగించాల్సిన అవసరం ఎంతో ఉందని ఆపార్టీల న్యాయవిభాగాలు వాదనలు వినిపించాయి. ప్రస్తుత లోక్‌సభలో వాటి జయాపజయాల ఆధారంగానే వాటికి నోటీసులు జారీచేసామని చెపుతోంది. ఎన్నికల సంఘం నిబంధనలప్రకారం ఎన్నికల చిహ్నాలు గుర్తింపు కేటాయింపుల ఉత్తర్వులు 1968 ప్రకారం లోక్‌సభ ఎన్నికల్లో ఏదేని రాష్ట్రంలో ఒక పార్టీకి ఆరుశాతం ఓట్లు లభిస్తేనే జాతీయ హోదా లభిస్తుంది. లేదా ఆపార్టీనుంచి గెలిచిన ఎంపిల్లో కనీసం ≫2



# కలవరపెడుతున్న కరోనా

### దేశంలో ఒక్కరోజులోనే ఆరువేల కేసులు

### విస్తరిస్తున్న కొత్త వేరియంట్లు

### మొదలైన మాక్ డ్రిల్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** దేశంలో కొవిడ్ 19 కేసులు పెరుగుతుండటంతో ఆస్పత్రుల సంసిద్ధతను అంచనా వేయడానికి కేంద్ర ఆరోగ్యశాఖ దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహిస్తోంది. గత కొన్ని రోజులుగా కొత్త కేసులు, పాజిటివిటీ రేటు పెరుగుతుండటం కలవరపెడుతోంది. వైరస్ వ్యాప్తి కట్టడికి ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు మళ్లీ నిబంధనలను అమల్లోకి తెచ్చాయి. అటు కేంద్ర ప్రభుత్వంకూడా అప్రమత్తమైంది. కొవిడ్ బాధితులకు చికిత్స అందించే ఆసుపత్రుల్లో సౌకర్యాలపై సోమవారం, మంగళవారం రెండు రోజులపాటు మాక్‌డ్రిల్ నిర్వహిస్తోంది. కొవిడ్ 19 కట్టడికి ఆస్పత్రుల సంసిద్ధతను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం చేపట్టింది.

దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు సోమవారం మాక్‌డ్రిల్ మొదలుపెట్టగా, మంగళవారం కూడా ఈప్రక్రియ కొనసాగనుంది. ఆస్పత్రుల్లో పడకలసామర్థ్యం, ఐసోలేషన్, ఆక్సిజన్ వసతి ఉన్న బెడ్‌లు, వెంటిలేటర్, ఐసియు బెడ్ల ≫2

# ఇంటర్ దాకా అమ్మ ఒడి

### ● పాఠ్యాంశాల వారీగా టీచర్లకు ప్రత్యేక శిక్షణ ● ఒప్పంద ఉపాధ్యాయులకు వేసవిలో తర్ఫీదు ● 3 నుంచి 5 గ్రేడ్లు ప్రైమరీ విద్యార్థులకు టోఫెల్ పరీక్షలు, ఉత్తీర్ణులకు టోఫెల్ ప్రైమరీ సర్టిఫికెట్ : సిఎం జగన్



**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్త ప్రతినిధి:** బడిఈడు పిల్లలు కచ్చితంగా పాఠశాలలకు హాజరయ్యే దిశలో చర్యలు తీసుకోవాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశించారు. స్కూళ్లకు వస్తున్న విద్యార్దులపై నిరంతరం ట్రాకింగ్ ఉండాలన్నారు. సచివాలయాల, వాలంటీర్ల వ్యవస్థతో క్షేత్రస్థాయిలో విద్యాశాఖ సమన్వయంలో ఉండన్నారు. దీన్ని మరింత సమర్ధవంతంగా వాడుకోవాలన్నారు. పిల్లలు పాఠశాలలకు రాని పక్షంలో కచ్చితంగా తల్లిదండ్రులకు సమాచారాన్ని అందిస్తున్నామన్నారు. అమ్మఒడి కార్యక్రమాన్ని ఇంటర్ విద్యవరకు అందజేస్తామన్నారు. సిఎం జగన్ తన క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖపై సమీక్షను నిర్వహించారు. వచ్చే సంవత్సరంలో విద్యాకానుక, పాఠ్యాంశ ఉపాధ్యాయులు, 1998 డీఎస్సీ అభ్యర్దులకు వేసవిలో శిక్షణ తరగతులు, ఇంరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ (ఐఎఫ్‌సీ) ఏర్పాట్లు తదితరంశాలపై చర్చించారు. ఈ సమీక్షా సమావేశంలో సిఎం జగన్ మాట్లాడుతూ పిల్లలను కచ్చితంగా బడికి పంపే విధంగా అమ్మ ఒడిని వర్తింప చేస్తున్నామన్నారు. అమ్మఒడిని ఇంటర్ విద్యకు విస్తరిస్తున్న క్రమంలో ప్రతి విద్యార్ధిని ట్రాక్ చేయాలన్నారు. అందుకే డ్రాప్ అవుట్ అనే ప్రశ్న ఉత్పన్నం కాకుండా అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనిపై ఎప్పటికప్పుడు సమర్ధవంతమైన పర్యవేక్షణ జరగాలన్నారు. వచ్చే విద్యాసంవత్సరం ఆరంభం నాటికి ప్రతి విద్యార్ధి కానుకను అందించాలన్నారు. విద్యార్దులకు పంపిణీ చేయాల్సిన పుస్తకాల ముద్రణ ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. మే 15 నాటికి అన్ని రకాలుగా సిద్ధమవుతున్నాయని సమావేశంలో అధికారులకు సిఎం జగన్ తెలిపారు. ఈ తేది నాటికి పుస్తకాల ముద్రణ పూర్తి చేసి, సకాలంలో విద్యార్థులకు అందించే విధంగా ముందుకు సాగాలన్నారు.

ప్రతి పాఠశాలల్లోను ప్రాథమిక విద్యాస్థాయి నుంచే పిల్లలకు ప్రతి సబ్జెక్టులోను పట్టుకోసం ఈ విధానాన్ని తీసుకుని వచ్చామన్నారు. దీనివల్ల చక్కటి పునాది ఏర్పడుతుందన్నారు. పిల్లల్లో నైపుణ్యాలు మెరుగుపడతాయన్నారు. గతంలో పాఠ్యంశాల ఉపాధ్యాయులకు మంచి శిక్షణ ఇవ్వా లని సీఎం ఆదేశాల నేపథ్యంలో పాఠ్యంశాల టీచర్లుకు ఐఐటి మద్రాస్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్ కోర్సుల ఏర్పాటు సిఎం జగన్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీల్లో బోధనా పద్ధతుల్లో నైపుణ్యాలను పెంచేలా కోర్సు ఉంటుందన్నారు. వచ్చే రెండేళ్ల పాటు ఈ సర్టిఫికేట్ కోర్సు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. 1998 డీఎస్సీ అభ్యర్థులకు వేసవి శిక్షణ తరగతులు నిర్వహించుతున్నట్లు వెల్లడించారు. పిల్లల సంఖ్యకు తగినట్లు సమీక్ష చేసుకుని వారి అవసరాలకు అనుగుణంగా టీచర్లను నియమించాలని సిఎం జగన్ ఆదేశించారు. పిల్లలకు ఎక్కడా కుడా ఉపాధ్యాయులు సరిపోలేదన్నారు. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ఫ్యానెల్స్ (ఐఎఫ్‌పీ) ఏర్పాట్లుపైన సిఎం జగన్ సమీ ≫2


వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ శివారెడ్డి

### వైఎస్సార్సీ నేత హత్యకేసు:

## 8 మంది అరెస్టు

### కొనసాగుతున్న దర్యాప్తు

**కమలాపురం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** వైఎస్సార్సీ నేత హత్య కేసులో 8 మందిని అరెస్టు చేసినట్లు కడప డిఎస్పీ బి.వెంకట శివారెడ్డి తెలిపారు. ఆయన వివరాల మేరకు కమలాపురం పట్టణం 20వ వార్డు పరిదిలోని తెలుగువీధిలో నివాసముంటున్న జయశంకర్ రెడ్డికి గిడ్డంగి వీధిలో నివాసం ఉంటున్న పల్లె రామసుబ్బారెడ్డి కుటుంబానికి అమ్మాయి ప్రేమ వివాహం విషయంలో మనస్పర్థలు ఉన్నాయి. పల్లె శేఖర్‌రెడ్డి కుమార్తెను మృతుడు కె.జయశంకర్‌రెడ్డి కొడుకు ప్రేమ వివాహం చేసుకోవడంతో ఆ వివాహం ముద్దాయి పల్లె రామసుబ్బారెడ్డి, శేఖర్‌రెడ్డి కుటుంబాలకు ఇష్టం లేకపోవడంతో పాటు ఈవిషయంలో మృతుడు తన కుమారున్ని ప్రోత్స ≫2

## ● రూ. 3 వేల కోట్లతో

# భావనపాడు పోర్టు

### 19న సిఎం శంకుస్థాపన, పోర్ట్‌సిటీగా శ్రీకాకుళం ప్రాంతం

### రాష్ట్ర పరిశ్రమల మంత్రి అమర్నాథ్


భావనపాడు పోర్టుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలిస్తున్న పరిశ్రమల మంత్రి అమర్నాథ్

**విశాఖపట్నం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మరొక చారిత్రాత్మక ఘట్టానికి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అంకురార్పణ చేయబోతోంది వెనకబడిన ప్రాంతంగా ముద్రపడిన శ్రీకాకుళం జిల్లాకు మహర్దశ పట్టనుంది చాలాకాలంగా ఉత్తరాంధ్ర ప్రజలు ఎదురుచూస్తున్న భావనపాడు పోర్టు నిర్మాణానికి సుముహూర్తం నిర్ణయమైంది. ఈనెల 19వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి భావనపాడు పోర్ట్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, మాజీ ఉపముఖ్య మంత్రి ధర్మాన కృష్ణదాసు, మారిటైన్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి తదితరులు సోమవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ సుమారు 3వేల కోట్ల రూపాయలతో 230 ఎకరాలలో పోర్టు నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు చెప్పారు. పోర్టు నిర్మాణానికి కావలసిన భూమిని సేకరించి సిద్ధంగా ఉంచామని తెలిపారు. రాష్ట్రంలో విశాఖపట్నం పోర్ట్ తర్వాత భావనపాడు పోర్టుకు అంత ప్రాధాన్యత లభించనున్నదని చెప్పారు. రాష్ట్రంలో నాలుగు పోర్టుల నిర్మాణాన్ని ≫2

### 24-30 నెలల్లో

## భోగాపురం

# ఎయిర్‌పోర్టు

### మే 3న శంకుస్థాపన : మంత్రి అమర్నాథ్

**విశాఖపట్నం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న భోగాపురం అంతర్జాతీ విమానాశ్రయానికి మే నెల 3వ తేదీన శంకుస్థాపన చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్ణయించారని రాష్ట్ర ఐటీ పరిశ్రమల, మౌలిక వసతుల శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడించారు. ఈ విమానాశ్రయ నిర్మాణం ద్వారా ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుందని మారిటైన్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి అన్నారు. భోగాపురం విమానాశ్రయ నిర్మాణనకి సేకరించిన భూములను మంత్రి అమర్నాథ్ సోమవారం సందర్శించారు. ట్రంపెట్ రహదారి నిర్మాణం జరిగే ప్రదేశాన్ని ముఖ్యమంత్రి నిర్వహించే భారీ బహిరంగ సభ ప్రదేశాలను ఆయన పరిశీలించారు. జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పల నాయుడు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాలవలెవన్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో అంతకుముందు సన్‌రేరీసార్ట్‌లో సమావేశాన్ని నిర్వహించారు ఇప్పటివరకు జరిగిన భూ సేకరణ ప్రక్రియను తెలుసుకున్నారు.

శంకుస్థాపన ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లపై అధికారులు, నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మీడియాతో భోగాపురం, విమానాశ్రయ నిర్మణాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా భావిస్తోందని చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రజల సుదీర్ఘ స్వప్నం నెరవేరే రోజు ఆసన్నమయ్యిందని అన్నారు. శంకుస్థాపన జరిపేందుకు అవసరమైన అన్ని రకాల లాంఛనాలను పూర్తి చేశామని చెప్పారు. సుమారు ≫2

# అమెరికాలో మళ్లీ కాల్పులు

### ఐదుగురు మృతి

**లూయిస్‌విల్లే,ఏప్రిల్ 10:** అమెరికాలోని కెంటకీ రాష్ట్రం లూయిస్‌విల్లేలో కాల్పుల ఘటన జరిగింది. ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందగా, 8మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో ఇద్దరు పోలీస్ అధికారులున్నారు. కాల్పులకు పాల్పడ్డ అనుమానితుడు కూడా మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అతడు బ్యాంక్ మాజీ ఉద్యోగిగా తెలుస్తోంది. అయితే, ఐదుగురు మృతుల్లో ఇతడు కూడా ఒకడా..? అన్న దానిపై స్పష్టతలేదు. డౌన్‌టౌన్ ప్రాంతంలోని ఓల్డ్ నేషనల్ బ్యాంక్ వద్ద ఈ కాల్పుల ఘటన జరిగింది. ఓ దుండగుడు బ్యాంక్ వద్ద గుమికూడిన జనంపై విచక్షణారహితంగా కాల్పులకు పాల్పడ్డట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. పోలీస్ బృందాలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నాయి. పౌరులు ఎవరూ అక్కడికి రావొద్దని పోలీసులు సూచించారు.

### వైద్య పరిషత్‌లో

# అవినీతి తిమింగలం

### అక్రమాలు గుట్టురట్టు చేసిన సిసిఆర్ సంస్థ

### జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి ఎం.కృష్ణవేణిని వెంటనే సస్పెండ్ చేయాలి

**విజయవాడ, ఏప్రియల్ 10, ప్రభాతవార్త :** అనంత వైద్య విధాన పరిషత్‌లో అవినీతి తిమింగలం సాక్షాత్తు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి ఎం.కృష్ణవేణి జిల్లా డిసిహెచ్‌ఎస్‌లో తప్పుడు ధృవీకరణతో పదోన్నతి పొంది విధులు నిర్వహిస్తూ హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించి అక్రమ బదిలీలు చేయడం, రెండుసార్లు ఎన్నికలు కోడ్ ఉల్లఘించిన ఎం.కృష్ణవేణి, జూనియర్ అసిస్టెంట్ డైసీ విజయరాణిపై చర్యలు తీసుకోకపోవడంపై తదితర అక్రమాలపై గవర్నర్‌కు రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు సిసిఆర్ జాతీయ సంస్థ ఫిర్యాదు చేసింది. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ డిసిహెచ్ కార్యాలయంలో పలుమార్లు ఆర్‌టిఐ చట్టాన్ని నిర్వీర్యం చేయడంతో 40మంది ఉద్యోగులు డిసిహెచ్‌ఎస్ అధికారినిపై ఫిర్యాదు చేయడం, ప్రభుత్వ డిసిహెచ్‌ఎస్ కార్యాలయంలో మద్యం సేవిస్తూ జల్సా చేస్తున్న ఉద్యోగులు రామ్‌ప్రసాద్, పవన్‌పై నేటి వరకు చర్యలులేవు. ఇంత అవినీతికి పాల్పడిన ఎం.కృష్ణవేణిని సస్పెండ్ చేసి విచారణ జరిపించాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి.

రాష్ట్రంలో అనంతపురం జిల్లా నుండి వచ్చిన ఫిర్యాదుల కారణంగా అనంతపురం జిల్లా వైద్య విధాన పరిషత్‌లో కౌన్సిల్ ఫర్ సిటీజెన్స్ రైట్స్ (పౌర మానవ హక్కుల సంస్థ) 6 నెలలుగా జరిపిన ఆసుపత్రుల రికార్డుల తనిఖీలు మరియు సంస్థ ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ సర్వేలు మరియు విచారణలలో వెలుగులోకి వచ్చిన అవినీతి అక్రమాలు, నిధుల దుర్వినియోగానికి సంబంధించిన ఆధారాలతో సహా 200 పేజీల పూర్తి నివేదిక వివరాలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్‌కు మరియు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శికి పంపడం జరిగింది. ఆదర్శంగాఉండాల్సిన అధికారి ఆర్‌టిఐ చట్టాన్ని పలుమార్లు ≫2


సోమవారం శింగనమల నియోజకవర్గంలో బిసిలతో నిర్వహించిన ముఖాముఖిలో లోకేష్

# ఆ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం

### 10 నియోజకవర్గాల్లో బిసి భవనాలు: లోకేష్

**అనంతపురం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త బ్యూరో :** రాష్ట్రంలో వైఎస్సార్సీ హయాంలో సిఎం జగన్ రద్దు చేసిన పథకాలన్నీ టిడిపి అధికారంలోకి వచ్చాక పునరుద్ధరిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ వెల్లడించారు. టిడిపి అధికారంలోకి వచ్చాక 10 నియోజకవర్గాల్లో బిసి భవనాలు నిర్మిస్తాం, మొబైల్‌లో బటన్ నొక్కగానే ప్రభుత్వమే మీ ఇంటికి శాశ్విత బిసి కుల ధృవీకరణ పత్రాలు పంపించే ఏర్పాటు చేస్తామని ఆయన వెల్లడించారు. యువగళం పేరుతో యువనేత నారాలోకేష్ చేపట్టిన పాదయాత్ర 66 వ రోజు సోమవారం అనంత ≫2



సోమవారం న్యూఢిల్లీలో ప్రపంచ హోమియోపతి సదస్సులో పాల్గొన్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ తదితరులు

# భావనపాడు పోర్టు

≫ చేపడుతున్నామని ఇందులో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్‌తో ఒక పోర్టు నిర్మాణం జరుగుతుందని ఆయన చెప్పారు. భావనపాడు పోర్టు అందుబాటులోకి వస్తే ఈ ప్రాంత రూపురేఖలు మారిపోతాయని ఆయన చెప్పారు. ఈ పోర్టు వలన శ్రీకాకుళం పోర్టు సిటీగా మారబోతుందని అని కూడా అమర్నాథ్ ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఈ పోర్టుకు ఎటువంటి అనుమతులు రాకుండానే శంకుస్థాపన చేసిందని అయితే తమ ప్రభుత్వం ఈ పోర్టు నిర్మాణానికి కావలసిన అన్ని అనుమతులను సిద్ధంచేసిన తర్వాతే శంకుస్థాపన చేస్తోందని మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు. ఈ నేపధ్యంలో మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి మాట్లాడుతూ ఈ పోర్టుకు ఇచ్చిన నిర్వాసితులకు కూడా పూర్తి స్థాయిలో పరిహారం చెల్లిస్తున్నామని చెప్పారు. రామయ్యపట్నం పోర్టు నిర్మాణాన్ని పూర్తి చేసి డిసెంబర్ నాటికి తొలి నౌకను ఆ పోర్టుకు తీసుకువచ్చే ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి అమర్నాథ్ వెల్లడించారు. భావనపాడులో పోర్టు నిర్మాణంతో ఈప్రాంతంలో రూపురేఖలుమారనున్నాయని రాష్ట్రం పోర్టుల నిర్మాణం త్వరితగతిన చేపట్టడానికి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ వెల్లడించారు. రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ పోర్ట కోసం అనేక పోరాటాలు చేసినట్లు చెప్పారు. భావనపాడు వద్ద పోర్టు నిర్మాణంతో శ్రీకాకుళం జిల్లాకు నాలుగు దశాబ్దాల వెనుకబాటు తొలగిపోతుందని చెప్పారు. ఈ ప్రాంత ప్రజలు తరపున ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్య ప్రమంత్రి జిల్లా పర్యటనకు ముందుగానే నిర్వాసితులకు ఉన్న సమస్యలను క్లియర్ చేస్తామన్నారు. మారిటైమ్ బోర్డు నిధులతో పోర్ట నిర్మాణాన్ని చేపడుతున్నట్లు మంత్రి అమర్నాథ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలవన్ జిల్లా కలెక్టర్ శ్రీకేష్,జిల్లా ఎస్పీ జీఆర్ రాధిక, టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి, డిసిసిబి అధ్యక్షులు కరిమి రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# భోగాపురం ఎయిర్‌పోర్టు

≫ 2,200 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమయ్యే ఈ ఎయిర్‌పోర్టుకు ఇప్పటికే దాదాపు 2,195 ఎకరాల భూసేకరణ పూర్తి అయ్యిందని మిగిలిన కొద్దిపాటి భూసేకరణ కూడా త్వరలో పూర్తి కానుందని తెలిపారు. ఏ ఒక్కరికీ ఇబ్బంది కలగకుండా ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని చెప్పారు. శంకుస్థాపన అనంతరం 24 నుంచి 30 నెలల్లో విమానాశ్రయ నిర్మాణం పూర్తి అవుతుందని చెప్పారు ఈ సందర్భంగా భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ పర్యటనలో జెడప్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డకొండ అప్పలనాయుడు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలెవన్, మారిటైమ్ బోర్డు చైర్మన్ కె వి రెడ్డి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, అర్‌డిఓ ఎం వి సూర్యకళ, తహశీల్దార్ కె శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ దాకా అమ్మ ఒడి

≫ క్లలో ప్రస్తావించారు. స్కూల్ పిల్లలకు టోఫెల్ సర్టిఫికెట్ పరీక్షలపై సిఎం జగన్ అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.3 నుంచి 5 గ్రేడ్స్ ప్రైమరీ విద్యార్థులకు టోఫెల్ పరీక్షలు,ఉత్తీర్ణులైన వారికి టోఫెల్ ప్రైమరీ సర్టిఫికేట్ ఇస్తామన్నారు.6 నుంచి 10 గ్రేడ్స్ వారికి జూనియర్ టోఫెల్ పరీక్షలు ఉంటాయన్నారు.వీరికి జూనియర్ స్టాండర్డ్ టోఫెల్ పరీక్షలు ఏర్పాటు చేస్తామన్నారు. మొత్తం మూడు దశల్లో వీరికి టోఫెల్ పరీక్ష, ప్రైమరీ స్థాయిలో లిజనింగ్, రీడింగ్ నైపుణ్యాల పరీక్ష జరుగుతుందన్నారు.ప్రైమరీ స్థాయిలో లిజనింగ్, రీడింగ్ నైపుణ్యాల పరీక్ష జరిగిందన్నారు. జూనియర్ స్టాండర్డ్ స్థాయిలో లిజనింగ్, రీడింగ్, స్పీకింగ్ నైపుణ్యాల పరీక్ష ఉంటుందన్నారు.ఈ పరీక్ష కోసం విద్యార్థులను,టీచర్లను సన్నద్ధం చేసేలా ఇ-కంటెంట్ రూపొందించాలని సిఎం జగన్ ఆదేశించారు. విద్యార్థులకు ట్యాబులు పంపిణీ, వారు వినియోగిస్తున్న తీరుపై సిఎం జగన్ అధికారులు వివరించారు. ట్యాబులు ఎక్కడ మరమ్మత్తు వచ్చినా వెంటనే దానికి రిపేరు చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.దీనికి సంబంధించి ఇప్పటికే ఎస్‌ఓపీ తయారు చేసామని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. ట్యాబులకు సంబంధించి ఎలాంటి సమస్య వచ్చినా, వెంటనే ఫిర్యాదు చేయడానికి వీలుగా ఒక ఫిర్యాదు నంబరును స్కూల్లో ఉంచాలన్నారు. ఏ సమస్య వచ్చినా, రెండు మూడు రోజుల్లో పరిష్కరించి తిరిగి విద్యార్థులకు అప్పగిస్తున్నామని అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు. సిఎం జగన్ ఆదేశాలను అనుసరించి టెన్త్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని అధికారులు వెల్లడించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఎక్కడా ప్రశ్నా పత్రాల లీకేజీలకు ఆస్కారం లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. నో మొబైల్ జోన్‌గా పరీక్షా కేంద్రాలను మార్చామన్నారు. ఎవ్వరికి కూడా మొబైల్ అనుమతి లేకుండా చర్యలు తీసుకున్నామని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు.ఈ చర్యల కారణంగా టెన్త్ పరీక్షలు సమస్యలు లేకుండా జరుగుతున్నాయన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల్లోను ఇలాంటి చర్యలే తీసుకున్నామన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు సీబీఎస్‌ఈ అఫిలియేషన్ పూర్తి స్థాయిలో చేయాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే 1000 ప్రభుత్వ పాఠశాలలు సీబీఎస్‌ఈ అఫిలియేట్ అయ్యాయన్నారు. మిగిలిన స్కూళ్లలో కూడా చేసేందుకు అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాడు,నేడు కార్యక్రమాలు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ప్రాధాన్యతా క్రమంలో పనులు చేసుకుంటూ ముందుకు వెళ్లాలని అధికారులను సిఎం జగన్‌కు వివరించారు. విద్యావ్యవస్థలో మనం తీసుకుని వస్తున్న మార్పులు మంచి ఫలితాలను తీసుకుని వస్తున్నాయని సిఎం జగన్ అన్నారు.పేద విద్యార్థులకు ఈ మార్పులు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయన్నారు. ప్రతి విద్యార్థి ఇంగ్లీషు మాధ్యమంలో చదువుకుంటున్నారన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం లేదనే దిశలో విపక్షాలకు అనుకూల మాధ్యమాలు కట్టుకథలు అల్లుతున్నాయన్నారు.ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల్లో ఎంతో మార్పు వస్తుందన్నారు.ఈ సమీక్షా సమావేశంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, విద్యాశాఖ ప్రభుత్వ సలహాదారు ఎ.సాంబశివరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, పాఠశాల విద్యా కమిషనర్ ఎస్.సురేష్‌కుమార్, ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్ ఎంవీ శేషగిరిబాబు, పాఠశాల విద్యాశాఖ(మౌలిక వసతులు) కమిషనర్ ఎస్.సురేష్‌కుమార్, ఇంటర్ మీడియట్ విద్య కమీషనర్ ఎంవీ శేషగిరిబాబు, పాఠశాల విద్యాశాఖ(మౌలిక వసతులు) కమీషనర్ కాటమనేని భాస్కర్, ఎస్‌సీపీ ఎస్పీడీ బి.శ్రీనివాసులు, మిడ్ డే మీల్స్ డైరెక్టర్ నిధి మీనా, ఏపీఈడబ్ల్యూఐడీసీ ఎండి సీఎస్ దివాన్‌రెడ్డి, నాడు,నేడు టెక్నికల్ డైరెక్టర్ మనోహర్‌రెడ్డి, ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ బి.ప్రతాప్‌రెడ్డి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం

≫ పురం జిల్లా శింగనమల నియోజకవర్గంలో ఉత్సాహంగా సాగింది. సోదనపల్లి శివారులో గొర్రెల పెంపకం దారులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాదయాత్ర దారిలోనే ఎస్సీ కాలనీలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లపై పారుతున్న మురుగు నీటిని పరిశీలించి అధికారంలోకి రాగానే డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సలకం చెరువు బిసిలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో నిర్వహించి వారి ఇక్కట్లను తెలుసుకున్నారు. మంగళవారం ఉదయం తాడిపత్రి నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర ప్రవేశిస్తుంది. ఈ సందర్భంగా బిసిలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో నారా లోకేష్ మాట్లా డుతూ. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బిసిలందరినీ మోసగించిందని, బిసిలకు చెందాల్సిన సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించారని ఆరోపించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత యాదవ కార్పోరేషన్ ఏర్పాటు చేసి సబ్సిడి రుణాలు ఇస్తామన్నారు.



సోమవారం న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రంలో బాలలకు అవార్డులు ప్రదానం చేసిన రాష్ట్రపతి ముర్ము

# కలవరపెడుతున్న కరోనా

≫ వివరాలను ఈ మాక్‌డ్రిల్‌లో సేకరించనున్నారు. అందుబాటులో ఉన్న వైద్య సిబ్బంది, అంబులెన్స్‌ల వివరాలను తెలుసుకోనున్నారు. దీంతోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షా కేంద్రాలు, ఆర్‌టిపిసిఆర్ పరీక్షలు, కిట్ల లభ్యత, పిపిఇ కిట్లు, ఆక్సీమీటర్‌లు, మాస్కులు, వెంటిలేటర్ల సంఖ్య వంటి కీలక అంశాలు గుర్తించి వైద్యారోగ్యశాఖకు నివేదిస్తారు. వీటన్నింటినీ పరిశీలించి వైరస్‌ను ఎదుర్కొనే సంసిద్ధతపై కేంద్ర వైద్యారోగ్యశాఖ అంచనా వేస్తుంది. హర్యానాలోని ఝజ్జర్ ఎయిమ్స్‌లో జరిగిన మాక్ డ్రిల్‌ను కేంద్ర ఆరోగ్యశాఖమంత్రి మన్‌సుఖ్ మాండవీయ పరిశీలించారు.

**24 గంటల్లో 5880 కేసులు, 14 మరణాలు**

దేశంలో 24 గంటల్లో 5,880 కొత్త కేసులు నమోదయ్యాయి. రోజువారీ పాజిటివిటీ రేటు 6.91 శాతానికి చేరింది. వైరస్ కారణంగా ఆదివారం 14 మంది ప్రాణాలు కోల్పోయారు. ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్‌ల్లో నాలుగు చొప్పున మరణాలు నమోదవ్వగా, కేరళలో ఇద్దరు, గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్, జమ్మూకశ్మీర్‌లో ఒక్కొక్కరు కరోనాతో ప్రాణాలు కోల్పోయినట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. అటు క్రియాశీల కేసుల సంఖ్య 35,199కి చేరింది. రికవరీ రేట్ 98.74 శాతంగా, మరణాల రేట్ 1.19 శాతంగా నమోదైంది. దేశంలో ఇప్పటివరకు కరోనా సోకినవారి సంఖ్య 4,41,96,318గా, మరణాల సంఖ్య 5,30,979గా నమోదైంది.

# అవినీతి తిమింగలం

≫ ఉల్లంఘించారు. రాష్ట్ర ప్రభుత్వ నియమాలకు విరుద్ధంగా 70 డిప్యుటేషన్స్ వేయడం, ఇందుకు సిడి ఆసుపత్రిలో పనిచేసే దుర్గామహేష్ అనే ఉద్యోగి దళారి వ్యవస్థను ప్రోత్సహించడం జరిగింది. అయిదు నెలల క్రితం రాజీనామా చేసిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో 50% వాటాతో ఒప్పందం కుదుర్చుకొని, వారికి జీతాలు వేసి ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేయడం, ఆసుపత్రుల నిధులు దుర్వినియోగం చేయడం, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి వాహనం తెలుపు బోర్డును పసుపు బోర్డుగా మార్చి మోటార్ వెహికల్ చట్టమును ఉల్లంఘించడంపై అనుమానాలు వ్యక్తం చేశారు. ఆర్‌టిఐ తిరస్కరించిన వారిపై నేటి వరకు చర్యలు తీసుకోకుండా జిల్లా అధికారే విధుల్లో నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరించడం జరుగుతోంది. ఆ క్రమంలో కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ బత్తిన శ్రీనివాసరావు మాట్లాడుతూ 8 నెలలో ఇంత పెద్ద ఎత్తున అవినీతి రాష్ట్రంలో ఎక్కడా జరగలేదన్నారు.

## కొత్త వేరియంట్‌పై పూర్తి అప్రమత్తంగా ఉండాలి: సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** కోవిడ్ కొత్త వేరియంట్ వ్యాపిస్తుందన్న వైద్యుల సూచనల నేపథ్యంలో అన్ని రకాలుగా ఈ రోగ స్థితులను ఎదుర్కొనే దిశలో సిద్ధంగా ఉండాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు.ఫ్యామిలీ డాక్టర్,విలేజీ క్లినిక్స్ వ్యవస్థను కోవిడ్ విస్తృతిని అడ్డుకో వడానికి, మంచి అందించే చేయడానికి ఉపయోగ పడుతుందన్నారు.

ఎపిలో ఒమిక్రాన్ సబ్‌వేరియంట్‌కు చెందిన ఎక్స్ బీబీ1.16 (అర్క్టురస్) కోవిడ్ కేసులు నమోద వుతున్నట్లు వైద్యఆరోగ్యశాఖ గుర్తించింది.ఇవి తీవ్ర స్థాయిలో లేనప్పటికి ముందస్తుగానే నివృత్తి చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశించారు.ఇందుకు అనుగుణంగా క్షేత్రస్థాయి నుంచి బోధనాస్పత్రుల వరకు వైద్యయంత్రాంగం అప్రమత్తంకావాలని ఆదేశించారు.

| SINGAM KUIL YELLOW MONDAY DrawDate on:10/04/23 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:182 | DAY - KUIL SERIES Dr No:182 |
| 1st Prize Rs.100000/- 561713 | 1st Prize Rs.100000/- 295139 |
| 2nd Prize Rs.7000/- 83047 | 2nd Prize Rs.7000/- 55224 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07595 16601 32611 32690 60556 | 02628 06689 08081 09178 66063 |
| 72269 75843 77456 86152 95426 | 66599 72210 86823 88442 94713 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1558 2031 2721 3328 4938 5393 5427 | 0204 0953 1666 2868 2914 3068 5953 |
| 6766 7541 8676 | 6893 8932 9055 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0504 0624 1852 2107 3941 5074 5485 | 0558 3680 4438 4694 6681 6809 8175 |
| 5514 7764 9035 | 8672 8947 9623 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0066 1336 2630 4758 6142 7546 9064 | 0152 1749 3034 4202 5517 7089 9151 |
| 0074 1402 2754 4761 6161 7568 9095 | 0417 1925 3142 4258 5587 7101 9235 |
| 0090 1489 2813 4916 6328 7574 9115 | 0783 2042 3190 4260 5738 7211 9283 |
| 0131 1526 2911 5017 6340 7655 9245 | 0825 2245 3220 4355 5931 7338 9366 |
| 0211 1638 3110 5055 6343 7794 9518 | 0862 2337 3243 4447 6032 7529 9399 |
| 0456 1795 3351 5208 6485 7886 9524 | 0904 2620 3389 4577 6041 7566 9466 |
| 0479 1894 3487 5342 6513 8133 9526 | 0930 2740 3560 4592 6098 7655 9701 |
| 0484 2135 3715 5454 6559 8375 9538 | 0981 2767 3566 4615 6167 7898 9883 |
| 0528 2174 3728 5495 6686 8456 9553 | 0991 2786 3638 4683 6171 8087 9916 |
| 0542 2194 4131 5765 6703 8740 9559 | 1276 2880 3672 4911 6178 8288 9986 |
| 0661 2206 4210 5940 6767 8743 | 1284 2887 3822 4965 6305 8764 |
| 1024 2210 4396 6013 6873 8767 | 1347 2958 3885 5294 6482 8792 |
| 1086 2331 4445 6028 6878 8783 | 1359 2959 3998 5344 6825 8980 |
| 1216 2400 4552 6052 7033 8911 | 1386 3021 4144 5379 6872 8996 |
| 1290 2614 4571 6097 7275 8914 | 1604 3024 4173 5396 6885 9107 |

| ROSA DEAR ROYAL MONDAY DrawDate on:10/04/23 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:182 | DAY - DEAR SERIES Dr No:182 |
| 1st Prize Rs.100000/- 352741 | 1st Prize Rs.100000/- 726294 |
| 2nd Prize Rs.7000/- 21291 | 2nd Prize Rs.7000/- 47603 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05378 07148 09572 22456 38715 | 10886 20987 28712 33722 35001 |
| 46338 46621 58497 67239 67812 | 40146 46219 68303 95763 97463 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2666 2979 3168 4364 4964 5195 6599 | 0603 1077 1932 3376 4610 5222 6523 |
| 7295 7456 9404 | 6751 8921 9075 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1934 2257 2513 2555 3431 5950 6039 | 0622 1129 2068 2338 3596 4452 6564 |
| 6699 9117 9948 | 7323 7527 7961 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0050 1265 2158 3305 5665 7341 9063 | 0015 1119 2316 3625 5486 7267 8899 |
| 0323 1274 2207 3377 5788 7408 9110 | 0031 1169 2339 3628 5489 7475 8934 |
| 0401 1288 2266 3804 5898 7610 9144 | 0035 1253 2348 3866 5552 7619 9269 |
| 0491 1338 2346 3900 6058 7745 9347 | 0103 1273 2427 4028 6000 7815 9351 |
| 0492 1349 2370 3920 6186 7999 9399 | 0234 1459 2453 4255 6011 7834 9526 |
| 0606 1398 2455 3952 6249 8080 9411 | 0262 1561 2687 4541 6154 7992 9746 |
| 0750 1429 2535 4067 6291 8239 9753 | 0295 1570 2730 4567 6356 8020 9849 |
| 0826 1461 2674 4621 6492 8438 9787 | 0337 1590 2952 4739 6549 8033 9924 |
| 0827 1586 2743 4661 6627 8494 9951 | 0352 1666 3082 4830 6576 8191 9931 |
| 0844 1635 2793 4906 6650 8631 9986 | 0527 1780 3128 4861 6665 8198 9965 |
| 0901 1759 2883 5135 6667 8678 | 0606 1808 3150 5105 6803 8328 |
| 0962 1802 3076 5142 6711 8842 | 0641 1825 3219 5201 6819 8483 |
| 0981 1895 3200 5384 6753 8907 | 0846 1915 3249 5237 6886 8572 |
| 1036 1957 3230 5427 7136 8915 | 0902 1976 3444 5256 6972 8745 |
| 1061 1966 3268 5583 7244 9004 | 0965 2277 3476 5376 7027 8830 |

| THANGAM VAIRAM LUCK MONDAY DrawDate on:10/04/23 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:182 | DAY - VAIRAM SERIES Dr No:41 |
| 1st Prize Rs.100000/- 625485 | 1st Prize Rs.50000/- 116236 |
| 2nd Prize Rs.7000/- 72062 | 2nd Prize Rs.7000/- 72536 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02803 08769 22972 26173 62874 | 05964 09505 34676 42695 62293 |
| 73337 93798 97381 98845 98970 | 71031 72311 75772 82790 88238 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0134 2228 3925 4280 5696 6208 6626 | 0074 0471 2237 3267 3295 4788 6982 |
| 8133 9025 9907 | 7672 7923 9883 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0100 1073 1164 1530 1846 1948 2020 | 0673 1286 1357 5708 5794 5935 7174 |
| 2900 3901 4184 | 7927 8529 8715 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0064 1203 2723 3742 5150 6898 9180 | 0261 1370 3010 4789 5919 7641 9094 |
| 0108 1274 2729 3771 5197 6914 9188 | 0355 1751 3167 4802 6110 7765 9382 |
| 0613 1297 2733 3830 5406 7038 9377 | 0625 1851 3302 4818 6215 7836 9455 |
| 0624 1364 2836 3947 5525 7143 9511 | 0714 2097 3336 4842 6225 7933 9514 |
| 0676 1426 2890 4205 5609 7291 9553 | 0798 2113 3490 4867 6284 8019 9640 |
| 0713 1450 2899 4335 5625 7445 9612 | 0811 2169 3631 4872 6316 8151 9650 |
| 0780 1531 2902 4509 5833 7506 9675 | 0812 2298 3672 5001 6435 8197 9738 |
| 0824 1697 3068 4612 6048 7681 9770 | 0829 2425 3727 5072 6605 8337 9768 |
| 0834 1887 3135 4614 6050 7714 9909 | 0833 2430 3742 5132 6992 8373 9891 |
| 0847 2156 3245 4690 6073 7723 9915 | 1005 2503 3878 5289 7111 8436 9982 |
| 0875 2184 3262 4692 6273 8081 | 1008 2526 3891 5342 7167 8500 |
| 0882 2192 3271 4704 6352 8371 | 1079 2773 3900 5566 7296 8501 |
| 0889 2292 3450 4747 6472 8772 | 1134 2820 3915 5631 7355 8729 |
| 0997 2489 3586 4899 6858 8915 | 1282 2928 4171 5650 7404 8909 |
| 1059 2650 3685 5024 6864 9168 | 1368 2968 4292 5741 7484 9065 |

| NALLANERAM MANI LUCK MONDAY DrawDate on:10/04/23 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:182 | DAY - MANI SERIES Dr No:41 |
| 1st Prize Rs.50000/- 232153 | 1st Prize Rs.50000/- 647364 |
| 2nd Prize Rs.7000/- 52021 | 2nd Prize Rs.7000/- 90857 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00403 05756 40248 48416 59183 | 12825 36123 39996 40078 41099 |
| 60630 62914 76143 78168 91128 | 62691 74407 75275 88407 95825 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2769 3940 4006 5134 6845 6850 7102 | 0072 1726 3160 4234 4710 5174 6821 |
| 7366 8744 9477 | 7014 7260 9833 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0105 1196 1254 1769 3861 6469 7777 | 0024 1447 1632 1711 3614 6807 7107 |
| 8171 8306 8835 | 7519 7640 7915 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0048 1462 2770 4071 6119 7683 9331 | 0014 1236 3286 4300 5277 7099 8041 |
| 0090 1588 2773 4270 6214 7752 9437 | 0025 1445 3323 4521 5393 7113 8177 |
| 0169 1642 2907 4410 6248 7754 9504 | 0179 1754 3344 4522 5445 7170 8322 |
| 0218 1933 3052 4525 6358 7781 9610 | 0265 1868 3418 4534 5446 7283 8924 |
| 0291 2083 3164 4605 6528 7878 9621 | 0365 1943 3428 4608 5454 7290 8976 |
| 0326 2131 3322 4718 6663 7958 9673 | 0567 2274 3535 4622 5455 7298 9047 |
| 0478 2142 3536 4721 6883 7993 9781 | 0599 2823 3581 4800 5660 7444 9163 |
| 0485 2227 3785 4896 6896 8253 9838 | 0634 2936 3657 4897 5894 7611 9486 |
| 0656 2261 3885 4940 6936 8277 9847 | 0656 2955 3808 4898 6071 7631 9814 |
| 0857 2311 3892 4956 7088 8386 9850 | 0709 2959 3898 4912 6208 7758 9975 |
| 0960 2362 3973 5050 7106 8458 | 0711 3126 3955 4915 6280 7768 |
| 0962 2464 3999 5185 7195 8554 | 0729 3157 4104 4990 6287 7811 |
| 1012 2496 4028 5458 7277 8861 | 0740 3194 4135 5072 6720 7855 |
| 1063 2623 4043 5543 7285 8940 | 0770 3251 4162 5090 6902 7870 |
| 1283 2636 4063 5622 7478 9147 | 0999 3267 4285 5252 6908 7896 |

| KUMARAN VISHNU SUN MONDAY DrawDate on:10/04/23 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:182 | DAY - VISHNU SERIES Dr No:182 |
| 1st Prize Rs.50000/- 553253 | 1st Prize Rs.50000/- 765257 |
| 2nd Prize Rs.7000/- 36406 | 2nd Prize Rs.7000/- 62906 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01145 09247 09314 15360 17574 | 05842 08612 12359 29784 33230 |
| 20832 49300 52607 73147 78901 | 42038 43082 45566 76066 96600 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0247 0287 2442 2798 2848 4149 5180 | 1272 1281 1466 2901 3110 5984 6933 |
| 9157 9726 9973 | 7773 9501 9882 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3118 3529 3687 5193 5724 6491 6542 | 0139 2022 2368 4163 4879 5660 5964 |
| 6625 7368 7555 | 6637 8834 9288 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0038 1373 3004 4500 6344 7627 9355 | 0259 1596 3886 4738 6097 7679 8838 |
| 0046 1473 3228 4634 6435 7734 9362 | 0305 1833 3972 4770 6146 7681 8856 |
| 0120 1479 3329 4671 6478 7755 9387 | 0390 2089 4058 4981 6277 7718 9076 |
| 0252 1931 3476 4779 6485 7966 9485 | 0442 2347 4063 5063 6370 7881 9327 |
| 0326 1941 3554 4809 6633 8124 9587 | 0620 2566 4076 5136 6512 7984 9487 |
| 0529 1957 3604 4865 6685 8131 9696 | 0651 2588 4146 5185 6598 8016 9491 |
| 0669 2072 3648 4866 6833 8241 9733 | 0706 2607 4183 5353 6653 8039 9705 |
| 0794 2097 3774 5092 6998 8350 9806 | 0740 3298 4280 5380 6716 8056 9772 |
| 0868 2154 4125 5160 7025 8432 9904 | 0802 3514 4302 5509 6827 8091 9808 |
| 0992 2328 4236 5557 7079 8508 9989 | 0938 3530 4330 5552 6913 8142 9984 |
| 1058 2433 4257 5564 7179 8663 | 1174 3650 4392 5598 6992 8229 |
| 1164 2679 4276 5664 7197 8753 | 1222 3669 4398 5955 7472 8449 |
| 1236 2691 4316 6069 7358 8754 | 1429 3794 4513 5956 7488 8495 |
| 1258 2812 4319 6180 7411 9050 | 1563 3824 4570 5963 7644 8609 |
| 1281 2989 4350 6328 7455 9235 | 1570 3848 4699 6038 7653 8808 |

| SWARNALAXMI LION PEARL MONDAY DrawDate on:10/04/23 | |
|---|---|
| DAY - SWARNALAXMI SERIES Dr No:182 | DAY - LION SERIES Dr No:41 |
| 1st Prize Rs.50000/- 237639 | 1st Prize Rs.50000/- 725971 |
| 2nd Prize Rs.7000/- 61213 | 2nd Prize Rs.7000/- 58145 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15955 26388 26723 37147 48264 | 14449 25359 36504 47799 58622 |
| 59419 61544 72840 83510 94544 | 69689 69962 71759 82699 93759 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1891 2671 3059 5476 5748 7330 8046 | 3237 4024 5650 6110 7034 7536 7810 |
| 8107 9218 9458 | 8041 8888 9597 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1114 1358 1370 2323 2755 3157 3655 | 1744 3268 3835 6263 6591 6822 7106 |
| 6695 7339 8021 | 7658 8909 9012 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0015 1104 2623 4388 5680 6873 9096 | 0001 1309 3098 4621 6273 7780 9308 |
| 0036 1247 2834 4572 5827 7122 9149 | 0063 1587 3371 4674 6320 7856 9311 |
| 0074 1335 2880 4609 5868 7274 9300 | 0190 1968 3388 4798 6392 7861 9412 |
| 0091 1496 2912 4773 5891 7353 9319 | 0198 2199 3420 4908 6446 7950 9471 |
| 0242 1531 3013 4829 6006 7446 9452 | 0392 2313 3527 5048 6680 7957 9507 |
| 0531 1724 3142 4856 6017 7466 9495 | 0450 2317 3696 5194 6720 7969 9512 |
| 0668 1739 3374 5110 6040 7641 9537 | 0634 2548 3907 5201 6921 8083 9532 |
| 0706 2196 3506 5175 6100 7886 9684 | 0653 2596 4108 5232 7069 8146 9753 |
| 0771 2295 3659 5187 6204 7985 9712 | 0715 2785 4180 5432 7082 8644 9784 |
| 0776 2400 3760 5223 6232 8084 9998 | 0801 2957 4200 5443 7097 8815 9839 |
| 0830 2459 3917 5280 6598 8190 | 0810 2984 4327 5535 7152 8858 |
| 1023 2488 4191 5382 6638 8312 | 0872 3004 4406 5623 7179 8877 |
| 1078 2521 4284 5405 6669 8620 | 0922 3020 4535 5814 7413 9201 |
| 1087 2588 4318 5430 6809 8925 | 1094 3045 4607 6133 7482 9246 |
| 1089 2620 4334 5501 6868 9093 | 1095 3054 4612 6152 7501 9298 |

# 8 మంది అరెస్టు

≫ హించి తమను అవమా న పరిచాడని కక్ష పెంచుకొని జయశంకర్‌రెడ్డిని హత్య చేయాలని పథకం ప్రకారం నెల 7వ తేదీ మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో గంగవరం గ్రామ పంచాయతీ పొలాల్లో మూలగడ్డ సమీపంలో జయ శంకర్‌రెడ్డి, అతని కుమారుడు కలిసి తమ కొర్ర పొలా నికి నీరు పారిస్తుండగా ముద్దాయిలు కాపు కాచి పథకం ప్రకారం దాడిచేసి ఇనుపరాడ్లతో తలపై శరీరంపై కొట్టి బలమైన రక్త గాయాలు కలుగ జేసి హత్య చేసిన విషయం విధితమే.

**కేసు దర్యాప్తు ముద్దాయిలు అరెస్ట్**

హత్య విషయమై మృతుడు జయశంకర్‌రెడ్డి 2వ కుమారుడు నవీన్ కల్యాణ్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కమలాపురం పోలీసు స్టేషన్‌లో ఎస్సై చిన్న పెద్దయ్య కేసు నమోదు చేశారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు సీఐ సత్యబాబు కేసు దర్యాప్తు చేసి అందులో భాగంగా లభించిన సాక్షాధారాలను బట్టి శంకర్‌రెడ్డి హత్యలో వరుసగా పల్లె రామసుబ్బారెడ్డి, పల్లెశేఖర్‌రెడ్డి, పల్లె రవీంద్రారెడ్డి, నరేంద్రరెడ్డి, మహేష్, పల్లె వెంకట సుబ్బారెడ్డి, పుత్తా శ్రీనివాసులరెడ్డి, ముండ్ల శ్రీనివాసులు, రిజర్వర్, కాని వెంకటరమణ అలి యాస్ చిన్నలపై కేసు దర్యాప్తులో భాగంగా కమలా పురం సీఐ సత్యబాబుకు రాబడిన సమాచారంపై తన సిబ్బందిపై 8 మంది ముద్దాయిలను కమలా పురం మండలం సంబటూరు గ్రామ సమీపంలో సోమవారం ఉదయం 8.30 గంటలకు అరెస్టు చేసి నేర ఒప్పుదలమేరకు వారి వద్దనుంచి హత్యకు ఉపయోగించిన 6 ఇనుప రాడ్లు, 2 మోటారు సైకిళ్లు, 6 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామ న్నారు.

ఈ హత్యలో ఇంకా ఇతరుల పాత్ర ఏమైనా ఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు. అరెస్టు కాబడిన పై ముద్దాయి లను రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. త్వరితగతినర ముద్దాయిలను అరెస్టు చేసిన పోలీసులను ఎస్పీ, డీఎస్పీలు కమలాపురం సీఐ సత్యబాబు, ఎస్సై చిన్నపెద్దయ్య, సిబ్బందిని అభినందించారు.

# 3 పార్టీలకు ఝులక్

≫ నలుగురు మళ్లీ ఆపార్టీ తరపున ఎన్నిక కావాల్సి ఉంటుంది. లేదా సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం సీట్లలో రెండుశాతం గెలుచుకున్న పార్టీలకు మాత్రమే జాతీయ హోదా లభిస్తుంది. అలాగే కనీసం నాలుగు రాష్ట్రాల్లో ఆపార్టీకి గుర్తింపు ఉన్న పార్టీగా కొనసాగి ఉండాలని నిబంధనలు చెపుతున్నాయి. 2014 ఎన్నికలతరహాలో కాకుండా ఈసారి ఎన్నికలసంఘం కఠినంగా వ్యవహరించాలని చూస్తోంది. రాజకీయ పార్టీలు తమ హోదాను కొనసాగించాలని నిర్ణయిస్తే అందుకు తగిన నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి. ప్రస్తుతం జాతీయ హోదా కలిగిన ఎనిమిది పార్టీలు ఇకపై ఐదు పార్టీలకు తగ్గుతాయి. ఇప్పటివరకూ కాంగ్రెస్, బిజెపి, సిపిఎం, సిపిఐ, బిఎస్‌పి, ఎన్‌సిపి, ఎఐటిసి పార్టీలకు జాతీయ హోదా ఉంది. తాజాగా మణిపూర్‌మేఘాలయ, నాగాలాండ్‌లో గుర్తింపుపొందిన నేషనల్‌పీపుల్స్ పార్టీకి జాతీయ హోదా లభించింది. ఇపుడు టిఎంసి, ఎన్‌సిపి, సిపిఐ మాయావతి బిఎస్‌పి పార్టీలకు కేంద్ర ఎన్నికల సంఘం నోటీసులు జారీచేసి వాటి వివరణ ఇవ్వాలనికోరింది. అయితే ఆపార్టీలనుంచి వచ్చిన విజ్ఞప్తులమేరకు ఎన్నికల సంఘం నిబంధనలు కూడా సవరించింది. ఒక్క ఎన్నిక ఆధారంగా జాతీయ హోదా కాకుండా రెండు ఎన్నికల్లో ఆపార్టీకి వచ్చి, ఓట్లశాతం ఆధారంగా జాతీయ హోదా నిర్ణయించేటట్లు సవరించింది. ఈసారి కేవలం బిఎస్‌పి ఒక్కటే ఎన్నికలసంఘం నుంచి బయటపడింది. ఇతర రాష్ట్రాల్లోకూడా బిఎస్‌పి అభ్యర్థులు పోటీచేసి గెలిచారు. మరికొన్ని రాష్ట్రాల్లో ఆపార్టీ ఇతర పార్టీలమద్దతుతో గెలిచింది.మిగిలిన మూడు పార్టీలు మరోసారి ఇపుడు జాతీయ హోదాను కోల్పోతున్నాయి. ఎన్‌సిపి ఈశాన్యప్రాంతంలో పేలవంగా ఓట్లశాతం రాబట్టింది. తృణమూల్ కాంగ్రెస్‌కు కూడా ఇతరరాష్ట్రాల్లో అంతగా ఓట్లశాతం లభించలేదు. అభ్యర్థులుసైతం గెలవలేదు. జాతీయ పార్టీహోదా ఉన్న పార్టీకి ఒకే గుర్తుతో అన్ని రాష్ట్రాల్లోపోటీచేసేందుకు వెసులుబాటు ఉంటుంది. న్యూఢిల్లీలోపార్టీ కార్యాలయంతోపాటు జాతీయ స్థాయిలో ప్రచారానికికూడా అనుమతులు లభిస్తాయి. ఇపుడు ఈ మూడు పార్టీల జాతీయ హోదాకు బ్రేక్‌పడుతుండటంతో శరద్‌పవార్, తృణమూల్‌కాంగ్రెస్, సిపిఐలు తమతమ ఓటుబ్యాంకును పటిష్టంచేసుకోవాల్సిన ఆవశ్యకతను సూచిస్తోంది. కాగా ఎన్నిసవాళ్లు సమస్యలు ఎదురయినా అన్నింటినీ ఎదుర్కొంటూ జాతీయ హోదాను ఆమ్ ఆద్మీపార్టీ కొనసాగిస్తోంది. అన్ని రాష్ట్రాల్లోను అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి సమాయత్తం అవుతోంది. త్వరలో జరిగే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఆమ్ ఆద్మీ అభ్యర్థులను పోటీకి దించుతోంది. కర్ణాటకలోని 224 స్థానాల్లోను తమ పార్టీ పోటీచేస్తుందని ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ ప్రకటించారు.

**ఆరుపార్టీలకు రాష్ట్రహోదా రద్దు**

మూడు పార్టీలకు జాతీయ హోదానురద్దుచేసిన కేంద్ర ఎన్నికల సంఘం మరో ఆరు పార్టీలకు రాష్ట్రహోదాను కూడా రద్దుచేసింది. వీటిలో తెలంగాణనుంచి ఆవిర్భవించిన భారత రాష్ట్రసమితి (బిఆర్‌ఎస్)కు ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రహోదాను తిరస్కరించింది. అలాగే ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్రీయ లోక్‌దళ్, మణిపూర్‌లో పిడిఎ, పుదుచ్చేరిలో పిఎంకె, పశ్చిమబెంగాల్‌లో ఆర్‌ఎస్‌పి, మిజోరంలో ఎంపిసి పార్టీలకు రాష్ట్రహోదాను రద్దుచేస్తున్నట్లుప్రకటించింది. ఈ తాజా కార్యాచరణతో ఇపుడు దేశంలో జాతీయ పార్టీలు ఆరుకే పరిమితం అయ్యాయి. బిజెపి, కాంగ్రెస్, సిపిఐ, బిఎస్‌పి, ఎన్‌పిపి, ఆప్‌లుగా ఉన్నాయి. అయితే ఎన్‌సిపి, తృణమూల్‌కాంగ్రెస్ పార్టీలను మేఘాలయ, నాగాలాండ్‌లలో రాష్ట్రపార్టీలుగా గురిస్తున్నట్లుప్రకటించింది ఇటీవలి అసెంబ్లీఎన్నికల్లో ఆపార్టీలు గణనీయంగా ఓట్లశాతం సాధించినట్లు వెల్లడించింది. లోక్‌జనశక్తిపార్టీ (రామ్‌విలాస్)కు నాగాలాండ్‌లో రాష్ట్రపార్టీ హోదా కల్పించింది. మేఘాలయలో వాయిస్ ఆఫ్‌ది పీపుల్‌పార్టీకి, టిప్రామోతా పార్టీకి త్రిపురలోను రాష్ట్రపార్టీ హోదానుకల్పించింది.

## వారం - వర్జ్యం

**11-4-2023 మంగళవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తి రేవతి
పంచమి ఉ.06-30; త.షష్ఠి తె.04-40
జ్యేష్ఠ మ.12-19; వర్జ్యం లేదు
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ఆర్థికంగా బాగుంటుంది. కుటుంబంతో ఉత్సాహంగా గడుపుతారు.

**వృషభం:** ఉద్యోగులకు పదోన్నతి. పనులు నిర్విఘ్నంగా పూర్తవుతాయి.

**మిథునం:** బంధు, మిత్రులను కలుసుకుం టారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కర్కాటకం:** గృహ సౌఖ్యం. శారీరక, మానసిక వత్తిడికి లోనవుతారు.

**సింహం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆర్థికాభివృద్ధి బాగుంటుంది.

**కన్య:** వృథా సంచారం చేస్తారు. అదనపు ఆదాయానికై అన్వేషిస్తారు.

**తుల:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది. స్వల్ప అనారోగ్య సమస్యలుంటాయి.

**వృశ్చికం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. వ్యాపారులకు యథాతథం.

**ధనుస్సు:** వ్యాపారులకు సమస్యలుంటాయి. చర్చలు ఫలించే సూచనలున్నాయి.

**మకరం:** కుటుంబ సమస్యలు పరిష్కారం. శుభ వార్తలు వింటారు.

**కుంభం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. సంతాన ప్రాప్తి.

**మీనం:** ఉత్సాహంగా గడుస్తుంది. ముఖ్యమైన సమస్యలు పరిష్కారమవుతాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# శ్రీవారి లడ్డూప్రసాదం నాణ్యతపై ప్రత్యేక దృష్టి!

## మరింత రుచిగా తయారీ



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామి దివ్యమంగళరూపాన్ని దర్శించుకున్న తరువాత భక్తులు అంతే పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదాల నాణ్యతపై తిరుమల తిరుపతి దేవస్థానం మరింత దృష్టి సారించనుంది. అనాదికాలం నుంచి తిరుమల లడ్డూప్రసాదాన్ని దిట్టం ప్రకారం ఆలయ పోటు కార్మికులు తయారుచేస్తున్నారు. యాలకులు, కలకండ, జీడిపప్పు,ఎండుద్రాక్ష, పచ్చకర్పూరం కుంకుమపువ్వు, చక్కెర మిశ్రమంతో పాటు పచ్చి శెనగపిండితో లడ్డూలను తయారుచేస్తారు. 24 గంటలూ పోటులో ఈ లడ్డూలు ప్రతిరోజూ 4లక్షలవరకు తయారవుతాయి. ఈ లడ్డూలు నాణ్యతలేదని, చక్కెర ఎక్కువగా ఉంటుందని, గట్టిగా ఉన్నాయని ఇటీవల పలువురు భక్తులు డయల్ యువర్ ఇఒకు ఫిర్యాదు చేశారు. దీంతో స్వామివారికి నైవేద్యంగా నివేదిస్తున్న లడ్డూలను మరింత నాణ్యతగా తయారుచేసేందుకు టిటిడి పోటు కార్మికులకు సూచనలు చేస్తున్నారు. ప్రతి రోజూ తిరుమలకు వస్తున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని 4లక్షల నుంచి 4.50లక్షల వరకు 50 రూపాయలు లడ్డూలు అందుబాటులోకి తెస్తున్నారు. ఏరోజు లడ్డూలు అదేరోజు వితరణశాల కౌంటర్లకు చేర్చి విక్రయాలు జరుగుతున్నాయి. వారంలో ఐదురోజులు లడ్డూలు ఫ్రెష్‌గా (మెత్తగా) ఉంటున్నవే భక్తులకు విక్రయాలు జరుగుతూ న్నాయి. లడ్డూతయారీలో కీలకమైన బూందీ తయారుపోటులో 50కోట్ల రూపాయలతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో యంత్రాల వ్యవస్థ అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఏడుకొండల వెంకన్న దర్శనం తరువాత అంతటి ప్రాధాన్యత, పవిత్రత ఉన్న లడ్డూప్రసాదం అందుకునేందుకు ప్రతి భక్తుడు ఉవ్విళ్ళూరు తుంటారు. ప్రస్తుతం టిటిడి అమలుచేస్తున్న విధానంలో గోవిందుని దర్శనం చేసుకున్న ప్రతి భక్తునికి ఒక ఉచిత లడ్డూ అందిస్తున్నారు. ఇలా రోజుకు సరాసరి 70వేల వరకు లడ్డూలు సరిపోతున్నాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తయారవుతున్న లడ్డూలు నెలలో 1కోటి పైగా విక్రయాలు జరుగుతుండటం విశేషం. గత ఏడాది 12కోట్ల వరకు లడ్డూలు విక్రయాలు జరిగాయంటే లడ్డూప్రసాదానికి ఉన్న పవిత్రత అర్థం చేసుకోవచ్చు. 50రూపాయలు ప్రోక్తం లడ్డూలు (చిన్నలడ్డూలు)తో బాటు 200 రూపాయలు కళ్యాణోత్సవం లడ్డూలు (పెద్దవి) 2వేల వరకు, వడలు 1500వరకు తయారు చేస్తున్నారు. ఇప్పుడు భక్తులనుంచి వస్తున్న అసంతృప్తి, డిమాండ్‌కు తగ్గట్లు నాణ్యతతో రుచిగా లడ్డూ ప్రసాదాల తయారీపై టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు.

# కోడికత్తి కేసు విచారణ నుంచి మినహాయింపు ఇవ్వండి

## విజయవాడ ఎన్ఐఎ కోర్టుకు సిఎం జగన్ అభ్యర్థన

**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖపట్టణం ఎయిర్‌పోర్టులో అప్పటి విపక్షనేత,నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిపై జరిగిన కోడికత్తి కేసులో విచారణ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఎన్ఐఎ కోర్టును ఆయన అభ్యర్థించారు. సోయవారం విచారణకు సిఎం జగన్ తరపున ఆయన పిఎ కెఎన్ఆర్ విచారణకు హాజరైనట్లు సమాచారం. తీవ్ర సంచలనం సృష్టించిన ఈ కేసులో సీఎం జగన్ తరపున రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. సీఎం జగన్‌కు వ్యక్తిగత హాజరు మినహాయింపు ఇచ్చి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారించాలని లాయర్ వెంకటేశ్వర్లు పిటిషన దాఖలు చేసారు. ఈ కోడికత్తి ఘటనలో కుట్ర కోణం దాగి ఉందన్నారు. దీనిప ఎన్ఐఎ సమగ్ర విచారణ జరపాలంటూ మరో పిటిషన్ దాఖలు చేసారు. కోడికత్తి శ్రీనుపై స్వగ్రామంలో 2017లో కేసు ఉందని న్యాయస్థానానికి లాయర్ వెంకటేశ్వర్లు తెలిపారు. స్వయంగా విచారణకు హాజరు కావాలంటూ సీఎం జగన్‌కు గత వాయిదాలో మెజిస్ట్రేట్ సూచించారు. ఈ నేపథ్యంలో తాజాగా జగన్ తరపున న్యాయవాది రెండు పిటిషన్లు వేసారు. అడ్వకేట్ కమీషనర్ ద్వారా సాక్ష్యం నమోదుకు అవకాశం ఇవ్వాలని పిటిషన్‌లో ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలను నిర్వర్తించాల్సి ఉందన్నారు. పేదలకు అందించే సంక్షేమ పథకాలపై సమీక్షా సమావేశాలు నిర్వహించాల్సి ఉందని పిటిషన్‌లో జగన్ పొందుపరిచారు. కోర్టు సీఎం హోదాలో హాజరైతే భ ద్రత కోసం వచ్చే వాహనాలతో ట్రాఫిక్ సమస్యలు కూడా తలెత్తాయని పేర్కొన్నారు. అందుకే అడ్వకేట్ కమీషనర్‌ను నియమించి ఆయన సాక్ష్యంతో నమోదు చేయాలని పిటిషన్‌లో సిఎం జగన్ ఎన్ఐఎ కోర్టును అభ్యర్థించారు. ఈ కేసు దర్యాప్తును కుడా మరింత లోతుగా జరపాలంటూ మరోపిటిషన్ కుడా జగన్‌వేసారు. ఈ రెండు పిటిషన్లపై గురువారం విచారణ జరుపుతామని ఎన్ఐఏ కోర్టు స్పష్టం చేసింది. 2018 అక్టోబరులో ప్రతిపక్షనేతగా ఉన్న వైఎస్ జగన్‌పై కోడికత్తితో దాడి జరిగింది. ఈ కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది. ఈ కేసు విచారణకు బాధితుడిగాను, సాక్షిగా ఉన్న జగన్‌కుడా హాజరు కావాలని కోర్టు ఆదేశించింది. తనకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని, అడ్వకేట్ కమిషనర్ ద్వారా సాక్ష్యం నమోదు చేయాలని ఎన్ఐఎ కోర్టును సిఎం జగన్ అభ్యర్థించారు. పౌరులకు కుడా హక్కులుంటాయని కోడికత్తి కేసు నిందితుడు తరపు న్యాయవాది సలీం ఎన్ఐఎ కోర్టులో వాదించారు. ఈకేసు విచారణకు తప్పనిసరిగా సిఎం జగన్ కోర్టు విచారణకు రావాలన్నారు. సిఎం, పీఎం ఎవరైనా రూల్‌ఆఫ్ లాను అనుసరించి కోర్టుకువచ్చి సాక్ష్యంచెప్పాలన్నారు. ఈ కేసులో ఈ నెల13న కోర్టులో కౌంటర్ వేస్తామని నిందితుని తరపు న్యాయవాది సలీం కోర్టును కోరారు.



# 16నుండి వెంకన్న ఆలయంలో భాష్యకార్ల ఉత్సవం

**తిరుమల,ఏప్రిల్ 10ప్రభాతవార్తప్రతినిధి:** భాష్యకార్ల సాత్తుమొర సందర్భంగా ఈనెల 16వతేదీ నుండి మేనెల 5వతేదీ వరకు ఆలయంలో భాష్యకార్ల ఉత్సవాలు జరుగుతాయి. ఈ ఉత్సవం సందర్భంగా 19రోజుల పాటు ఉభయం సమర్పణ ఉంటుంది. రామనుజులు జన్మించిన వైశాఖ మాస ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించు కుని ఏప్రిల్ 25న భాష్యకార్ల సాత్తుమొర నిర్వహిస్తారు. ఈసందర్భంగా సహస్ర దీపాలంకారసేవ అనంతరం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామిని ఒక తిరుచ్చిపై, భాష్యకార్లను మరో తిరుచ్చిపై ఆలయ మాఢవీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు. ఆ తరువాత ఆలయంలో విమానప్రాకారం చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. ప్రతిరోజూ రాత్రి 7గంటల నుండి 9వరకు భాష్యకార్ల సన్నిధిలో సాత్తుమొర నిర్వహిస్తారు.

# విదేశాలకు వెళ్లనున్న సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి విదేశాలకు వెళ్ళనున్నారు. ఈనెల 21వ తేదిన ఆయన విదేశాలకు వెళ్తున్నారు. ఈ పర్యటనకు ఆయన పూర్తిగా వ్యక్తిగతంగా వెళ్తున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆయన లండన్ వెళ్తారు. అక్కడ వారం పాటు పర్యటించి, తిరిగి రాష్ట్రానికి చేరుకుంటున్నారు. విదేశీ పర్యటనను దృష్టిలో ఉంచుకుని సంక్షేమ క్యాలెండరును అనుసరించి ఈ నెలల్లో ఆయన ఆయా పథకాల కింద లబ్దిదారులకు డీబీటీ పద్దతిలో వారి ఖాతాలకు సంక్షేమ మొత్తాలను జమచేస్తారు. సిఎం జగన్ విదేశీపర్యటనకు సంబంధించి షెడ్యూల్‌ను ఇంకా సిఎంఒ విడుదల చేయలేదు.



# మే 4నుండి సీతంపేట శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులకు దర్శనం

## ఈనెల 29 నుండి మహా సంప్రోక్షణ

**తిరుమల,ఏప్రిల్ 10ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం పార్వతీపురం మన్యంజిల్లా సీతంపేటలో నిర్మించిన శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో మే 4వతేదీ నుండి భక్తులకు స్వామివారి దర్శనం చేయించేందుకు ఏర్పాట్లు చేపట్టింది. ఆలయ నిర్మాణం పూర్తికావడంతో ఈనెల 29వతేదీ నుంచి మే 4వతేదీవరకు ఆలయ మహా సంప్రోక్షణ కార్యక్రమాలు జరగనున్నాయి. కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి వైభవాన్ని నలుదిశలా వ్యాప్తిచేసేందుకు దేశంలోని ప్రముఖ నగరాలతోబాటు మారుమూల ప్రాంతాల్లోనూ టిటిడి స్వామివారి ఆలయాలను నిర్మిస్తోందని టిటిడి జెఇఒ వీరబ్రహ్మం తెలిపారు. ఆలయం సమీపంలోని కల్యాణమండపాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిణి డాక్టర్ నవ్య, టిటిడి సిఇ నాగేశ్వరరావు, డిప్యూటీ ఇఒ గుణభూషణ్‌రెడ్డి, టిటిడి పిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.

# నాలుగేళ్లలో ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు

## టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్




జగ్గయ్యపేట పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఆందోళనచేస్తున్న టిడిపి మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** అధికారం కోసం హామీలు గుప్పించి ప్రజల్ని వంచించి అధికారం రాగానే ఇచ్చిన హామీలను గాలికి వదిలి ప్రజలకు అన్నిరంగాల్లో అన్యాయం చేస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని, నాలుగేండ్ల పాలనలో ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పరిపాలనపై టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మండిపడ్డారు. టిడిపి ఆదేశాలతో సోమవారం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన విద్యుత్ ఛార్జీల పెంపుపై నిరసన కార్యక్రమాన్ని ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలోని విద్యుత్ సబ్-స్టేషన్ వద్ద పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలతో రాజగోపాల్ నిరసన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో పాల్గొన్న రాజగోపాల్ మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి విద్యుత్ బాదుడు రూ.57 వేల కోట్లకు చేరుకుందన్నారు. 2014లో 22.5 మి.యూనిట్లలోటుతో నవ్యాంధ్రప్రదేశ్ ప్రస్థానం మొదలుకాగా 2014 నుండి 2018 నాటికి చంద్రబాబు హయాంలో 9.529 మెగావాట్ల సామర్థ్యాన్ని 19.080 మెగావాట్లకు పెంచి మిగులు విద్యుత్‌ను ఇచ్చారన్నారు. కరెంటు కోతలు లేకుండా, ధరలు పెంచకుండా, ఇతర రాష్ట్రాలకు విద్యుత్‌ను అమ్మే స్థాయికి చంద్రబాబు తీసుకురాగా జగన్మోహనరెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క యూనిట్ అదనపు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని కూడా పెంచింది లేదని విమర్శించారు. విద్యుత్ ప్లాంట్ల పేరుతో 10 లక్షల ఎకరాల రైతుల భూములు, ఎసైన్‌మెంట్ భూములు కొట్టేసే కుట్రకు ఈప్రభుత్వం తెరతీసిందని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావటంతోనే విద్యుత్ కాంట్రాక్టర్లలో నెలకున్న అవినీతిని బయటపెట్టి నిందితులను కఠినంగా శిక్షించి ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును ఎటువంటి భారం పడకుండా అందిస్తామని అన్నారు. నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు, కన్నెబోయిన రామలక్ష్మి మాట్లాడుతూ అవినీతి, అవకతవకలతో ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తోందని, రాబోవు ఎన్నికల్లో ప్రజలు చైతన్యవంతులై అవినీతి ప్రభుత్వానికి తగిన గుణపాఠం నేర్పుతారని అన్నారు. కాగా ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు కట్టా వెంకటనరసింహారావు, గింజుపల్లి రమేష్, మైనేని రాధాకృష్ణ, షేక్ సత్తార్, కె రామలక్ష్మి, కంచేటి గీతారాణి, పేరం సైదేశ్వరరావు, మల్లెల వెంకట్, గొట్టే నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# స్వయంభువు స్వామిని సత్కరించిన ఆశ్రమ పీఠాధిపతి

## ఆన్నార్తులకు భోజనం, పసిపిల్లలకు పాలను అందిస్తున్న దాత విద్యాస్వరూపానందగిరి స్వామి



సాధుస్వయంభువుస్వామి(అంబలిస్వామి)ని సత్కరిస్తున్న ఆశ్రమ పీఠాధిపతి

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని స్వర్ణముఖి తీరాన వెలసిన శుకబ్రహ్మాశ్రమంలో జరుగుతున్న 73వ వార్షికోత్సవం సందర్భంగా ఐదు రోజులపాటు విశేషంగా సంబరాలు జరిపారు. సంబరాలతో పాటు ధార్మిక ఉపన్యాసాలను దేశ నలుమూలలనుంచి వచ్చిన 25 మంది పీఠాధిపతులచే అందించారు. ముక్తికి మోక్షానికి మార్గమే ఆధ్యాత్మిక చింతన అని వివరించారు. అలాగే రాబోవు 75 సంవత్సరాల (వజ్రోత్సవానికి) సంబరాలకు సంబంధించి ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పీఠాధిపతి సంపూర్ణానందగిరి స్వామి వివరించారు.

**ఎవరు వచ్చిన లేదనకుండా ఆకలి తీర్చే స్వయంభువు:**

శ్రీకాళహస్తి దివ్యక్షేత్రానికి ఎవరు వచ్చి తనకు ఆకలి అంటే కుల మత భేదం లేకుండా అన్నం పెట్టె అన్నదాత స్వయంభువు స్వామి అని వృద్ధ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి వివరించారు. శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధికి ఎందరు నిర్భాగ్యులు, కుటుంబం చేత నిరాదరణకు గురైన వారు వస్తుంటారు. వారు ఇక్కడే బిక్షమెత్తుకొని జీవనం గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో ఎప్పుడో తమిళనాడు నుంచి వచ్చిన స్వయంభువు స్వామి గ్రామంలో బిక్షాటన చేస్తూ తన జీవన యాత్రనుప్రారంభించారని పీఠాధిపతి వివరించారు. తాను ఎందరో సామాజిక సేవకులను చూసాను కానీ చిత్తశుద్దితో,ఆకలి అనే వాడు ఎవరైనా సరే ఎలాంటి వ్యసనపరుడైనా సరే అన్నం పెట్టి ఆకలి తీర్చే దాత స్వయంభువు అని వివరించారు. గ్రామంలో బిక్షాటన చేసే పాదచారులకు 'అంబలి' అందిస్తూ శ్రీకాళహస్తీశ్వరుని ఉత్సవాల్లో మంచి సువాసనలు జల్లే ధూపంతో సాంబ్రాణి స్వామిగా గుర్తింపు పొందారన్నారు. అలాంటి సామాజిక సేవా భావం కల్గిన ఆయన సేవలకు దేశ వ్యాప్తంగా గుర్తింపు వస్తుందన్నారు. ఇక ఆయన సేవలకు గుర్తింపు రావటంతో గోశాలను నిర్వహిస్తున్నారని గోవులు ఇచ్చే పాలలో కొంత శ్రీకాళహస్తీశ్వరునికి అభిషేకాలకు అందిస్తున్నారని అలాగే మానవ సేవే మాధవ సేవగా భావిస్తున్న స్వయంభువు స్వామికి గోవుల నుంచి వచ్చే పాలను కొన్ని గిరిజన కాలనీలోని చిన్నారులకు వితరణ చేస్తున్నారని కరోనా సమయంలో ఆయన వాడలకు వాడలు భోజనాలు అందించి తన మావతా ధృక్పథాన్ని చాటుకున్నారని విద్యాస్వరూపానందగిరి స్వామి అభినందిస్తూ ఆయన్ను 'దుశ్శాలువతో, పండ్లుతో' సత్కరించారు.

# పుణ్యరాత్రుల కోసం మసీదుల్లో అన్వేషణ

## రేపటి నుంచి ఇతికాఫ్ దీక్షలు



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** ముస్లింలకు అత్యంత ప్రధానమైన రంజాన్ భక్తిశ్రద్దలతో జరుగుతుంది. చిన్నా పెద్దా, ముసలి ముతక భేదం లేకుండా ఉపవాస దీక్షల్లో పాల్గొంటున్నారు. రంజాన్ మాసం చివరి పది రోజులు అల్లాహ్ కరుణ కోసం, నరకయాతన నుంచి కాపాడాలని ప్రార్థనలు చేయటం ఆనవాయితి. అలాగే ఇతికాఫ్ దీక్షలు మసీదుల్లో సాగుతాయి. బుధవారం సాయంత్రం నుంచి మసీదుల్లో రంజాన్ మాసంలో ఆచరించాల్సిన 'ఇతికాఫ్' దీక్షలు ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించి ప్రతి మసీదుల్లో ఎవరో ఒకరు సామాజిక శ్రేయస్సు కోసం పదిరోజుల పాటు ఇతికాఫ్ దీక్షను పాటించాల్సి ఉంటుంది. ఇలా పాటించే వారు బాహ్యప్రపంచంతో ఎలాంటి సంబంధాలు లేకుండా మసీదులోనే గడపాలి. ఈ దీక్షలకు మసీదుల నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్నారు. వారివారి సదుపాయాల్ని బట్టి కొందరు పదిరోజులు మరి కొందరు మూడు,రెండు, ఒక్కరోజు ఇతికాఫ్ దీక్షల్లో పాల్గొంటారు.

**పుణ్యరాత్రుల కోసం అన్వేషణ:**

శ్రీకాళహస్తిలోని మసీదుల్లో నేటి రాత్రి నుంచి ముస్లిం సొదరులు పవిత్ర దివ్య ఖుర్‌ఆన్‌లో పేర్కొన్నట్లు అల్లాహ్ ప్రసాదించిన ఐదు రాత్రుల గురించి అన్వేషణ ప్రారంభించారు. ముస్లింలు పవిత్రంగా భావించి అల్లాహ్ ఆదేశాలను అనుసరించే పవిత్రమాసం రంజాన్‌లో ఐదుశుభరా త్రులున్నాయని పలు గ్రంధాల్లో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బుధవారం రంజాన్ మాసంలో 21 వ రాత్రి కావడంతో రాత్రంతా మేల్కొన్ని జాగరణకు సన్నాహాలు చేపట్టారు. కాగా జాగరణకు సంబంధించిన బాధ్యతల్ని ముఫ్తి సయ్యద్ నయిం సాహెబ్ పర్యవేక్షిస్తారు. ఆయన ఐదు రాత్రులు ఏఏ మసీదుల్లో జాగరణ చేయాలో నిర్ణయించి ప్రకటిస్తారు. రంజాన్ మాసంలోని చివరి పదిరాత్రుల్లో ఐదు జాగరణ రాత్రులుగా ఖరారు చేసి ఈ రాత్రుల్లో ఏదో ఒకరాత్రి షబ్బేఖదర్‌గా పేర్కొన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ దివి నుంచిభువికి వచ్చిన పవిత్ర మాసంగా చెబుతారు. కాబట్టి ఈ మాసం మిగిలిన 11 మాసాల కన్నా మిన్న అని చెబుతారు. అలాగే రంజాన్ మాసంలో ఆచరించాల్సిన ఉపవాసదీక్షలను(రోజా)గురించి దీక్షలు పాటించే వారు ఆచరించాల్సిన నియమనింబధనలను గురించి వివరిస్తూ అలాగే ధనవంతులు ఆచరించాల్సిన నియమాలను మసీదుల్లో ప్రచారం చేస్తున్నారు. తాము సంపాదించిన సంపాదనమీద 'జకాత్' ఇంటిలోని సభ్యుల పేరుతో ఇచ్చే పిత్రాల గురించి వివరిస్తూ అలాగే ధనవంతులు ఆచరించాల్సిన నియమాలనువివరిస్తూ జాగృతం చేస్తున్నారు. జకాత్ అనగా మన వద్ద బంగారు నగలపై, అదనపు పైకంపై పేదలకు కొంత కేటాయించాలని పేర్కొన్నారు. దాన్ని వివరిస్తున్నారు. మన సంపదపై రెండున్నర శాతం జకాత్ చెల్లించాల్సి ఉంటుందని దివ్యఖుర్ ఆన్ ఏనాడో ప్రకటించింది. కాగా ఫిత్రా అనగా ఒక మనిషికి సంబంధించి 90 రూపాయలుగా నిర్ణయించినట్లు తెలిపారు. వీటిని కొందరు నిరుపేదలకు లేదా అరబ్బీ పాఠశాలల అభివృద్ధికి కేటాయిస్తారు. వీటితోపాటు "ఇతికాఫ్" దీక్షల ప్రాధాన్యతను వివరించారు.



# నామమాత్రపు సేవలతో విద్యుత్ ఛార్జీలు పెంచడమెందుకు?

## యూనిట్ అదనపు విద్యుత్ ఉత్పత్తి జరగలేదు: తిరుపతిలో టిడిపి నేతల నిరసన

**తిరుపతి,ఏప్రిల్ 10ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతిపక్షంలో ఉన్నపుడు ఆర్భాటపు ప్రకటనలు చేసి, ఛార్జీలు పెంచబోమని పేదప్రజలకు మాయమాటలు చెప్పి నాలుగేళ్లలో ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం మోపడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తగదని టిడిపి నాయకులు ఆగ్రహం వెలిబుచ్చారు. విద్యుత్ ఛార్జీల పెంపుతో బిల్లులు చేతికి వస్తే షాక్ కొట్టేపరిస్థితులు వస్తున్నాయని, ట్రూఅప్ ఛార్జిల పేరుతో పేద,మధ్యతరగతి వర్గాల ప్రజలపై భారం మోపి కోట్ల రూపాయలు ప్రభుత్వం దండుకుంటుందని మండిపడ్డారు. పెంచిన విద్యుత్ ఛార్జీలపై తిరుపతిలోని 130కెవి సబ్‌స్టేషన్ ప్రాంగణంలో ముందు సోమవారం టిడిపి నాయకులు సుగుణమ్మ, నరసింహయాదవ్, వి.పుష్పావతియాదవ్, చక్రాల ఉష, ఆర్‌సి మునికృష్ణ, శ్రీధర్‌వర్మ తదితరులుతో కలసి విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని ప్లకార్డులతో నిరసన తెలిపారు.

చంద్రబాబు ముఖ్య మంత్రిగా ఉన్నపుడు పదివేల మెగావాట్ల అదనపు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెంచారని, గత నాలు గేళ్లలో విద్యుత్ సేవలు నామమాత్రంగా అందిస్తూ ఛార్జీల భారం మోపడం పరిపాటిగా వస్తోంద న్నారు. అప్పుల ఆంధ్రగా మారిన రాష్ట్రాన్ని జగన్ పరిపాలించే అర్హత లేదన్నారు.

# ప్రపంచ నోటి ఆరోగ్యంపై సెన్సోడైన్ అవగాహన సదస్సులు

**విజయవాడ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** హాలియాన్ వారి అగ్రగామి నోటి సంరక్షణ ఉత్పత్తియైన సెన్సోడైన్, ప్రపంచ నోటి ఆరోగ్య దినాచరణను జరుపుకోడానికి ఒక ప్రచారోద్యమాన్ని ప్రారంబించింది. వినియోగదారులు తమంత తాముగా నోటి సంరక్షణ గురించి తెలుసుకునేలా వారి అవగాహన కల్పించడానికి ఒక దంత నిపుణుడి సంప్రదింపులకు వీలు కలిగించడానికి బి సెన్సిటివ్ టు ఓరల్ హెల్త్ ప్రారంభించబడి, ఇండియాలోని నాలుగు ప్రాంతాల వ్యాప్తంగా 70 నగరాలో సుమారు ఐదు వేల మంది రోగులను లక్ష్యంగా చేసుకొని ప్రాధమికాంశాలపై అవగాహన కల్పిస్తారు. ప్రాక్టో వారి భాగస్వామ్యంతో సెన్సోడైన్ బృందం దాదాపుగా 30వేల మందికి ఉచిత దంత సంప్రదింపులను ఇవ్వడానికి లక్ష్యంగా చేసుకొంది.

# కలిమిశ్రీకి గుర్రం జాషువా 'సాహితీ కళా తపస్వి' అవార్డు



**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** నవయుగ కవి చక్రవర్తి పద్మభూషణ్ గుర్రం జాషువా గౌరవ పురస్కారం విజయవాడకు చెందిన కలిమికొండ సాంబశివరావు (కలిమిశ్రీ)కి లభించింది. గుంటూరు జిల్లా దుగ్గిరాలకు చెందిన పద్మభూషణ్ గుర్రం జాషువా స్మారక కళా పరిషత్ అధ్యక్షుడు పెద్దింటి యోహన్ ఈ విషయాన్ని లేఖారూపంగా కలిమిశ్రీకి తెలియ చేసారు. కలిమిశ్రీకి ఈ నెల 23న తెనాలిలో జరిగే వేడుకల్లో "సాహితీ కళా తపస్వి"బిరుదుతో పాటు జాషువా పురస్కారాన్ని అందజేస్తారు. కలిమిశ్రీ నాలుగు దశాబ్దాలుగా పాత్రికేయరంగంలో ఉన్నారు. సాహితీ వేత్తగా, సాహిత్య కార్యక్రమాల నిర్వహకునిగా గుర్తింపు పొందారు. నవమల్లెతీగ సాహిత్యమాస పత్రికకు సంపాదకునిగా, మల్లెతీగ సాహిత్య, సాంస్కృతి కళాసమితి అధ్యక్షునిగాను, నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఆయన రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కార గ్రహితగా ఉన్నారు. మల్లెతీగ పురస్కారంతో గత 10 ఏళ్ళుగా ఎంతోమంది కవుల్ని ప్రోత్సహిస్తున్నారు. కవి సమ్మేళనాలు, కథ, కవిత, గజల్ సాహిత్య ప్రక్రియలపై కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సాహిత్య రంగంలో ఉద్దండులైన ఆచార్య రాచపాలెం చంద్రశేఖరరెడ్డి, కె.శివారెడ్డి. ఆచార్య కొలకలూరి ఇనాక్, పాపినేని శివశంకర్, విహారి, గోరేటి వెంకన్న, గజల్ శ్రీనివాస్, జి.లక్ష్మీనర్సయ్య, కె.శివారెడ్డి, రసరాజు, కొప్పర్తి, దివంగత అద్దేపల్లి రామ్మోహనరావుకు గతంలో ఈ పురస్కారం అందజేశారు.

# దళిత సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ మట్టా ప్రభాత్‌కుమార్

**విజయవాడ, ఏప్రిల్10, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి దళిత సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షునిగా విజయవాడకు చెందిన డాక్టర్ మట్టా ప్రభాత్ కుమార్ నియమితులయ్యారు. ఢిల్లీ కేంద్రంగా భారత దివంగత ఉప ప్రధాని భారతీయ దళిత్ సాహిత్య అకాడమీని ఏర్పాటు చేసారు. ప్రతి ఏటా డిసెంబరులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో దళితసాహిత్యంతో పాటుగా, సామాజిక స్పృహతో కూడిన రచనల్లో మంచి ప్రతిభను కన్పర్చిన కవులు, రచయితలకు జాతీయ పురస్కారాలను, ఫెలోషిప్‌ను అందజేస్తోంది. ఈ అకాడమీకి రాష్ట్ర విభాగం అధ్య క్షుడిగా మట్టాప్రభాతకుమార్‌ను నియమిస్తూ అకాడమీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎస్పీ సుమనా స్కార్ నియామక పత్రాలను పంపించారు. మట్టా ప్రభాతకుమార్ క్రైస్తవ సాహిత్యంలో మంచి గుర్తింపు పొందిన రచయిత, విమర్శకుడు. ఆయన ప్రస్తుతం ఎపీ క్రైస్తవ సాహిత్య అకాడమీ అధ్య క్షునిగా వ్యవహరిస్తున్నారు. జాషువా కళావేదికకు ఆయన వ్యవస్థాపక అధ్యక్షునిగా ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నెం. 35/2022-23, నిట్ నెం. 327 నుండి 330/2022-23 తేది: 06.04.2023
తెనాలి పరిధిలోని పొన్నూరు నియోజకవర్గంలో జగనన్న కాలనీలకు వెళ్ళు అప్రోచ్ రోడ్డు ఏర్పాటు చేయు 4 పనులకు అంచనా విలువ : రూ.19.35 లక్షలతో టెండర్లు 12.04.2023 నుండి https://www.apeprocurement.gov.in ద్వారా కోరబడుచున్నవి.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, పంచాయతీరాజ్ డివిజన్, తెనాలి.
DIPR.No. 9112/CL/Advt/1/1/2022-23 తేది: 10.04.2023

వార్త

అర్హతలేనివారే పొగడ్తలంటే అత్యాశ పడతారు.


-రోష్ ఫో

-ఫ్లూటార్క్

# మళ్లీ కరోనా ఘంటికలు!

జాగ్రత్తలు తీసుకోవడానికి, భయపడడానికి చాలా వ్యత్యాసంఉంది. జాగ్రత్తల పేరుతో భయపెట్టడం,భయపడడంఏమాత్రం సమంజసంకాదు. ఇప్పటికే మానవ జీవనాన్ని చిన్నాభిన్నం చేసిన కరోనారక్కసి మరోసారి ప్రజారోగ్యంపై దాడిచేసే అవకాశాలున్నాయని వైద్యనిపుణుల అంచనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. దేశంలో ప్రస్తుతం చాపకింద నీరులా విస్తరిస్తున్న కరోనా ఇప్పటికే వేలాది మందిని అస్వస్థతపాలు చేసింది.మరణాల శాతం తక్కువగా ఉన్నా విస్తరణ మాత్రం రోజురోజుకు పెరిగిపోతున్నది. వేలాది కేసులు నమోదు అవుతున్నాయి.కొవిడ్ కేసులు క్రమంగా పెరుగుతుండడంతో కేంద్రపెద్దలు అప్రమత్తమయ్యారు. తీసుకోవాల్సిన చర్యల గూర్చి కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్సుక్ మాండవీయ మొన్న శుక్రవారం రాష్ట్రాలతో సమీక్షలు నిర్వహించారు.దేశంలోని రాష్ట్రాల ఆరోగ్య మంత్రులు, ఉన్నతస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చర్చించి క్షేత్రస్థాయిలో పరిస్థితులు తెలుసుకొని అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలగూర్చి సూచనలిచ్చారు.శ్వాససంబంధిత ఇన్ఫెక్షన్ కేసుల వ్యాప్తినిప్రత్యేక శ్రద్ధతీసుకొని గమనిస్తూ ఎప్పటికప్పుడు వైరస్‌వ్యాపిస్తున్న ప్రాంతాలను గుర్తించి దాన్ని కట్టడిచేసేందుకు అవసరమైన అన్నిచర్యలు తీసుకోవాలని రాష్ట్రప్రభుత్వాలకు సలహా ఇచ్చారు. కొవిడ్ నిర్ధారణ పరీక్షలు పెంచడమేకాకుండా అవసరమైన వారందరికీ టీకాలు ఇవ్వాలని కూడా ఆయన ఆదేశించారు.జిల్లాల్లోని అధికార యంత్రాంగాలను ఆరోగ్యశాఖ అధికారులతో వైద్యసదుపాయాల సన్నిద్ధతపై సమీక్షించి పర్యవేక్షించాలని ఆరోగ్యశాఖ మంత్రులను కోరారు.దేశంలో కరోనా విజృంభణ సమయంలో గతంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ఎలా పనిచేశాయో ఇప్పుడు అదే స్ఫూర్తితో ముందడుగు వేయాలని సూచించారు. భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకు కరోనా కేసులు పెరుగుతున్నాయి. ఇప్పటికే అధికార అంచనాల ప్రకారమే దాదాపు తొంభైవేల కేసులకుపైగా నమోదయ్యాయి. ప్రస్తుతం విస్తరిస్తున్న వ్యాధికారణాలవుతున్నాయని అనుమానిస్తున్న ఎక్స్‌బిబి1.5, బీక్యూ1, బీఎ2.5, సిహెచ్11 తదితర వేరియంట్లపై ప్రపంచ ఆరోగ్య సంస్థ నిరంతరం కొనసాగిస్తున్నది. మొన్న శుక్రవారం రికార్డు స్థాయిలో ఆరువేలకుపైగా కేసులు భారత్‌లో నమోద య్యాయి. పద్నాలుగు మంది మృత్యువాతపడ్డారు. మహారాష్ట్రలో ముగ్గురు, కర్ణాటక, రాజస్థాన్‌లో ఇద్దరు చొప్పున, ఢిల్లీ,గుజరాత్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, పంజాబ్, కేరళలో ఒక్కొక్కరు చొప్పున ప్రాణాలు కోల్పోయినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది.ఇదే కాదు మరికొన్ని వైరస్‌లు కూడా విజృంభిస్తున్నాయి. సాధారణంగా పదిహేనేళ్లలోపు యువతీయువకులు యాభైఏళ్లు దాటినవారు వీటి బారినపడుతుంటారు.కానీ ఇటీవల వస్తున్న ఇన్‌ఫ్లుయేంజలాంటి ఈసారి వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఇంట్లో ఇద్దరో,ముగ్గురో జలుబు, దగ్గు, గొంతునొప్పి, జ్వరం, తదితర లక్షణాలతో బాధ పడుతున్నారు. దేశవ్యాప్తంగా ఇటీవలఆస్పత్రుల్లో చేరుతున్న వారిలోదాదాపు సగం మందికిపైగా శ్వాసకోశ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న వారే ఉన్నారు.వీటితోపాటు గుండెజబ్బులు, కేన్సర్‌లాంటి ప్రాణాంతక జబ్బులు కూడా విస్తరించి పోతున్నాయి. ఇటీవల గుండెజబ్బులతో ఇరవై ఏళ్లలోపు యువకులు కూడా మరణిస్తున్నారు. కొవిడ్ సమయంలో వాడిన మందుల కారణంగా వాటి ప్రభావంతో ఈ మరణాలు సంభవిస్తున్నట్లు కొందరు డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలైనా ఎందుకోఏమోకానీ పాలకులు వైద్యంవిషయంలో నిర్లక్ష్యం చేస్తున్నారేమోనని పిస్తున్నది.కరోనావైరస్ మళ్లీ ప్రమాద ఘంటికలు మోగిస్తే దాన్నిఅడ్డుకునేందుకు అవసరమైన సిబ్బంది కానీ, మౌలిక వసతులు కానీ,ఇప్పటికీ లేవనేది వాస్తవం.కరోనా విజృంభణ సమయంలో ముఖ్యంగా రెండోదశలో ప్రాణవాయువు అందక ఎందరో ప్రాణాలుగాలిలో కలిసిపోయాయంటే మన వైద్యవ్యవస్థఎలాఉందో చెప్పకనే చెబుతుంది.వైద్యం సంగతి దేవుడెరుగు.కనీసం వ్యాధులు సోకకుండాముందు జాగ్రత్తలు తీసుకోవడంలో కూడా పాలకులు విఫలమవుతున్నారు.సాధారణ ప్రజలకన్నా నిత్యం సిగరెట్లు,బీడీలు, చుట్టా తదితర పొగాకు ఉత్పత్తులను వినియోగించే వారిలోనే కరోనావేగంగా వ్యాప్తిచెంది ప్రాణాలు హరించిందని వైద్యనిపుణులు స్పష్టం చేస్తున్నారు. కరోనా రాకముందు కేవలం పొగతాగడంవల్లనే యేటా ప్రపంచవ్యాప్తంగా ఎనభై లక్షల మందికిపైగా మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. పొగతాగేవారికంటే వారు పీల్చివదిలేసిన పొగను పీల్చినవారు కూడా అధికసంఖ్యలో రోగాలబారిన పడి మరణి స్తున్నారు.దీనికితోడు పొగాకు, దానిఉత్పత్తులు తీసుకున్న ఊపిరితిత్తుల కేన్సర్ లాంటి రోగాలు విజృంభించిపోతు న్నాయి. పొగాకు ఉత్పత్తులను నిషేధించేందుకు చర్యలు తీసుకున్నా అందువల్ల ఉపాధి కోల్పోతున్న లక్షలాదిమందికి ప్రత్యామ్నాయం చూపకపోవడంతో అవన్నీ కాగితాలకే పరి మితమౌతున్నాయి.ఆదాయం కోసం ప్రభుత్వమే లైసెన్సులు ఇచ్చి ప్రోత్సహిస్తూ మరొకపక్క పొగాకును కట్టడి చేస్తామని ప్రకటించడం ఎంతవరకు సమంజసమో ఆలో చించాలి.వైద్యఖర్చులతో యేటాసుమారు ఆరుకోట్లమందికి పైగా పేదరికం ఊబిలోకి జారిపోతున్నట్లు ప్రపంచఆరోగ్య సంస్థలెక్కలే వెల్లడిస్తున్నాయి.ప్రపంచ జనాభాలో సగం మందికి నాణ్యమైన వైద్యసేవలు అందుబాటులోలేవు. వైద్యం విషయంలో కేంద్ర,రాష్ట్రాల పాలకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కరోనా లాంటి రక్కసి విజృంభించినా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు చర్యలు తీసుకోవాలి.

మనిషి తలదాచుకోవడానికి తాటాకైనా, బంగారు రేకయినా ఒకటే.



సెనెకా

మంచి దేశాన్ని నిర్మించాలంటే ముందుగా మనం మంచి పౌరుల్ని తయారు చేయాలి.



మోక్షగుండం విశ్వేశ్వరయ్య

## ప్రజావాక్కు

### దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నాయి!

కేంద్ర, రాష్ట్ర పాలకులు అవినీతి అంతమొందిస్తామని చేస్తున్న ప్రకటనలకు నవ్వాలో ఏడవాలో ప్రజలకు అర్థంకావడం లేదు. వ్యవస్థలనుభ్రష్టుపట్టిస్తూ,అవినీతిపరులను,హంతకులను కాపాడుతున్నదెవరో ప్రజలకు తెలియదా? మీ మాటల్లో నిజాయితీ ఉంటే ప్రజాప్రతినిధులపై ఉన్న కేసులన్నింటిపై ఆరు నెలల్లో విచారణ పూర్తిచేసి రాబట్టగలరా?మీ మాటలపై మీ కుటుంబ సభ్యులకే విశ్వాసంలేదు. ప్రజలెలా నమ్ముతారు? అసలు ఏది అవినీతి,ఏదికాదు?ఇతరపార్టీల శాసనసభ్యులను తమ పార్టీలో చేర్చుకుని ఎన్నికైన ప్రభుత్వాలనే పడగొట్టడం అవినీతి కాదని ప్రధాని చెప్పగలరా? కేంద్ర, నేర దర్యాప్తు సంస్థలు ఎన్నికల సంఘాన్ని మీరు ప్రభావితంచేయడం లేదనిచెప్పే పరిస్థితి లేదు.మీరు బుకాయించినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. ఎల్లకాలంప్రజలనుమభ్యపెట్టగలమనుకుంటే భంగపాటు తప్పదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### మద్యంతో భవిష్యత్తు అంధకారమే

రాష్ట్రంలో అధికారంలోకి వస్తే అంచెలంచెలుగా మద్యనిషేధం అమలుచేస్తామని చెప్పిన పాలకులుఅందుకు భిన్నంగా మద్యం ధరలు,అమ్మకాలు పెంచుకుంటూమహిళలను మోసం చేశారు. నాసిరకం మద్యంతో మద్యానికి బానిస అయిన వాళ్లు కాలేయ జబ్బులతో ఆస్పత్రుల పాలవుతున్నారు. ప్రభుత్వ మోసపూరిత విధానాలతో మధ్యతరగతి, పేద కుటుంబాలు దయనీయ స్థితిలోఉన్నాయి. నవరత్నాలు ఓ బూటకం. ప్రజలపై పన్నుల భారం మోపడం అందరికీ మేలు చేశామని చెప్పడం మరో దుర్మార్గం.ఇంటికి వచ్చిననేతలను ప్రజలుఎన్నికల వాగ్దాన పత్రం తీసుకురమ్మనిఅడగాలి.అప్పుడే బండారం బయటపడుతుంది.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### సాంకేతికత వరమా,శాపమా?

కృత్రిమ మేధ ఆధారిత పనిముట్లు ఎన్నో వచ్చాయి. రేపు మరెన్నో రాబోతాయి.అయితే అవి విస్తృతంగా వాడబడే ప్రపంచంలో మనిషి జీవించాలి అంటే వాటివల్ల కలిగే చెడు ఫలితాలు తగ్గిస్తూ, మానవాళికి ఉపయోగపడే విధంగా వాటిని ఎలా మలుచుకోవాలి అనేది అర్థం చేసుకోవలసిన అవశ్యకత పట్ల అవగాహన కలిగి ఉండాలి. లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుంది. సాంకేతికత వరమా, శాపమా అనేది వినియోగించువారి విజ్ఞత, ఇంగితం,బాధ్యత మీద ఆధారపడి ఉంటుంది. సాంకేతికతను మంచి కోసం ఉపయోగించుకుంటే మంచి లాభాలు ఉంటాయి. చెడుకు ఉపయోగించుకుంటే ఎన్నిటికైనా మోసమే.

-పిన్నింటి బాలాజీరావు, వరంగల్

### శిథిలమవుతున్న సాగునీటి వ్యవస్థ!

రాష్ట్రంలో పెద్ద జలాశయాల నుండి పంట కాలువల వరకు గత నాలుగు సంవత్సరాలుగా మరమ్మత్తులకు నోచుకోక శిథిలావస్థకు చేరుకున్నాయి.వరదల్లో అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి 17నెలలు గడిచినా పాలకులు నిర్మాణం పనులు చేపట్టకపోవడంపాలకుల చిత్తశుద్ధికిఅద్దంపడుతున్నది.రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లోని ఎత్తిపోతల పథకాల నిర్వహణ, అజమాయిషీ లేక మూతపడుతున్నాయి. రిజర్వాయర్ల నుంచి పంట కాలువల వరకు గేట్లు, షట్టర్లు, లాకులు తుప్పుపట్టి పనిచేయని స్థితిలో ఉన్నాయి.వర్షాకాలం ముందుగానే మరమ్మత్తు, నిర్వహణ పనులు మొదలు పెట్టాల్సి ఉన్నా పాలకుల్లో చలనం లేదు. ఇలా అయితే రైతులు తీవ్రంగా నష్టపోతారు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### కార్మికులపై మరింత ఒత్తిడి

దుకాణాలను ప్రతిరోజూ ఇరవైనాలుగు గంటలు తెరిచి ఉంచుకోవచ్చని ప్రభుత్వం కొత్తగా అనుమతులు మంజూరు చేయడం ఆందోళనకరమైన విషయం.ఇప్పటికే రోజుకు 10గంటలు పని చేసే కార్మికులు ఇలా దుకాణాలకు 24 గంటలు తెరుచుకునే అనుమతులు లభించడం వల్ల యాజమాన్యాల నుండి వారికి మరింత ఒత్తిడి పెరిగిపోతుంది. దానితో వారు అశాంతికి గురై అలసట చెందుతారు. అనారోగ్యాలకు గురవుతారు. వారి ఆర్థిక పరిస్థితులు దిగజారిపోతాయి. దీనిని గుర్తించకుండా ప్రభుత్వం ఇటువంటి తక్షణ నిర్ణయాలు తీసుకోవడం అమానుషమే. అర్ధరాత్రి వరకు జనాలు రోడ్లపై తిరగడం వల్ల అసాంఘిక కార్యక్రమాలకు, అనర్థాలకు ఆస్కారం ఏర్పడుతుంది.

-బి.సత్యనారాయణ, హైదరాబాద్

### గురుకుల నోటిఫికేషన్లో లోపాలను సవరించాలి

మూడులక్షలమంది అభ్యర్థులు ఎంతోకాలంగాఎదురు చూస్తున్న గురుకుల నోటిఫికేషన్‌ని ఎట్టకేలకు గురుకుల బోర్డు విడుదల చేసింది.9231 పోస్టులకు నోటిఫికేషన్ జారీచేయడంతో దాదాపుమూడులక్షలమంది అభ్యర్థులు పోటీపడనున్నారు. గురుకుల డిగ్రీకళాశాల,జూనియర్ కళాశాలల్లో లెక్చరర్ పోస్టులు, టిజిటి, పిజిటి లైబ్రేరియన్ పోస్టులు, ఫిజికల్ డైరెక్టర్ పోస్టులు, ఆర్ట్, క్రాఫ్ట్,మ్యూజిక్‌తదితర పోస్టులుభర్తీ చేయనున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత 2017లో2018లో కలిపి 16వేల గురుకుల పోస్టులను భర్తీచేశారు. అప్పట్లోపలు లోపాలు సమస్యలు అభ్యర్థులను తీవ్రంగా పరీక్ష ఫీజు 200 ఉంటే గురుకుల బోర్డు వారు ఒక్కోపేపర్‌కి జనరల్ వారికి 1200తో అప్లికేషన్స్ ప్రక్రియ మొదలవుతుంది. కాబట్టి గత లోపాలను సవరించాలి.

-రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పది పరీక్షలు పంతుళ్లకు శిక్షలు!

*గతంలో పరీక్షలు జరుగుతున్న రోజులలో ఏ రోజు ఏ పరీక్షలో ఎంతమంది విద్యార్థులు కాపీచేస్తూ పట్టుబడ్డారో, ఎంతమంది డిబార్ అయ్యారో,ఎంతమంది బుక్కయ్యారో పత్రికలలో వార్తలువచ్చేవి. ప్రస్తుతం దానికి భిన్నంగా నేడు ఎక్కడ ప్రశ్నపత్రం వాట్సాప్‌లలో చెక్కర్లు కొడుతుందో, ఏయే గ్రూపులలో ఎంతమందికి చేరిందో, ఎప్పుడు బయటికి వచ్చిందో,ఎవరెవరికి చేరిందో,ఎంతమంది ఉపాధ్యాయులు సర్వీస్‌నుండి తొలగింపబడ్డారో, సస్పెండ్‌అయ్యారో అనేవార్తలు వెలువెత్తుతున్నాయి.ఈ వార్తలకు రేటింగ్‌కూడా పెరిగింది. మీడియాలో బ్రేకింగ్ స్క్రోలింగ్‌వార్తలుగా సంచలనం సృష్టిస్తున్నాయి.*

**తండా సదానందం**

కాలం మారింది. కాలానుగుణంగా వ్యవస్థలోని పరిస్థితులు మారుతున్నాయి. కొన్ని భిన్నంగా తలకిందులుగా కూడా అవుతున్నాయి.పూర్వం జాతి నిర్మాత, మార్గదర్శి, నూతన సమాజాన్ని తయారు చేసే శిల్పి, ఆదర్శప్రాయుడు అని ఉపాధ్యాయులను కొనియాడారు. ప్రస్తుతానికి ఇప్పటికీ అభివృద్ధి చెందిన దేశాలలో ఉపాధ్యాయునికి ప్రత్యేకమైన స్థానం గౌరవం, హోదా లభిస్తూనే ఉన్నాయి. కానీ మనదేశంలో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుని పరిస్థితి భిన్నంగాఉంది.గౌరవం, హోదా దిగజారిపోయాయి. ఉపాధ్యాయులు అంటే ఒక చులకన భావం ఏర్పడంది. ప్రతి చిన్నదానికి ఉపాధ్యాయులను ఇబ్బందులు పెట్టే కార్యక్రమాలు ఎక్కువ అయ్యాయి. విద్యారంగం అన్నా, ఉపాధ్యాయులన్నా నిరాదరణ, నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. ఉపాధ్యాయుల పనికి విలువ లేకుండాపోతుంది. దీనికంతటికి కారణం వ్యవస్థ, పాలకవర్గాల విధానాలు, కొంతమేరకు ఉపాధ్యాయుల పనితీరు కూడా కావచ్చు. ఇటీవల ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలలో పేపర్ లీకుల ఆరోపణలతో ఉపాధ్యాయులను సర్వీస్ నుండి తొలగించడం, సస్పెండ్ చేయడం జరుగుతుంది. చిన్న పిల్లలు రాసే పరీక్షలు కూడా ఉద్వేగ పూరితమైన వాతావరణంలో జరుగుతుండడం ఆశ్చర్యకరం.తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లీకుల వ్యవహారం ఇంకాస్త వేడిని పుట్టించింది. అధికారులైతే ప్రతిదీ అనుమానాస్పదంగా చూడటం, పరీక్షలలో అవకతవకలు జరుగుతాయని పదేపదే అధికారులను అప్రమత్తం చేయడంపెరిగింది.కానీ ఏదైతే జరగకూడదు అనుకున్నారో అదే జరుగుతుంది. గతంలో లాగా పరీక్షలు మాదిరిగా సుహృద్భావవాతావరణంలో జరగకుండా రాజకీయ రంగం కూడా ప్రవేశించినట్లు ఆరోపణలు ఎదురవుతున్నాయి. గతంలో పరీక్షలు జరుగుతున్న రోజులలో ఏ రోజు ఏ పరీక్షలో ఎంత మంది విద్యార్థులు కాపీ చేస్తూ పట్టుబడ్డారో, ఎంత మంది డిబార్ అయ్యారో, ఎంత మంది బుక్కయ్యారో పత్రికలలో వార్తలు వచ్చేవి. ప్రస్తుతం దానికి భిన్నంగా నేడు ఎక్కడ ప్రశ్నపత్రం వాట్సాప్‌లలో చెక్కర్లు కొడుతుందో, ఏయే గ్రూపులలో ఎంత మందికి చేరిందో, ఎంత సమయానికి బయటికి వచ్చిందో, ఎవరెవరికి చేరిందో,ఎంతమంది ఉపాధ్యాయులు సర్వీస్ నుండి తొలగింపబడ్డారో, సస్పెండ్ అయ్యారో అనే వార్తలు వెలువెత్తుతున్నాయి.ఈ వార్తలకు రేటింగ్ కూడా పెరిగింది. మీడియాలో బ్రేకింగ్ స్క్రోలింగ్ వార్తలుగా సంచలనం సృష్టిస్తున్నాయి.

పదవ తరగతి విద్యార్థులుపరీక్షలు రాసేవారు బెంబేలెత్తుతున్నారు. వారి తల్లిదండ్రులు కూడా తమ పిల్లల భవిష్యత్తు ఎలా ఉంటుందోనని ఆందోళనతో ఉన్నారు.గతంలో ఎంసెట్ లీక్‌తో చాలామంది విద్యార్థుల భవిష్యత్తు తలకిందులైంది. మంచి ర్యాంకు పొంది డాక్టర్ అవుతారని కలలు కన్నవారికలలు తారుమారయ్యాయి. తెలంగాణ పబ్లిక్‌సర్వీస్ పరీక్షల పేపర్ల లీక్ కారణంగా గ్రూప్స్ పరీక్షలన్నీ రద్దు అవ్వగా నిరుద్యోగ అభ్యర్థులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. తాజాగా పదవ తరగతి విద్యార్థులు రాసే పరీక్షలలో కూడా చిన్నచిన్న అవకతవక సంఘటనలు జరుగుతుండడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అయోమయంలో పడ్డారు.విధులు నిర్వహించే ఉపాధ్యాయులు కూడా కలవరపడుతున్నారు. నిత్యం భయాందోళనతో విధులు నిర్వహిస్తుండడం జరుగుతుంది. విధులు



నిర్వహించే ఉపాధ్యాయులంతా సీనియర్ ఉపాధ్యాయులుదాదాపు దశాబ్దంపైబడి నిర్వర్తిస్తూ వస్తున్నవారే కావడం గమనార్హం. కానీ ఈ విద్యాసంవత్సరం పరీక్షలు అందరినీ భయాందోళనలకు గురిచేస్తుండడం ఆశ్చర్యకరం. ఉపాధ్యాయులకైతే ఉద్యోగ సంకటంగా మారింది. కరోనా పరిస్థితులలో డిజిటల్ పాఠాల పేరిట మొబైల్ ఫోన్లు అందుకున్న విద్యార్థులు వాటిని మంచికి ఉపయోగించడం కన్నా చెడువైపు ఎక్కువగా వాడటం జరిగింది. తద్వారా చదువు పట్ల ఆసక్తి తగ్గి, పుస్తక పఠనం మర్చిపోయారు.వారిని సరైన మార్గంలో పెట్టుటకు పాఠ్యాంశాలవైపు మళ్లించుటకు ఉపాధ్యాయులు పాట్లు ఇంతఅంతా కావు.ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థుల మానసిక పరిస్థితిని బట్టి పలు సంసిద్ధత కార్యక్రమాలు చేపట్టి, కౌన్సిలింగ్ తరగతులు నిర్వహించి, ప్రేరణ కల్పించే విధంగా చర్యలు చేపట్టవలసిన తరుణంలో అవిఏమీ లేకుండా పదవ తరగతి ఫలితాలపై దృష్టిపెట్టడం, రకరకాల షెడ్యూల్స్ తయారు చేసి ఒత్తిడిపెంచడంతో ఉపాధ్యాయులు, విద్యార్థుల మానసిక స్థాయిని బట్టికాక సిలబస్ పూర్తి కావాలనే విధంగా సిలబస్ పూర్తి చేయడం, రకరకాలుగా పరీక్షలు తరగతులనునిర్వహించి పరీక్షలకు సంసిద్ధుల్ని చేయడంలో తలమునకలు అయ్యారు. ఈ ఒత్తిడిని తట్టుకోలేని విద్యార్థులు పాఠశాలకు రాకుండా తప్పించడం,వచ్చినా ప్రశాంతంగా ఉండకుండా పాఠ్యాంశాలపై దృష్టిపెట్టకుండా, రాయవలసిన నోట్స్ రాయకుండా రకరకాల ఆటంకాలు సృష్టించడం, దురుసుగా ప్రవర్తించడం లాంటి విపరీత ధోరణులు ప్రదర్శించడం జరిగింది. వీటన్నింటిని ఎదుర్కొని పరీక్ష నిర్వహణ దగ్గరికివస్తే, ఇవికూడా ప్రశంతంగా ప్రారంభం కాకుండా ఉద్వేగా పూర్తి వాతావరణంలో ప్రారంభంకావడం విచారకరం.ఆదిలోనే హంసపాదు లాగా ప్రశ్నపత్రం లీక్‌అయిందని ఆరోపణలు,అరెస్టులు, ఎంక్వయిరీలు జరగడం, విధులు నిర్వహించే ఉద్యోగులను సర్వీస్‌నుండి తొలగింపు, సస్పెండ్లు, ఇలాంటి సంచలన వార్తలు అన్ని టీవీ ఛానల్‌లో రేటింగును పెంచాయి. రెండవ రోజు హిందీ పేపర్ కూడా వాట్సాప్‌లలో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడం, అది కాస్త రాజకీయ రంగు పులుముకోవడంతో ఇంకాస్త ఆసక్తిగా మారి సంచలనరీతిలో చర్చనీయాంశంగా మారింది.చివరికి సాయంత్రం వరకు వరంగల్ జిల్లా కమలాపూర్ పాఠశాల సెంటర్లోకి ఒక వ్యక్తి చెట్టు ఎక్కి ప్రవేశించి కిటికి దగ్గరకూర్చున్న విద్యార్థిని బెదిరించి ఫొటోతీసుకొని పారిపోయి వైరల్‌చేయడం జరిగిందనిపోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.దీంతో వెంటనే విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆ సెంటర్ చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లను సస్పెండ్ చేయడం, విద్యార్థిని ఏకంగా ఐదేళ్లు డిబార్ చేయడం, ఆ గదిలో విధులునిర్వహించిన ఇన్విజిలేటర్‌ను సర్వీస్‌నుండి తొలగిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.పూర్తిఎంక్వయిరీ తర్వాత దోషులను శిక్షించాల్సిందిపోయి సిసిఏ రూల్స్‌కుభిన్నంగా ఉపాధ్యాయురాలిని ఉద్యోగం నుండి తొలగించడం ఎంతవరకు సమంజసం అని ఉపాధ్యాయ సంఘాలు గగ్గోలుపెడుతున్నాయి. పరీక్షసెంటర్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. దానికి బందోబస్తు కల్పించవలసిన బాధ్యత పోలీసులది.రెవెన్యూవారిది.సెంటర్‌కు ఒకపోలీసుఉద్యోగి మాత్రమే బందోబస్తు నిర్వహించడం జరుగుతుంది. పోలీసు కానిస్టేబుల్ ఒకరు 144సెక్షన్‌ను ఎలా అమలు చేయగలుగుతారు? నిర్దోషులను శిక్షించడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం.●

# నాటోలోకి ఫిన్లాండ్‌తో చేష్టలుడిగిన రష్యా

**కనుమ ఎల్లారెడ్డి**

ఫిన్‌లాండ్ ఐరోపాలో ఉన్న బాల్టిక్ రాజ్యం. ఇది పూర్వపు రష్యాలో ఓ భాగం. 1917 డిసెంబరు 6వ తేదీ స్వేచ్ఛ పొందింది. 1919లో రిపబ్లిక్‌గా మారింది. అప్పటి నుంచి దేశాలతో మైత్రి కొనసాగిస్తూ తన పట్టు నిలుపుకుంటోంది. ఫిన్‌లాండ్ రాజధాని హెల్సింకి. ఫిన్‌లాండ్ పరిశ్రమలకు ప్రసిద్ధి. ఇటీవల ఫిన్‌లాండ్ వార్తలలో నిలిచింది ఎందుకంటే నాటోలో చేరిపోయింది. ఫిన్‌లాండ్ చేరికతో నాటోలో సభ్య దేశాల సంఖ్య 31కి చేరింది. నాటోలో ఫిన్‌లాండ్ చేరడం రష్యాకు భారీషాక్. కేవలం ఉక్రెయిన్‌నే టార్గెట్ చేసుకున్నరష్యా ఫిన్‌లాండ్ విషయంలో ఎందుకు మెత్తబడింది. ఆ దేశం పట్ల ఎటువంటి వైఖరి ప్రదర్శించలేదు. ఒకవేళ రష్యా అడ్డుకుంటే దానికి తగిన ప్రణాళిక, ముందు జాగ్రత్తచర్యలు కూడా తీసుకోవడానికి ఫిన్‌లాండ్ సిద్ధపడింది. రాజధాని హెల్సింక్‌లో భారీ పరిశ్రమలు ఉన్నాయి.పరిశ్రమలు ఎక్కువగా ఉండటంతో ఆ దేశంలో నిరుద్యోగం కూడా అంతగా లేదు. కార్మికులు కష్టించి పనిచేస్తారు. వారి శ్రమే ఆ దేశ ప్రధాన ఆదాయ వనరు. నాటోలో ఫిన్‌లాండ్ చేరికపై రష్యా ఏమాత్రం స్పందించలేదు. ఎందుకంటే ఇప్పటికే ఉక్రెయిన్‌తో యుద్ధం చేస్తూ అప్రతిష్టను మూటకట్టుకుంది. యుద్ధం అంతా ఒక వారం లేదా పది రోజులలో ముగుస్తుంది అనుకుంటే యుద్ధం ఇంకా కొనసాగుతూ దాదాపు సంవత్సరం దాటింది. అయినా ఇంకా మాస్కోకు కీవ్‌పై పట్టు చిక్కలేదు. ఉక్రెయిన్ ప్రతిఘటన రష్యాను నివ్వెర పరుస్తోంది. ఉక్రెయిన్ దేశ సైనికులేకాక ఆ దేశ సామాన్య పౌరులు కూడా యుద్ధంలో పాల్గొంటున్నారు. ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రకటించి పెద్దతప్పిదం చేశానేమోనని రష్యా పశ్చాత్తాప ధోరణిలో ఉన్నట్లు ఉంది. అదీకాక ఈ మధ్యకాలంలో చైనా, రష్యాకు దగ్గర అవ్వడం రష్యాకు కొత్త ఉత్సాహం వచ్చినట్లు అయింది. లేకపోతే మునుపెన్నడూ లేని అంతగా లేని సంబంధాలు ఈ మధ్య కాస్త దృఢమయ్యాయి. అందుకు ప్రధాన కారణం ఉక్రెయిన్‌కు అగ్రదేశం మద్దతు ఇస్తుండడమే కారణం. అమెరికా మద్దతు, అండ ఉండగా ఉక్రెయిన్ ఏమాత్రం బెదరడం లేదు. అమెరికా అండ ఉక్రెయిన్‌కు పూర్తిగా ఉంది. అది తెలిసే ఫిన్‌లాండ్ కూడా ఆలస్యం చేయక నాటోలో చేరిపోయింది. ఫిన్‌లాండ్ చేరికతో రష్యా చేష్టలుడిగి చూస్తూ ఉండిపోయింది. ఫిన్‌లాండ్‌ను నిలు వరించాలనే మరో తప్పు రష్యా చేయడం లేదు. నాటోలో చేరడం వల్ల ఫిన్‌లాండ్‌కు ఏమాత్రం ఇబ్బంది కాని సమస్య కాని లేదు. దేశరక్షణ నిమిత్తం పౌరుల భద్రతకు నాటోలో చేరడమే శ్రేయస్కరమని అది భావించింది. ఇది రష్యాకు తెలిసినా మిన్నకుండిపోయింది. ఇప్పుడు ప్రధాన సమస్య ఏమిటంటే రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో పై చేయి ఎవరిది? అనే విషయం ఎవరూ స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. రెండు కూడా పోటాపోటీగా యుద్ధం చేస్తున్నాయి. ఉక్రెయిన్ చాలావరకు నష్టపోయినా, అంతే రీతిలో రష్యా కూడా నష్టపోయింది. అయితే రష్యా త్వరగా కోలుకోగలదు. ఎగుమతులు పెంచి దెబ్బతిన్న ప్రాంతాలను పునర్నిర్మించుకునే శక్తి రష్యాకు ఉంది. కాని ఉక్రెయిన్ అలా కాదు. అమెరికా భారీ సహాయం చేస్తున్న అదంతా చాలా వరకు యుద్ధ నిర్వహణకే ఖర్చుపెడుతోంది. ఎటు తిరిగి రష్యాపై ఆధిపత్యం సాధించి చరిత్ర సృష్టించాలని ఉవ్విళ్లూరుతోంది. ఇప్పుడు యుద్ధం ఆగిపోవాలంటే ఉక్రెయిన్ నాటోలో చేరికకు రష్యా సుముఖం చూపడం లేదా యుద్ధం పూర్తిగా విరమించి ఉక్రెయిన్‌తో ఎటువంటి సంబంధం కలిగి ఉండకపోవడం. ఫిన్‌లాండ్ నాటోలో చేరినప్పుడు మిన్నకుండిన రష్యా ఉక్రెయిన్ చేరాలి అనుకుంటే ఎందుకు రాద్ధాంతం చేస్తుందో అర్థంకాని విషయం. అదే ఆ దేశవాసుల ప్రశ్న. లేకపోతే రష్యా పెద్ద మనస్సు చేసుకుని ఉక్రెయిన్‌తో స్నేహం కలిగి ఉండటం. ఇది అసాధ్యమే కాని మారుతున్న పరిస్థితుల దృష్ట్యా రష్యా పునరాలోచించుకోవాలి. ఇప్పటి యుగం యుద్ధాలది కాదు. శాంతి, స్నేహాలతో మెలగవలసిన సమయం. అందుకే వాస్తవాలను చూడాలి. ఇప్పుడు ఉక్రెయిన్ ప్రశ్న ఒక్కటే నాటోలో ఫిన్‌లాండ్ చేరినప్పుడు ఎందుకు రష్యా అభ్యంతరం పెట్టలేదని. అంటే ఆ దేశంలో కార్మికులు ఎక్కువగా అనే ఉద్దేశ్యంతో వెనుకంజ వేసిందా! లేక సామ్యవాద దేశం అయిన రష్యా అక్కడ కార్మికులు ఎక్కువ అని వాళ్లతో అనవసర జోక్యానికి,యుద్ధానికి దిగకూడదని ఫిన్‌లాండ్ చేరికను చేష్టలుడిగి చూస్తున్నదా అనేది తెలియాలి. ●

# కాళేశ్వరంతో జలవిద్యుత్ ఉత్పత్తికి పునరుజ్జీవం!



కనుకుల యాదగిరిరెడ్డి

తెలంగాణ ప్రాంతంలో సింగూరు, నిజాంసాగర్, శ్రీరాం సాగర్ ప్రాజెక్టులపై కలిపి మొత్తం 61 మెగావాట్ల స్థాపిత సామర్థ్యం జలవిద్యుత్ కేంద్రాలున్నాయి. 21 కోట్ల యూనిట్లని ప్రతియేటా ఉత్పత్తి చేసుకోవచ్చు. ఈ ప్రాజెక్టుల వద్ద నీటిలభ్యత తక్కువే కనుక చిన్నచిన్న విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేశారు. అదే ఖమ్మం జిల్లా చింతూరు మండలంలో సహజంగా వర్షపాతం అధికమే. పైగా కొండలు, గుట్టలు, పచ్చని అటవీ ప్రాంత లోయల గుండా ప్రవహించే సీలేరు నదిపై 460 మెగావాట్ల స్థాపిత సామర్థ్యం గల జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని రష్యా దేశ టెక్నాలజీ సహకారంతో 1978లో నిర్మించుకున్నాం. సీలేరు నది గోదావరికి నదికి ఉపనదిగా ఉన్న శంబరి నదికి ఉపనది. ఏ జలవిద్యుత్ కేంద్రమైనా ఒక సంవత్సర కాలంలో 70 నుండి 120 రోజులు వర్షపాతం, నీటి లభ్యతను బట్టి నడిపిస్తారు. అదే ఈ దిగువ సీలేరు జలవిద్యుత్ కేంద్రం 300 రోజులు నడిపించే అవకాశం ఉంది. అందుకే ప్రతియేటా వెయ్యి మిలియన్ యూనిట్లపైనే (100 కోట్ల యూనిట్లు) ఉత్పత్తి జరుగుతుంది. సాధారణంగా జలవిద్యుత్ ఉత్పత్తికి ఒక యూనిట్‌కి కేవలం 70 పైసల నుండి ఒక రూపాయి మాత్రమే ఖర్చు అవుతుంది. 2022-23 ఆర్థిక సంవత్సరం వ్యయాల లెక్కల ప్రకారం అదే మిగతా బొగ్గు,గ్యాస్,అణువిద్యుత్ కేంద్రాలలో ఒక యూనిట్ ఉత్పత్తికి మూడు నుండి నాలుగు రూపాయలు ఖర్చు అవుతుంది. అయితే ఈ జలవిద్యుత్ కేంద్రాల మాదిరిగానే అణువిద్యుత్ కేంద్రాలలో కాలుష్యం తక్కువ.దీర్ఘకాలంలో ఒక యూనిట్ ఉత్పత్తికి 90పైసల నుండి ఒక రూపాయి ఖర్చు అవుతుంది. ఉదాహరణకి మహారాష్ట్రలోని తారాపూర్ అణువిద్యుత్ కేంద్రాన్ని గమనించవచ్చు. ఇంత చక్కటి దిగువ సీలేరు తూర్పుగోదావరికి (ఆంధ్రప్రదేశ్)కి వెళ్లిపోయింది. ఆంధ్ర, తెలంగాణ విభజన చట్టం అనుసరించి ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలు ఆంధ్ర ప్రాంతంలో కలిపివేశారు. దీనిలోని దిగువ సీలేరు కేంద్రం ఉన్న చింతూరు మండలం కూడా ఉంది. ఆంధ్రప్రదేశ్ రికనైజేషన్ యాక్ట్ 2014 అనుసరించి ఆగస్టులో అటు వెళ్లిపోయింది. మనకి మిగిలింది కేవలం 210 మిలియన్ యూనిట్లు (21 కోట్ల యూనిట్లు) విద్యుత్‌ని ప్రతియేటా అందించే సింగూరు, నిజాంసాగర్, శ్రీరాంసాగర్, జలవిద్యుత్ కేంద్రాలే. అయితే నీరు బహు తక్కువగా లభిస్తున్న కారణంగా వంద మిలియన్ యూనిట్లు(10 కోట్ల) విద్యుత్ ఉత్పత్తే గగనమైంది. శ్రీరాంసాగర్ డ్యామ్ దగ్గర స్థాపిత సామర్థ్యం గల జలవిద్యుత్ కేంద్రం ద్వారా ప్రతియేటా అంటే ఒక ఆర్థిక సంవత్సరం 2022 ఏప్రిల్ 1 నుండి మార్చి 31 2023. ఇలా స్థాపిక సామర్థ్యం మిలియన్ యూనిట్లు (10కోట్ల 50 లక్షల యూనిట్లు) నీరు సమృద్ధిగా రాని కారణంగా ప్రతియేటా 70 (7కోట్లు) నుండి 100 మిలియన్ యూనిట్లు దాటడం లేదు. నిజాం సాగర్ డ్యామ్ దగ్గర పది ఎమ్‌డబ్ల్యూఇ స్థాపిత సామర్థ్యం గల జలవిద్యుత్ కేంద్రం ద్వారా 27మిలియన్ యూనిట్ల (2కోట్ల 70లక్షల యూనిట్లు) విద్యుత్‌కి అవకాశం ఉంది. కాని 10 నుండి 15 మిలియన్ యూనిట్లు దాటడం లేదు.సింగూర్ డ్యామ్ స్థాపిత సామర్థ్యం గల జలవిద్యుత్ కేంద్రం ద్వారా ఒక యేడాదిలో 35 మిలియన్ యూనిట్లు (మూడు కోట్ల 50 లక్షల యూనిట్లు) విద్యు



త్‌ని ఉత్పత్తి చేసుకొనే అవకాశం ఉంది. కాని నీరు ఎక్కువ లేని కారణంగా 16 నుండి 20 మిలియన్ యూనిట్లు అంటే (1 కోటి 60లక్షల నుండి 2కోట్లు)లోపే ఉత్పత్తి జరుగుతుంది.50 టిఎంసిల నీటినిల్వ సామర్థ్యం గల కొమరవెల్లి మల్లన్న సాగర్ నుండి రెండు ప్రధాన కాలువలు బయలు దేరుతాయి.దీనిలో ఒకటి లింక్ ఆరులో భాగంగా ఉన్న ప్యాకేజీ 13 నుండి ఈ ప్రధాన కాలువ ప్రారంభమై కూడవెల్లి వాగును దాటిన అనంతరం 18కిలోమీటర్లు సొరంగ మార్గంలో ప్రయాణించి ఆ తరువాత హల్దీవాగును దాటుతూ కొన్ని కిలోమీటర్లు ప్రయాణించి మంజీరా నదిని దాటి సింగూరు డ్యామ్‌ని చేరుకుంటుంది. గోదావరికి ఉపనదిగా ఉన్న ఈ మంజీరా నదిపైనే సింగూరు,నిజాంసాగర్ డ్యామ్‌లున్నాయి. ఈ కాలువలు మొత్తం 581 కిలోమీటర్ల గ్రావిటి ద్వారానే కాళేశ్వరం నీరు ప్రవహింప చేయడం రీ డిజైనింగ్ అద్భుతం. ఈ ప్యాకేజి-13, 17,18,19 లలో మొత్తం మూడు లక్షల 29వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందటంతోపాటు జలవిద్యుత్ ఉత్పత్తికి పునరుజ్జీవం కల్పించారు. సింగూరు డ్యామ్‌ని 1989లో 30 టిఎంసిల నీటినిల్వ సామర్థ్యంతో నిర్మించారు. 40వేల ఎకరాలకి సాగునీరు అని హైదరాబాద్ నగరానికి తాగునీటికి ప్రతియేటా 35 మిలియన్ యూనిట్లవిద్యుత్ (మూడుకోట్ల 50 లక్షల) ఉత్పత్తికి ఉపయోగపడేలా నిర్మించారు. కానీ 2022 నాటికి అంటే 33సంవత్సరాలలో కనీసం ఐదువేల ఎకరాలకి మించి నీరు ఇవ్వలేకపోవడమేగాక, 1999నుండి 2021వరకు అంటే 23 సంవత్సరాల కాలంలో కేవలం మూడుసార్లు మాత్రమే ఒక ఆర్థిక సంవత్సరంలో 20 మిలియన్ యూనిట్లు (2కోట్ల)కి మించి ఉత్పత్తి చేస్తున్నాం. 2000-01 ఆర్థిక సంవత్సరంలో 21.97 మిలియన్ యూనిట్లు 2010-11లో 25.68 మిలియన్ యూనిట్లు. మరల కాళేశ్వరం నీరు, అధిక వర్షాలతో 2022 జులై 22నే విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించి అక్టోబర్-30 నాటికి 27.54 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి చేసి రికార్డు సృష్టించారు. 2023 మార్చి 31 నాటికి 35 మిలియన్ యూనిట్లని ఉత్పత్తి చేసి సరికొత్త రికార్డు దిశగా ప్రయానిస్తుంది.సాధారణంగా వర్షాలు పడే ఖరీఫ్ సీజన్‌లో జులై నెల నుండి నవంబర్ నెల వరకు విద్యుత్‌ని ఉత్పత్తి చేసి నిలిపివేస్తారు. ఈ కాలంలో దాదాపు 25 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి జరుగుతుంది. ఇక యాసంగి పంటలకి (రబీసీజన్)లో జనవరి నెల నుండి మార్చి చివరి వరకు ఘన్‌పూర్ ఆయకట్టుకి, సంగారెడ్డి పట్టణానికి, గ్రామాలకి తాగునీటికి మంజీరా రిజర్వాయర్‌కి ఈ మూడు నెలలకాలంలో నాలుగు నుండి ఆరు టిఎంసిలనీటిని దశలవారీగా విద్యుత్‌ని ఉత్పత్తిచేస్తూ విడుదల చేస్తారు. ఒక టిఎంసి నీటితో 14 లక్షల యూనిట్లు విద్యుత్‌ని ఉత్పత్తి చేస్తున్నామని అధికారులు పేర్కొంటున్నారు. మంజీరా నదిపై మహారాష్ట్రలో బ్యారేజ్‌లు ఎక్కువగా నిర్మించుకున్న మూలంగా మన సింగూరుకి నీటి ప్రవాహం తగ్గింది. అందుకే 2015-16 ఆర్థిక సంవత్సరంలోనూ, 2019-20లో కూడా ఒక్క యూనిట్ కూడా ఉత్పత్తి చేసుకోలేకపోయాం. నీరుతక్కువగా రావడం మూలంగా ప్రతియేటా మేము నిర్దేశించుకున్న లక్ష్యం పది మిలియన్ యూనిట్లు మాత్రమే. ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఒకవైపు మల్లన్నసాగర్ నుండి మాత్రమేగాక ఎంతో ముందుచూపు తో రీ డిజైన్‌లో భాగంగా కొండపోచమ్మ రిజర్వాయర్ ప్రధాన కాలువ నుండి ఒక అప్రోచ్ ఛానల్ ద్వారా సిద్ధిపేట జిల్లా వర్గల్ మండలంలో 2021 ఏప్రిల్ ఆరవ తేదీ రోజు రంగారెడ్డి కాలువకు అక్కడి నుండి హల్దీవాగులోకి నీరు విడుదల చేయడం జరిగింది. అంటే లింక్ ఆరుతో అనుసంధానించారు. ఈ హల్దీవాగు నుండి మంజీరా నదికి ఇక్కడి నుండి నిజాంసాగర్ డ్యామ్‌కి కేవలం పది రోజుల్లోనే కాళేశ్వరం నీరు చేరుకుంటుంది. నిజాంసాగర్ నిండిన తర్వాత ఈ కాళేశ్వరం నీరు శ్రీరాంసాగర్‌కి చేరుకుంటుంది. ఇలా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా వివిధ మార్గాల ద్వారా సింగూర్, నిజాంసాగర్, శ్రీరాంసాగర్ డ్యామ్‌లకి జలకళతో పునరుజ్జీవాన్ని ఇచ్చి ఆయకట్టు స్థిరీకరణతోపాటు ప్రతి యేటా ప్రస్తుతం ఉత్పత్తి చేసుకుంటున్న 100 మిలియన్ యూనిట్ల (10కోట్ల)నుండి పూర్తి స్థాయిలో 210 మిలియన్ యూనిట్లు (21 కోట్ల) జలవిద్యుత్ ఉత్పత్తి చేసుకొనే మహా అవకాశం కాళేశ్వరం ప్రాజెక్టు రీ డిజైన్, రీ ఇంజినీరింగ్ వల్లనే సాధ్యపడింది. ●

## మంగళగిరిపాడులో 'మా నమ్మకం నువ్వే జగనన్న'



మేడికొండూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : మండల పరిధిలోని మంగళగిరిపాడు గ్రామంలో సోమవారం మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం గ్రామ సర్పంచ్ రబ్బాని ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల వైసీపీ నాయకులు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు మేడికొండూరు మండల జేసిఎస్ కన్వీనర్ షేక్ నాసర్‌వలీ (అబ్బాస్), గ్రామ సర్పంచ్ రబ్బానీ, సచివాలయ కన్వీనర్ వెంకట్రావు, షేక్ షరీఫ్, ఇంతియాజ్, వీరాంజనేయులు, జయతున్బీ, ఎంపిటిసీ సభ్యులు బాజీ, మాజీ సర ్పంచ్ మొయిద్దీన్, మహ్మద్ రఫీ, జాకీర్ హుస్సే న్, ఆలీ ముర్తజా, ఇస్మాయిల్, దావూద్ ఇబ్రహీం పాల్గొన్నారు. గడపగడపకు తిరిగి జగనన్న సంక్షేమ పథకాల గురించి తెలియజేసి, మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను గ్రామంలోని ఇళ్ళకు అంటించారు.

# గుంటూరు వార్త



## ఒక సామాజికవర్గమే లక్ష్యంగా వారి సంస్థలపై
## జగన్‌రెడ్డి దాడులు : 'ప్రత్తిపాటి'



చిలకలూరిపేట, ఏప్రిల్10, ప్రభాతవార్త: ఒక సామాజిక వర్గమే లక్ష్యంగా వారి సంస్థలపై జగన్‌రెడ్డి చేస్తున్న దాడులు ఆపాలని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రతి ్తపాటి పుల్లారావు డిమాండ్‌చేశారు. లేని పక్షంలో భవిష్యత్తులో దానికి తగిన మూల్యం చెల్లించుకోవలసివస్తుందని తెలిపారు. సోమవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ఎర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ టిడిపి యంపి గల్లా జయదేవ్‌కు సంబందించిన అమరరాజా కంపెనీపై జగన్‌రెడ్డి దాడులు చేయించిన విషయాన్ని గుర్తుచేశారు. అదేవిధంగా మార్గదర్శి సంస్థలపై దాడులచేసి భయభ్రాంతులకు గురి చేసిన జగన్మోహన్‌రెడ్డి మాటలు నమ్మే పరిస్ ్ధితిలో రాష్ట్ర ప్రజలు లేరన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరుగుతుంటే కళ్లప్పగించి జగన్మోహన్‌రెడ్డి చోద్యం చూస్తున్నాడని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపకపోతే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి ప్రక్కకు వెళ్లాలని ప్రత్తిపాటి కోరారు. ఎంతోమంది త్యాగాల ఫలితంగా దక్కిన విశాఖ ఉక్కును కాపాడుకోవటానికి ముఖ్యమంత్రి కూడా స్పష్టమైన వైఖరితో ఉండాలన్నారు. ప్రక్క రాష్ట్రం తెలంగాణా కూడా విశాఖ ఉక్కులో జరుగుతున్న బిడ్డింగ్‌లలో పాల్గొనటానికి సిద్దంగా ఉందన్నారు. మరి మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏం చేస్తున్నాడో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. విశాఖ ఉక్కు తరలిపోతుంటే జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లి నివాసంలో పడుకొని చోద ్యం చూస్తున్నాడని విమర్శించారు. 65 సంవత్సరాల ఘనచరిత్ర కలిగిన మార్గదర్శిపై దాడులు ఒక సామాజిక వర్గంపై దాడి అని ప్రత్తిపాటి అన్నారు. 85 సంవత్సరాల వయసుకలిగిన రామోజీరావు దేశానికి ఒక లెజెండ్ అని, తెలుగుజాతి గర్వపడేలా ఆయన కృషిచేశారని ఈ సందర్బంగా ప్రత్తిపాటి తెలిపారు. సిబిఐ, ఈడి కేసులలో ఉండి 16నెలలు జైలుశిక్ష అనుభవించిన జగన్‌రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడుతున్నారనే ఒకే ఒక్క దురుద్దేశంతో ఆయనను లక్ష్యంగా చేసుకొని మార్గదర్శి సంస్థలపై ముఖ్యమంత్రి దాడులు చేయిస్తున్నారని ప్రత్తిపాటి అనా ్నరు. మార్గదర్శి సంస్థలపై ఖాతాదాదులనుండి ఒక్క పిర్యాదు లేకపోయినా, ఆ సంస్థ ఎండి గా ఉన్న శైలజాకిరణ్ ను కూడా టార్గెట్‌చేసి ముఖ్యమంత్రి దుర్మార్గపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఇలాంటి ప్రజా వ ్యతిరేక చర్యలు మానుకోవాలని ముఖ్యమంత్రికి హితవుపలికారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : మంత్రి రజనీ

యడ్లపాడు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగ పర్చుకోవాలని వైద్య ఆరోగ్య శాఖా మాత్యులు విడదల రజని పేర్కొన్నారు. మండల



పరిధిలోని కొత్తపాలెం గ్రామంలో సోమవారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొని గడచిన మూడున్నర సంవత్సరాల కాలంలో ప్రభుత్వం అందజేస్తున్న వివిధ సం క్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటికి తిరిగారు. ఇప్పటి వరకు లబ్దిపొందిన వారు వారి వివరాలను కరపత్రాల ద్వారా వారికి అందజేస్తూ పదకాలపై అవగాహన కలుగజేసారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను పొందాలని, వాటిని సద్వినియోగ పర్చుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



సోమవారం కలెక్టరేట్‌లో 'స్పందన' కార్యక్రమంలో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి . దిగువ హాజరైన అర్జీదారులు (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)



## 12న ఎమ్మెల్సీగా మర్రి రాజశేఖర్ ప్రమాణస్వీకారం

చిలకలూరిపేట, ఏప్రిల్10, ప్రభాతవార్త: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, గుంటూరు, కృష్ణ, ఎన్‌టిఆర్ జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి



రాజశేఖర్ ఈనెల 12వతేదీ బుధవారం ఉదయం 10గంటలకు శాసనమండలి సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేయబోతు న్నారని సోమవారం రీజినల్ కో ఆర్డినేటర్ కార్యాలయం తెలియచేశారు. వెలగపూడి అసెంబ్లి ప్రాంగణంలో జరిగే ఈ కార్యక్ర మానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, మర్రి రాజశేఖర్ అభిమానులు భారీగా తరలివచి ్చ ఈ కార్య క్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా కార్యాలయ మేనేజర్ తెలిపారు.



పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ ఎస్‌సి కార్యాలయం వద్ద తెదేపా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించిన చిత్రం . కార్యక్రమంలో గుంటూరు తూర్పు తెదేపా ఇన్‌చార్జి మహమ్మద్ నశీర్, పార్టీ నేతలు (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)

## ఔషధ నియంత్రణ కార్యాలయానికి
# స్థలం కేటాయింపు

నరసరావుపేట(పల్నాడుజిల్లా), ఏప్రిల్ 10 ప్రభాతవార్త : పల్నాడు జిల్లాకు సంబంధించి ఔషధ నియంత్రణ కార్యాలయానికి ప్రభుత్వం స్థలాన్ని కేటాయించింది. ఇందుకు సంబంధించిన ఆదేశాలు, పత్రాలను జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ సోమవారం తన కార్యాలయంలో సంబంధితశాఖ అధికారులకు అందజేశారు. వివరాలను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సీమాంధ్ర డ్రగ్ డీలర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.పి.రంగారావుతో కలిసి తెలియజేశారు. సిఎం



వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నూతనంగా జిల్లా కేంద్రాలను ఏర్పాటు చేసిన తర్వాత నరసరావుపేటలో ప్రభుత్వశాఖల జిల్లా కార్యాలయాలను నిర్మించుకోవడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగానే ఔషధ నియంత్రణకు సంబంధించిన కార్యాలయానికి భవనాన్ని నిర్మించుకునేందుకు స్థలాన్ని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆయన కార్యాలయానికి సమీపంలోనే కేటాయించారని తెలిపారు. ఈ నెలాఖరుకు భవన నిర్మాణం ప్రారంభించాలని అధికారులకు సూచించామని, ఇందుకు సంబంధించి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడి లక్ష్మణరావు, డ్రగ్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.పి.రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## నారిన్జన్‌తో మధుమేహ నియంత్రణ

### -బాపట్ల ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ గోపాలకృష్ణ ఘనత

### -కొత్త ఔషదానికి పేటెంట్ ఇచ్చిన కేంద్రం



బాపట్ల.ఏప్రిల్10, ప్రభాతవార్త : మధుమేహాన్ని నియంత్రించెందుకు నెతియా గ్రామరెస్ అనే గడ్డి మొక్కనుంచి సేకరించిన వారిన్‌అనే పదార్థం ద్వారా బాపట్ల ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ గోపాలకృష్ణమూర్తి కొత్త ఔషదాన్ని తయారు చేశారు. ఈ కొత్త ఔషదానికి కేంద్ర ప్రభుత్వం పెటెంట్ కల్పించింది. నేసితియా గడ్డి మొక్క అసియా, అస్ట్రేలియా, పసిపిక్ ప్రాంతంలో విరివిరిగా లబిస్తుంది. ఆయన పరిశోధన చేసి ఈ మొక్కలో మధుమేహాన్ని నియంత్రించే నారిన్‌జిన్ అనే ఔషదం ఉన్నట్లు కనుగోన్నారు. నారిన్జన్‌తో మాత్రలు తయారు చేసి కుందెళ్లు పై ప్రయోగించగా మధుమేహాన్ని విజయవంతంగా నియంత్రించినట్లు ప్రిన్సిపల్ గోపాలకృష్ణమూర్తి తెలిపారు. పేటెంట్ కోసం 2016 మే 21 దరఖాస్తు చేయగా భారత పేటెంట్ సంస్థ పరిశీలించి ఇటివల కొత్త ఔషదం పై 20 ఏళ్ళ పాటు పేటెంట్ కల్పించిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణమూర్తిని బాపట్ల ఎడ్యుకేషన్‌సోసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు,.కార్యదర్శి మానం నాగేశ్వరరావుతదితరులు ప్రతే ్యకంగా అభినందించారు.



## 'రాజస్థాన్ ప్రభుత్వ ఆరోగ్య హక్కుబిల్లు అద్భుతం'

గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : రాజస్థాన్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత ్వ ఆస్పత్రులతోపాటు, ప్రైవేటు హాస్పటల్స్ లో కూడా ప్రజలకు ఎమర్జెన్సీ వైద్యసేవలను ఉచితం చేస్తూ తీసుకొచ్చిన ఆరోగ్య హక్కుబిల్లు ఇటీవల కాలంలో ఆరోగ్య రంగానికి సంబంధించి వచ్చిన చట్టాల్లో అద్భుతమైందని అవగాహన సంస్థ సభ్యులు స్వాగతించారు. .ఉచిత వైద్యసేవలను ప్రజల హక్కుగా మారుస్తూ ఆరోగ్య హక్కుబిల్లుని ఆమోదించిన రాజస్థాన్ రాష్ట్ర అసెంబ్లీని ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాత్ సర్కారుని అవగాహన సంస్థ సభ్యులు పేర్కొన్నారు.

## 'షుగర్, బిపి, థైరాయిడ్‌పై అవగాహన అవసరం'



గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : నేటి జీవన విధానంలో శారీరక శ్రమతగ్గి ఆహార మోతాదు ఎక్కువ అవడం వల్ల సమతుల్యం లోపించి వస్తున్న షుగర్, బిపి, థైరాయిడ్‌ల పట్ల ప్రతిఒక్కరూ అవగాహన కలిగిఉండాలని అవగాహన సంస్థ నిర్వహించిన ఆరోగ్యసభలో ప్రముఖ ఎండో క్రైనాలజిస్టు డాక్టర్ పి.పద్మలత అన్నారు. అవగాహన సంస్థ కార్యాలయంలో జరిగిన ఆరోగ్యసభకు సంస్థ సీనియర్ సభ్యులు కళ్యాణచంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. సభలో డాక్టర్ పద్మలత తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ డయాబెటిస్‌వల్ల మూత్రపిండాలు, నరాలు, గుండె, రక్తనాళాలు, కళ్ళు దెబ్బతింటాయన్నారు. రాజ్యసభ మాజీసభ్యులు డాక్టర్ యలమంచిలి శివాజీ మాట్లాడుతూ డాక్టర్ పద్మలత వైద్యరంగంలో మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. అవగాహన సంస్థ తరుపున ఆమెను సత్కరించారు. సభలో సంగం డైరీ మాజీ చైర్మన్ కిలారీ రాజన్‌బాబు, సాయిరామ్, శివరామిరెడ్డి తదితరులు ప్రసంగించారు.


## ఒంటరిగా ఎదుర్కొనే దమ్ము వారికి లేదు: మంత్రి రోజా

మాచర్ల, ఏప్రిల్ 10 ప్రభాతవార్తః ఒంటరిగాఎదుర్కొనే దమ్ము లేక కలిసికట్టుగా వస్తామంటున్నారు.. ఇది నీ అడ్డా కాదు బిడ్డా జగనన్న అడ్డా అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక యువజన క్రీడా శాఖా మంత్రి ఆర్కే రోజా సెల్వమణి అన్నారు. పట్టణంలో శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఎడ్ల బండలాగుడు పోటీలను సోమవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. పులివెందులతో సహా 175 అసెంబ్లీ స్థానాలకు గెలిచి చూపిస్తాం అంటున్న చంద్రబాబు ముందు కుప్పం గెలిచి చూపించాలి అంటూ ఎద్దేవా చేశారు. నీతిమాలిన రాజకీయాలు చేస్తే తరిమికొడతాం అంటూ హెచ్చరించారు. మాచర్ల నియోజకవర్గానికి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వంటి నాయకుడు దొరకడం గర్వకారణమన్నారు. ఇటువంటి నేత అందరికీ ఆదర్శనీయమని కొనియాడారు. మాచర్ల నియోజకవర్గానికి అభివృద్ధిలో నడిపిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. మంత్రి అంబటి రాంబాబు, మున్సిపల్ శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్, బాపట్ల ఎంపీ నందిగం సురేష్, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, తురకా కిషోర్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా వీరంతా పట్టణంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశస్వామిని దర్శించుకున్నారు.



# బాలికా సంరక్షణా పథకం జాడేదీ?

పొన్నూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త: బాలికల భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు....పేద తల్లిదండ్రులకు చేయూనిచ్చేందుకు....బాలికా మరణాలు లేకుండా నివారించేందుకు....2005వ సంవత్సరంలో నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేదలకు భరోసా కల్పిచేందుకు బాలికా సంరక్షణ పథకం(జీసీపీఎస్)ను ప్రారంభించారు. ఈ పథకం కింద దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాల వారికి ఒక ఆడపిల్ల పుడితే రూ.లక్ష, ఇద్దరు ఆడపిల్లలు జన్మించి ఉండి కుటుంబ నియంత్రణ పాటించినట్లయితే ఒక్కో బాలికకు రూ.30వేలు చొప్పున ప్రభుత్వం ఇస్తుంది. ఈ మొత్తాన్ని ఆ బాలికలకు 20ఏళ్ళ వయస్సు నిండిన తర్వాత అందజేస్తుంది. ఇందుకోసం ప్రతి యేటా ప్రీమియం కింద లైఫ్ ఇన్సూరెన్స్ ఆఫ్ కార్పోరేషన్(ఎల్ఐసి)కి కొంత మొత్తాన్ని చెల్లిస్తుంది. 2005-2006లో ప్రారంభమైన ఈ పథకం వైఎస్ రాజశేఖరరెడ్డి మరణం వరకు సజావుగానే సాగింది. ఆ తర్వాత పాలకులు అన్ని పథకాలు మాదిరిగానే ఈ పథకాన్ని కూడా అటకెక్కించినట్లు తెలుస్తుంది. మరి వైఎస్ మరణం అనంతరం పథకానికి సంబందించిన ప్రీమియం చెల్లించారో..?లేదో...కూడా తెలియని పరిస్థితి. ప్రస్తుతం 20సంవత్సరాలు గడువు తీరడంతో ఆ పథకానికి సంబంధించిన లబ్ధిదారులు లబ్ధికోసం ఎదురు చూస్తున్నారు. ఈ పథకాన్ని అప్పట్లో స్త్రీ శిశు సంక్షేమ శాఖవారు నిర్వహించారు. ప్రస్తుతం గడువు తీరిన బాండ్లను ఐసిడిఎస్ కార్యాలయానికి తీసుకెళ్తే అక్కడ సమాధానం చెప్పేవారు కూడా లేకపోవడంతో లబ్ధిదారులు ఏంచేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. అసలు ఈ పథకానికి సంబంధించిన లబ్ధిదారులు పూర్తి వివరాలు సంబంధిత శాఖ వద్ద ఉన్నాయా..?లేదా..? అనేది కూడా తెలియడం లేదు. ప్రభుత్వం తక్షణమే ఈ పథకానికి సంబంధించిన వివరాలను వెలికి తీసి లబ్ధిదారులకు న్యాయం చేసే విధంగా ఆలోచన చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తండ్రి హయాంలో ప్రారంభించిన పథకం అయినందువల్ల జగన్మోహనరెడ్డి కూడా శ్రద్ధ పెట్టి ఈ పథకం లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చే విధంగా ఆలోచన చేస్తారనే ఆశతో లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారు.



**-గడువు ముగిసినా అందని పథకం ఫలితం!**

**-అసలు పథకం వివరాలు ప్రభుత్వం వద్ద ఉన్నాయా..?**

**-ఆందోళనలో ప్రజానీకం**

పొన్నూరు మండలంలో 2005-06లో 46మంది, 2006-07లో 259మంది, 2007-08లో 17మంది, 2008-09లో 34మంది, 2009-10లో 285మంది, 2010-11లో 293మంది లబ్ధిదారులు ఉన్నట్లు తెలిసింది. మొత్తం మండలంలో 1093మంది బాలికా సంరక్షణ పథకం కింద నమోదై అందుకు సంబంధించిన పత్రాలు పొంది వున్నారు. వీరికి నగదు రావాల్సి ఉంది. నగదు కోసం ఎదురు చూస్తున్నారు.

**వివరాలు సేకరిస్తున్నాం: సిడిపిఓ ఎస్.వెంకటరమణ**

బాలికా సంరక్షణ పథకంలో నమోదు చేసుకొని పథకానికి సంబంధించిన పత్రాలు పొందినవారి నుంచి వివరాలు సేకరిస్తున్నాం. లబ్ధిదారుల ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా నెంబరు తదితర వివరాలను సేకరించి నమోదు చేస్తున్నాం. ప్రస్తుతం ఈ లబ్ధిదారులు ఎక్కడెక్కడున్నారు..?ప్రస్తుతం ఏం చేస్తున్నారు. తదితర వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు పంపిస్తాం. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు లబ్ధిదారులకు న్యాయం చేస్తాం.

## 'స్పందన' ఆర్జీలను గడువులోగా పరిష్కరించాలి: జిఎంసి కమిషనర్ కీర్తి చేకూరి

గుంటూరు నగరపాలక సంస్థ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : ప్రజల నుండి సమస్యలపై అందే ఫిర్యాదులను నిర్ధేశిత గడువులోగా పరిష్కరించాలని, పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉండే అధికారులు, సచివాలయ కార్యదర్శులపై శాఖాపరమైన చర్యలు తప్పవని నగర కమీషనర్ కీర్తి చేకూరి స్పష్టంచేశారు. సోమవారం నగరపాలక సంస్థ కాన్ఫరెన్ ్స హాల్లో స్పందన నిర్వహించారు. తొలుత కమీషనర్ గతవారం స్పందన ఫిర్యాదుల పరిష్కారం, స్పందన పోర్టల్, ఈఆర్‌పి, వాట్ ్సయాప్, కాల్ సెంటర్ల ద్వారా అందిన ఫిర్యాదులపై అధికారులతో, సంబంధిత కార్యదర్శులతో సమీక్షించి ప్రజల



సమస్యలను త్వరితగతిన పరిష ్కరించాలని ఆదేశించారు. స్పందనలో 38ఫిరా ్యధులు అందాయని వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 13, ఇంజనీరింగ్ విభాగం 10, ప్రజారోగ్య విభాగం 2, రెవెన్యూ విభాగం 10, ఉపా సెల్ విభాగం 2, అకౌంట్స్ విభాగం 1, పరిపాలన విభాగానికి 2 ఫిర్యాదుల అందాయని ఫిర్యాదులను నిరే ్ధసిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమీషనర్ పి.రోజా, డిప్యూటీ కమీషనర్లు బి.శ్రీనివాసరావు, సిహెచ్ శ్రీనివాస్, ఎస్ఈ భాస్కర్, సిటి ప్లానర్ ప్రదీప్‌కుమార్, ఎంహెచ్ఓ డాక్టర్ భానుప్రకాష్, ఉపాసెల్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ సిటి ప్లానర్లు, ఏసిపిలు, ఆర్ఓలు, ఈఈలు, ఎస్ఎస్‌లు, సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## కల్లూరి సంజీవరావుకు ఘననివాళి



చిలకలూరిపేట,ఏప్రిల్10,ప్రభాతవార్త: 23వ వార్డుకు చెందిన టిడిపి నాయకుడు కల్లూరి సంజీవరావు ఇటీవల మృతిచెందారు. కాగా వారి నివాసానికి సోమవారం మాజీమంత్రి, రా ష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు వెళ్లి సంజీవరావు చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అరి ్పంచారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితో పాటు వార్డు కౌన్సిలర్ కంచర్లకరుణ కుమారి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 'జగనన్న పాలనలో రైతు సంక్షేమం'పై అవగాహన



చిలకలూరిపేట, ఏప్రిల్10 ,ప్రభాత వార్త: జగనన్న నవోత్స వాలలో భాగంగా సోమవారం జగనన్న పాలనలో రైతు సంక్షేమం అనే అంశంపై గుంటూరు పట్టణంలోని బృందా వన్ గార్డెన్స్‌లోగల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో శాసనమండలి సభ్యుడు, గుంటూరు,కృష్ణ,ఎన్‌టిఆర్ జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ పాల్గొని ప్రసంగించారు. జగనన్న పాలనలో రైతు సంక్షేమం గురించి వివరించారు. ఈ సమావేశంలో మాజీమంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, వైసిపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఓం ప్రకాష్‌రెడ్డి, సేవాసంఘం అధ్యక్షుడు సుందరరెడ్డి, మహిళా విభాగం నాయకురాలు జాన్సీ, జిల్లా స్థాయి వివిధ అనుబంధశాఖలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## ఒయాసిస్ కార్యక్రమాలు అభినందనీయం

### - ధనలక్ష్మి గ్రూప్ సంస్థల డైరెక్టర్ పేర్ని వీరనారాయణ

చిలకలూరిపేట,ఏప్రిల్10,ప్రభాతవార్త: ప్రముఖ స్వచ్ఛందసేవాసంస్థ ఓయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ చేస్తున్న సామాజిక కార్యక్రమాలు అభినందనీయమని ధనలక్ష్మి గ్రూప్ సంస్థల డైరక్టర్ పేర్ని వీర నారాయణ అన్నారు.



ఆదివారం రాత్రి పట్టణం లోని కెజె హస్పటల్‌లో ఓయాసిస్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఓయాసిస్ అధ్యక్షురాలు, చిలకలూరిపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన ్న ధనలక్ష్మిగ్రూప్ సంస్థల డైరక్టర్ పేర్ని వీరనారాయణ మాట్లాడుతూ 17 సంవత్సరాల క్రితం 11మంది మహిళలతో స్థాపించిన ఈ ఆర్గనైజేషన్ నేడు 165 మంది సభ ్యులతో సేవా కార్యక్రమాలు చేసుకుంటూ ప్రగతిపధంలో దూసుకుపోతుందన్నారు.ఓయాసిస్ చేస్తున్న కార్యక్రమాలకు తమ వంతు సహాయాన్ని అందిస్తామని వీరనారాయణ సభలో ప్రకటించారు. డాక్టర్ జయమ్మ మాట్లాడుతూ 17 సంవత్సరాల కాలంలో షుమారు 6 కోట్ల రూపాయిలతో వందలాది కార్యక్రమాలను నిర్వహించామన్నారు. ముఖ్యంగా మహిళాభ్యుదయం, మహిళా చైతన్యం, వారి స్వావలంభన, ఆరోగ్యం కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని వివరించారు. సభలో మరో అతిదిగా పాల్గొన్న రోటరిక్లబ్ మాజీ అధ్యక్షుడు కారుమంచి శివరావు మాట్లాడుతూ ఓయాసిస్ సంస్థకు ప్రతి సంవత్సరం తన భార్య కారుమంచి సరళాదేవి పేరుమీదగా రూ25వేలు అందిస్తానని ప్రకటించారు. ఈ సందర్భంగా ఓయాసిస్ సభ్యులు వి సావిత్రి, పి నాగవంశీ, కీర్తి, పి రమాదేవి, ఓయాసిస్ సభ్యుల సహకారంతో ముగ్గురు దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, బిడిఎస్ చదువుతున్న విద్యార్ధికి రూ10వేలు ఆరి ్ధక సహాయం, ఇంటర్ చదువుతున ్న విద్యార్ధినికి రూ8,500 ఆర్ధిక సహాయం, పేద మహిళకు కుట్టు మిషన్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఓయాసిస్ కార్యదర్శి కరణం విజయలక్ష్మి, ఉపాధ్యక్షులు ఎండి కరీమా, కోలా విజయలక్ష్మి, డైరక్టర్లు జాష్టి ప్రమీల, మారెళ్ల ఇందిర, పి రమాదేవి, సలహాదారులు మానం శ్రీనివాసరావు, దండా గోపి, ఓయాసిస్ సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సాగనంపాలి : 'ముప్పాళ్ల'

చిలకలూరిపేటటౌన్,ఏప్రిల్10,ప్రభాతవార్త: ప్రజా వ్యతిరేక విధానలను అనుసరిస్తున్న కేంద్ర రా ష్ట్ర ప్రభుత్వాలను సాగనంపాలని సిపిఐ రాష్ట్ర సహయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. ఈనెల 14వతేదీనుంచి సిపిఐ వామ పక్షాల ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలు నిర్వహిస్తున ్నట్లు తెలిపారు.



ఈ పోరాటాలకు ప్రజలంతా చైతన్య వంతులై సిద్దంగా ఉండాలని ఆయన కోరారు. స్ధానిక సిపిఐ కార్యాలయంలో సోమవారం ఎర్పాటుచేసిన ఏరియా సమితి సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. సిపిఐ,సిపియం జాతీయ సమితి పిలుపుమేరకు ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసం, రాజ్యాంగాన్ని రక్షించటం కోసం, మతోన్మాదాన్నినుంచి దేశాన్ని రక్షించడం కోసం, అధిక ధరాభారాలతో అల్లాడిపోతున్న ప్రజానికాన్ని చైతన్యవంతం చేసి పోరాటాలకు సిద్దం చేయటంకోసం ఈనెల 14 వ తేదీనుంచి ప్రజా చైతన్యయాత్రలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా 14వతేదీన ఆయనకు నివాళులు అర్పించి పాదయాత్రలు, సభలు, కరపత్రాల ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేస్తారని వివరించారు. సిపిఐ పల్నాడుజిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, సహయ కార్యదర్శులు షేక్ హుస్సేన్, కాసా రాంబాబు, ఏరియా కార్యదర్శి నాగబైరు సుబ్బాయమ్మ, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబూరావు, ఏఐవైఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ సుభాని, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, ప్రజానాట్యమండలి జిల్లా అద ్యక్షుడు సురభి రాజు, ఏఐటియుసి ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు పేలూరి రామారావు, దాసరి వరహాలు, సిపిఐ నాయకులు కందిమళ్ల వెంకటేశ్వర్లు, చౌటుపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కారుచోల మసీదు మరమ్మతులకు రూ.50వేల ఆర్థికసాయం



చిలకలూరిపేట,ఏప్రిల్10,ప్రభాతవార్త: కారుచోల గ్రామంలో ఉన్న జామియా మసీదు మరమ్మత్తుల కోసం జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా సోమవారం రూ. 50వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో చల్లా యజ్ఞేశ్వరరెడ్డి, బివిరెడ్డి, గొంటు శ్రీనివాసరెడి ్డ, ఎస్ కోటయ్య, అబ్దుల్ రవూఫ్, బాషా, ఆదిబాబు, ఎం శేషిరెడ్డి, మసీదు కమిటి పెద్దలు సయ్యద్ మస్తాన్‌సాహెబ్, మస్తాన్‌వలి, షేక్ మౌలాలి, షేక్ అసన్‌షరీఫ్, మహ ్మద్ సుభాని, కోట సయ్యద్ కాలేషా, ఎన్ శ్రీకాంత్, భవనం శివారెడ్డి, విజయభాస్కరరెడ్డి, వైఎస్ కరిముల్లా, షేక్ ఇలియాస్, బుడే, మహ్మద్ బుడే, షేక్ కాలేషా, సయ్యద్ ఆలి, సయ్యద్ ఇమాంషరీఫ్, జిలాని, కరీం, లాలూ, ఆసిక్, సుభాని తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద తెదేపా నిరసన



దాచేపల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త: పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా మండల తేదేపా నేతలు పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. తేదేపా నేతలు మాట్లాడుతూ ఇప్పటికే ఎనిమిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని విపరీతంగా పెంచేసి ఆ సాకుతో పధకాలకు అనర్హులను చేస్తున్నారని,ట్రూ ఆఫ్ చార్జీలు,సర్ చార్జీలు,ఫిక ్డ చార్జీలు పేరుతో పేద ప్రజల మీద వైపిపి ప్రభుత్వం మొయలేని భారం వేస్తుందని మండిపడ్డారు . కార్యక్రమంలో రాష్ట్ర పార్లమెంటు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు,వివిధ హోదాల్లో ఉన్న తేదేపా అనుబంధ విభాగాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇఫ్తార్ ప్రత్యేక ప్రార్థనలు



నరసరావుపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : పట్టణంలోని 4వ వార్డు పరిధిలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4వ వార్డులో ఉన్న పనసతోటలో పార్టీ నాయకులు, ముస్లిం మత పెద్దలు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. అదే విధంగా ఉపవాసదీక్షలు ఆచరిస్తున్న వారికి ప్రత్యేక విందును అందించడం అభినందనీయమని తెలిపారు. మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం కోసం నియోజకవర్గంలోనూ, రాష్ట్రంలోనూ జరుగుతున్న వివిధ కార్యక్రమాలను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్.ఖాదర్‌బాషా, స్థానిక నాయకులు ఉన్నారు.

## రెడ్డినగర్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం



నరసరావుపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : పట్టణంలోని రెడ్డినగర్‌లో నిర్వహించనున్న వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సోమవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా స్థానికులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా అభివృద్ధి పనులకు సంబంధించి టెంకాయ కొట్టి పనులను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ రావిపాడురోడ్డు శాంతినికేతన్ బైపాస్ రోడ్డు నుండి రెడ్డినగర్ వరకు నూతనంగా సి.సి.రోడ్డు నిర్మిస్తున్నామన్నారు. మున్సిపాల్టిలో కలిసిన శివారు కాలనీలలో రోడ్లు, డ్రైన్లు, త్రాగునీటి కుళాయిలు, విద్యుత్ సౌకర్యం వంటి మౌలిక వసతులు వేగంగా కల్పిస్తున్నట్లు తెలిపారు. అధికారులు ఆయా పనుల్లో నాణ్యత ఏ మాత్రం తగ్గకుండా చూడాలని, వేగంగా రోడ్డు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మూరబోయినశ్రీనివారావు, నాగార్జునరెడ్డి, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## విద్యుత్ ఛార్జీలు తగ్గించేదాకా పోరాటం : డాక్టర్ అరవింద్‌బాబు



నరసరావుపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : విద్యుత్ ఛార్జీలు తగ్గించేవరకు పోరాటం చేస్తామని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. సోమవారం జొన్నలగడ్డ లోని సబ్‌స్టేషన్ వద్ద ఆ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపు మేరకు ఆందోళన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ ఛార్జీల పెంపుతో ప్రజలకు ఎంతో కష్టం, నష్టం వాటిల్లుతుందన్నారు. ప్రజల పట్ల ప్రభుత్వానికి ఎంతమాత్రం పట్టడం లేదన్నారు. చంద్రబాబునాయుడు హయాంలో విద్యుత్ ఛార్జీలను పెంచలేదన్నారు. అదే విధంగా ఎటువంటి ధరలు పెరగలేదన్నారు. వైకాపా వచ్చిన నాటి నుండి విద్యుత్‌ఛార్జీలు పెంచడం జరిగిందన్నారు. అదే విధంగా నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. నీటి పన్నులు, ఆస్థి పన్నులు పెంచి ప్రజలపై భారాలు మోపుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే ప్రజలపై భారాలు ఉండవని డాక్టర్ అరవింద్‌బాబు వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు, యువత, మైనార్టీ, ఇతర విభాగాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రేమ, త్యాగం క్రీస్తు బోధనలు



రొంపిచర్ల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : ప్రేమ, త్యాగం, క్షమాగుణం ఏసుక్రీస్తు బోధనలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. సోమవారం మండలంలోని సంతగుడిపాడు గ్రామంలోని చర్చిలో ఏర్పాటు చేసిన ప్రార్థనా కార్యక్రమాలలో ఆయన పాల్గొని క్రైస్తవ సోదరులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజలందరికీ ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో క్రీస్తు బోధనలు పాటిస్తే అశాంతి, అల్లర్లు, దౌర్జన్యాలకు స్థానం ఉండబోదన్నారు. ఎదుటివారిని సోదరులుగా భావించి ముందుకు వెళ్ళాలన్నారు. ప్రతి ఏటా ఉపవాస ప్రార్థనలు నిర్వహించడం సంతోషమని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొల్లి బ్రహ్మయ్య, నల్లపాటి రాము, మండల, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా నిరసన

నకరికల్లు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : మండలంలో విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలను తెలుగుదేశంపార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలన్నీ ప్రభుత్వంపై ప్రజలు చేస్తున్న పోరాటమని తెలియజేశారు. పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పెరిగిన విద్యుత్ ఛార్జీలు ప్రజలకు భారం కాకూడదని ఉద్దేశంతో టిడిపి పోరాటం చేస్తుందన్నారు. పదేపదే ప్రజలపై భారాలు మోపేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశంలో ఉన్నాయన్నారు. విద్యుత్ సరఫరా అస్తవ్యస్థంగా ఉందని విమర్శించారు. పన్నులు పెంచడమే ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న బహుమానంగా ఉందన్నారు. చంద్రబాబునాయుడు రాష్ట్రంలో మిగులు విద్యుత్‌ను అందించిన ముఖ్యమంత్రి అని నాగోతు శౌరయ్య ఈ సందర్భంగా వివరించారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో మహిళామోర్చా సమావేశం



నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : బిజెపి మహిళామోర్చ ఆధ్వర్యంలో సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి నియోజకవర్గ కన్వీనర్ రంగిశెట్టి రామకృష్ణ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి సాధినేని యామిని హాజరయ్యారు. మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలిగా సత్యవాణి నియమితులయ్యారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మి, వెంకటేశ్వరరావు, పెనుగొండ సుజాత, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపికి అధికారాన్ని కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అందించాలని పిలుపునిచ్చారు. జాతి నిర్మాణంలో మహిళల పాత్రను తెలియజేశారు. బిజెపి మాత్రమే భారతీయ సాంప్రదాయాలను, కట్టుబాట్లను రక్షించేందుకు ముందుకు వెళ్తుందని, దేశాభివృద్ధికి సరైన సిద్ధాంతాన్ని అమలు పరుస్తుందని వారు తెలియజేశారు.

## వార్డుల్లో జగనన్న నువ్వే మా నమ్మకం ...

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : పట్టణంలోని వార్డుల్లో సోమవారం జగనన్న నువ్వే మా భవిష్యత్తు...నువ్వే మా నమ్మకం అనే కార్యక్రమాన్ని వార్డుల్లో నిర్వహించారు. ప్రకాష్‌నగర్ పరిధిలోని 10,11,12,13 వార్డుల్లో పార్టీ ఇన్‌ఛార్జిలు కార్యక్రమంలో పాల్గొన్నారు. 12వ వార్డు పరిధిలో వార్డు ఇన్‌చార్జి, సిటికేబుల్ ఎం.డి. భూమిరెడ్డి కొండారెడ్డి నాయకత్వంలో ఇంటింటికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న నువ్వే మా భవిష్యత్తు...నువ్వే మా నమ్మకం అనే కార్యక్రమాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని తెలిపారు. గృహసారథులు, వాలంటీర్లు ఇంటింటికి వెళ్ళిన సమయంలో ప్రజలు తమకు ప్రభుత్వం నుండి అందుతున్న వివిధ సంక్షేమ పథకాలను తెలియజేసి సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఇంటికి స్టిక్కర్లను అందజేశామని ఈ సందర్భంగా ఇన్‌చార్జి భూమిరెడ్డి కొండారెడ్డి తెలియజేశారు.

## చిరువ్యాపారులకు షాపులు కేటాయించాలి

### 146 జీవో ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలి

### మునిసిపల్ కార్యాలయం వద్ద తెదేపా నిరసన



వినుకొండ,ఏప్రిల్10,ప్రభాతవార్త: నర్సరావుపేట రోడ్డులోని ఎస్‌ఎస్‌పి స్థలంలో ఏళ్ల తరబడి వ్యాపారం చేసుకుంటున్న చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం కల్పిస్తామని ఖాళీ చేయించిన పాలకులు, అధికారులు వాగ్దానాన్ని మరిచి తీవ్ర అన్యాయం చేశారని జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు మండిపడ్డారు. తెదేపా ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. నాడు తెదేపా ప్రభుత్వంలో చేసిన 146వ జీవో ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కమీషనర్‌కు జీ.వీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. జీ.వీ మాట్లాడుతూ బడా వ్యాపారులకు లబ్ధి చేకూర్చే విధంగా చేపడుతున్న మల్టిపుల్ షాపింగ్ కాంప్లెక్ ్స నిర్మాణాలను వ్యతిరేకిస్తున్నామన్నారు. జీవోకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరంగా ముందుకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పి.వి సురేష్‌బాబు, షమీమ్, సౌదాగర్‌జానీ, పత్తి పూర్ణ, పి. సైదారావు, దాసయ్య, యూత్ జానీ, పువ్వాడ కృష్ణ, మురళీకృష్ణ, ముంద్రు సుబ్బారావు, కుంటా కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఛార్జీలను పెంచి రైతులకు అన్యాయం చేస్తున్న వైకాపా ప్రభుత్వం



ఈపూరు,ఏప్రిల్10,ప్రభాతవార్త: వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత కరెంటు ఛార్జీలను అమాంతం పెంచి రైతులను నట్టేట ముంచారని తెదేపా నాయకులు మండిపడ్డారు. మండలకేంద్రమైన ఈపూరు విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట చార్జీల పెంపుకు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ అనేక విమర్శలు చేశారు. విద్యుత్ మీటర్ల ఏర్పాటు నిర్ణయంతో రైతులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని వాపోయారు. వైకాపా ఒట్టెద్దు పోడకలు మానుకోవాలని హెచ్చరించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు విద్యుత్ ఛార్జీల అనేక సార్లు పెంచారని అన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జిలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## భార్యపై వేడినూనెతో దాడి



ఈపూరు,ఏప్రిల్10,ప్రభాతవార్త: భార్యపై భర్త వేడి నూనె పోసి గాయపరిచిన సంఘటన మండలంలోని కూచినపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. సంఘటన వివరాల మేరకు గ్రామానికి చెందిన చేపల మేరీని నర్సరావుపేట మండలం కొండకావూరు గ్రామానికి చెందిన బోగవరపు నాగరాజుతో 15ఏళ్ల క్రితం పెళ్లి అయింది. కొంత కాలం పిడుగురాళ్ళతో కాపురం ఉన్న వీరి మద్య బేధాభిప్రాయాలు రావడంతో పుట్టింటికి వచ్చేసింది. ఈ క్రమంలో గ్రామంలో తిరునాళ్ళ సందర్భంగా ఇక్కడకు వచ్చిన నాగరాజు భార్యతో గొడవపడి పిండి వంటలు చేస్తున్న మేరీపై వేడి నూనెను పోశాడు. ప్రధమ చికిత్స అనంతరం గుంటూరుకు తరలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకట్రావు తెలిపారు.

## వినుకొండకు పట్టిన ఖర్మ జీవి ఎమ్మెల్యే 'బొల్లా' విమర్శ

వినుకొండ,ఏప్రిల్10,ప్రభాతవార్త: వినుకొండ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తుంటే మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఓర్వలేక కోర్టుల్లో కేసులు వేస్తూ అడ్డుకోవడమే పనిగా పెట్టుకున్నారని వినుకొండకు పట్టిన ఖర్మ అని స్థానిక వైకాపా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఘాటుగా విమర్శించారు. సోమవారం పార్టీ కారా ్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరలు సమావేశంలో ఎమ్మెల్మే బొల్లా మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే పట్టణ ప్రజల తాగునీటి సమస్య



పరిష్కరించేందుకు 60 ఎకరాల సింగర చెరువును 270 ఎకరాలుగా విస్తరించి నీటి నిల్వ సామర్థ్యాని ్న పెంచామన్నారు. గుంటి ఆంజనేయస్వామి గుడి వద్ద రూ.2.55 కోట్ల నిధులతో వాటర్ ట్యాంక్, పంపింగ్ లైన్ ఏర్పాటు చేశామన్నారు. నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు 120 ఎకరాల్లో సుమారు 5వేల మందికి ఇంటి పట్టాలు ఇచ్చామన్నారు. వినుకొండ ప్రజల చిరకాల వాంఛ కొండపైకి ఘాట్ రోడ్డు నిర్మాణం చేపట్టి, గిరి ప్రదక్షిణ రోడ్డు పనులు చేపట్టడం జరిగిందన్నారు. కోటి రూపాయలతో ప్రభుత్వ డిగ్రీ కాలేజి కి కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎస్‌ఎస్‌పి స్థలంలో కూరగాయాలు, పండ్లు, పూల మార్కెట్, రీటైల్ మార్కెట్, షాపింగ్ మాల్స్ కట్టి మున్సిపాలిటికి రెవిన్యూ వచ్చే విధంగా ప్లాన్ రూపొందించామని చెప్పారు. పదేళ్ళు ఎమ్మెల్యేగా ఉండి ఏ మాత్రం అభివృద్ధి చేయలేని జీ.వీ తనపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తన హయాంలో వినుకొండలో జరిగిన అభివృద్ధి గురించి ప్రజలందరికీ తెలుసని చిన్న పిల్లాడినడిగినా చెబుతారని అడిగి తెలుసుకోవాలని సూచించారు. సమావేశంలో పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## అన్యాక్రాంత భూములపై విచారణ చేపట్టాలని ధర్నా

యడ్లపాడు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : మండలంలోని ప్రభుత్వ భూములు తోపాటు గ్రామీణ ప్రాంతాల్లో అన్యాక్రాంతమైన భూములంతా అయా రాజకీయ పార్టీ నాయకుల చేతుల్లో ఉన్నాయని, వాటిపైన విచారణ చేపట్టి భూముల లెక్కలు నిగ్గు తేల్చాలని ఏపి గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి శ్రీను నాయక్ డిమాండ్ చేశరు. సోమవారం తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వివరిస్తూ కొంతమంది రాజకయ నేతలు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి



వేల కోట్ల రూపాయలకు భూములు అమ్ముతూ ఉంటే అధికారులు ఏం చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వాల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా కలెక్టర్ రామాంజనేయులు చైర్మన్ అధ్యక్షత వహించి సుమారు 150 ఎకరాలు ప్రభుత్వ మిగులు భూములు ఉన్నాయని తేల్చారని, ఇంకా అయా గ్రామీణ రెవిన్యూ పరిధిలో ప్రభుత్వ భూములు ఉన్నాయని, అ భూములు ఏమయ్యాయో అర్ధం కావడం లేదని దీనిపైన రెవిన్యూ అధికారులు సమాధానం చెప్పవలసిన అవసరం ఉందన్నారు. నిరుపేదలైన ఎస్టీ, ఎసీ ్సలకు సాగుచేసుకునేందుకు రెండు ఎకరాలు చోప్పున భూమి ఇచ్చి అర్థికంగా బలోపేతం చేయవల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వారంరోజుల వ్యవధిలోపే అధికారులు చర్యలు తీసుకోకపోతే దశలవారీగా ఉద్యమం ఉదృతం చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు, స్ధానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులు ఐక్యతకు దిక్సూచి: ఎమ్మెల్యే 'కిలారి'



పొన్నూరు, ఏప్రిల్ 10,ప్రభాతవార్త: ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి, ఐక్యతకు దిక్సూచిగా తోడ్పడతాయని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక మర్కజ్ మసీదు వద్ద రాష్ట్ర మైనార్టీ కమీషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా, అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మామ) మరికొంత మంది కలిసి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ నెలలో ముస్లింలు కఠోర దీక్ష చేసి అల్లా ఆశీస్సులు పొందడం శుభపరిణామమన్నారు. ఇఫ్తార్ విందుల్లో పాల్గొనడం ద్వారా సోదరభావం వెల్లివిరుస్తుందన్నారు. తొలుత మసీదులో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. మసీదు పెద్దలు ఎమ్మెల్యే కిలారికి పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం పెద్ద ఎత్తున ఇఫ్తార్ విందు కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే కిలారి స్వయంగా పాల్గొని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును వడ్డించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, వ్యవసాయ సలహా మండలి మండల అధ్యక్షుడు లంకపోతు పిచ్చిరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ అమిరినేని సాంబశివరావు, జిడిసిఎంఎస్ డైరెక్టర్ కుర్రా పాములు, యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యందేటి వెంకటసుబ్బయ్య, నాయకులు గోవాడ వెంకటేశ్వర్లు, ఎస్ఎం బాష, గోపిశెట్టి అశోక్, షేక్ నయీంబాష తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న నినాదాన్ని ప్రతి ఇంటికి చేర్చాలి

పొన్నూరు, ఏప్రిల్ 10,ప్రభాతవార్త: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నినాదాన్ని ప్రతి ఇంటికి చేర్చాలని, అందుకు గృహసారథులు, వాలంటీర్లు శక్తివంచన లేకుండా కృషి చేయాలని మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమ పట్టణ కన్వీనర్ అమిరినేని సాంబశివరావు సూచించారు. పట్టణంలో జరుగుతున్న మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. 14,15వార్డుల్లో స్వయంగా పాల్గొని కార్యక్రమ తీరు తెన్నులను పరిశీలించారు. దేశంలోనే ఇచ్చిన అన్ని వాగ్దానాలను నెరవేర్చిన ఘనత జగన్‌కు దక్కుతుందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, ఇచ్చిన, ఇవ్వని అనేక హామీలను నెరవేర్చారన్నారు. ప్రతి పేద వాడు సుఖశాంతులతో ఉండాలన్నదే జగన్మోహనరెడ్డి లక్ష్యమన్నారు. అందుకే పథకాలు ప్రవేశపెటి అమలు చేయడమే కాకుండా ఆ పథకాలు అర్హులకు అందాయా..?లేదా..?అని తెలుసుకొనేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కూడా నిర్వహించి ప్రజల్లో మంచి స్థానాన్ని సంపాదించారన్నారు. ప్రతి సచివాలయానికి రూ.20లక్షలు నిధులు కేటాయించి ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాల్సిన పనులకు ఉపయోగించే విధంగా చేసిన ఘనత జగన్‌కే చెల్లుతుందన్నారు. గృహ యజమానుల ఇష్టం ప్రకారం స్టిక్కర్ అంటించడం, మద్దతు కోరుతూ మిస్డ్ కాల్ చేయించడం వంటివి చేశారు. 16, 17 వార్డుల్లో జరిగిన కార్యక్రమంలో దేవరకొండ గోపి, 18వ వార్డులో జరిగిన కార్యక్రమంలో బొద్దులూరి రంగారావులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లెల రాజు, షేక్ నయీంబాషా, తదితరులు పాల్గొన్నారు.



## పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి: నరేంద్ర డిమాండ్




పొన్నూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త: విద్యుత్ ఛార్జీల పెంపుతో పేద ప్రజలపై పెను భారాన్ని మోపిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ చార్జీల పెంపుకు నిరసనగా స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొంటున్న అనాలోచిత నిర్ణయాల వల్ల అన్ని వర్గాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వడం మాట ఎట్లా ఉన్నా, వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ మీటర్లు బిగింపు అనేది రైతులకు గుదిబండగా మారిందన్నారు. మీటర్ల బిగింపుకు మన పక్కనున్న తెలంగాణా రాష్ట్రం వ్యతిరేకిస్తుంటే, జగన్మోహనరెడ్డి మాత్రం మిటర్లు బిగించి పెద్ద ఎత్తున తన అనుచరులకు, బంధువులకు దోచి పెట్టేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. చార్జీల పెంపుతో పేద ప్రజలపై 57వేల కోట్ల భారం పడుతుందన్నారు. నాలుగేళ్ళలో ఏడుసార్లు విద్యుత్ చార్జీలను పెంచిన ఘనుడు జగన్‌మోహనరెడ్డి మాత్రమేనన్నారు. విద్యుత్ చార్జీల పెంపుతో 17,093కోట్లు భారం వేసిందని, ఇది కాకుండా రూ.37500ఓట్లు కార్పోరేషన్ ద్వారా అప్పులు తెచ్చి మొత్తం రూ.57,188కోట్లు భారం విద్యుత్ వినియోగాదారులపై మోపిందన్నారు. రూ.61వేల విలువచేసే ట్రాన్స్‌ఫార్మర్లను రూ.1.30లక్షలకు పెంచి అధికార పార్టీ బినామీ అయిన శిరిడి సాయి ఎలక్ట్రిలక్స్‌కు భారీ సంఖ్యలో కొనుగోళ్ళుచేసిందన్నారు. రూ.2,629కోట్లు చెలి ంచారన్నారు. ప్రభుత్వానికి భారంగా మారే విద్యుత్‌కు నగదు బదిలీ పేరుతో జరిగే మీటర్ల ఏర్పాటు ప్రక్రియను ఉపసంహరించుకోవాలని, పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. టిడిపి స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకమన్నారు. మీటర్లు బిగించేందుకు వస్తే అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, బండ్లమూడి బాబూరావు, తోట ప్రసాద్, జాగర్లమూడి సుధీర్, పఠాన్ అహమ్మద్‌ఖాన్, ఎద్దు సోంబాబు, నన్నపనేని ప్రభాకరరావు, మాదల వెంకటేశ్వర్లు, ఆకలు సాంబశివరావు, టి.లక్ష్మీనారాయణచౌదరి, అలపర్తి చంద్రమోహన్, షేక్ సిలార్‌బాషా, కత్తుల రవికిరణ్, వేజండ్ల సాంమ్రాజ్యం, మండవ గౌతమ్, గరిగంటి సాయిబాబు, చలమశెట్టి సీతారామయ్య, గణిపిశెట్టి రామకృష్ణ, మొవ్వా వెంకటకృష్ణ, బుడ్డా శివమ్మ, బుడ్డా బీరయ్య, బొప్పన సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## భాజపా ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రంలో పరిశీలన



తాడేపల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు ఈనెల 6నుంచి 14వ తేది వరకు నిర్మాణ్ దివస్ వారోత్సవాల్లో భాగంగా సోమవారం మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని 19,26వార్డులో "అంగన్‌వాడీ కేంద్ర పరిశీలన"లో భాగంగా పాతమంగళగిరి దిగుడుబావి సెంటర్‌లోని కొప ్రావు కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు.నియోజకవర్గ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశంలోని ప్రతి వ్యక్తి పట్ల బాధ్యతతో వ్యవహరిస్తున్నారని అన్నారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో నరేంద్రమోడీ అందిస్తున్న పథకాల మెనూలో కూడా నరేంద్ర మోడీ ఫోటో లేకపోవడం ఎంతో బాధాకరమని అన్నారు.మంగళగిరి బిజెపి సీనియర్ నాయకులు జగ్గారాపు శ్రీనివాసరావు,తుల్లిమిల్లి శ్రీనివాసరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎర్రబాలెంలో 'మా నమ్మకం-నువ్వే జగన్'



మంగళగిరి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : మంగళగిరి-తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలోని ఎర్రబాలెంలో మా నమ్మకం-నువ్వే జగన్ కార్యక్రమం వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి పాల్గొన్నారు.కార్యక్రమంలో ఆప్కో చైర్మన్ చిరంజీవి,పార్టీ నాయకులు కన్వీనర్‌లు గృహ సారథులు ఇంటింటికి తిరుగుతూ జగనన్న ప్రభుత్వంలో జరిగినటువంటి సంక్షేమాని వివరిస్తూ ముందుకు సాగారు. మా నమ్మకం నువ్వే జగన్-పోస్టర్లను ఇంటి యజమానుల యొక్క పర్మిషన్‌తో ప్రతి ఇంటికి ప్రతి ఒక్క ఫోన్‌కి అంటించారు.అనంతరం జగనన్నకు ప్రజల యొక్క మద్దతు తెలపడానికి 82960 82960 కి ఫోన్‌చేసి తమ మద్దతు తెలియజేయమని కోరారు.జగనన్న పాలనలో తమకు సంక్షేమం జరిగితేనే న్యాయం జరిగిందని భావిస్తేనే మీరు జగనన్నకు మద్దతు ఇవ్వండి అని ప్రజలకు వివరించారు.కార్యక్రమంలో వా ్యసం అజయ్‌కుమార్,షేక్ గౌస్,దానబోయిన నాగయ్య,టిమ్ ఆర్కే సభ్యులు,పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## ప్రజలపై విద్యుత్ చార్జీల పెనుభారం

బాపట్ల.ఏప్రిల్10,ప్రభాతవార్త : రాష్ట్రంలో పెంచిన విద్యుత్ చార్జీలను వైసిపి ప్రభుత్వం వెంటనే తగ్గించాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వేగేశన




నరేంద్రవర్మ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్ళ కాలంలోనే టరీఫ్‌ల కుదింపు,స్లాబుల మార్పు,ఫిక్స్‌డ్ చార్జీ,అదనపు డిపాజిట్ల రూపంలో రూ.17096 కోట్ల రూపాయల పెనుభారం మోపిందన్నారు. రాష్ట్ర విభజన తరువాత లోటు విద్యుత్ తో ఉన్న రాష్ట్రాన్ని తన విజన్,పరిపాలన దక్షతతో నారా చంద్రబాబు నాయుడు తన పరిపాలనలో మిగులు విద్యుత్ రాష్ట్రం గా తీర్చిదిద్ది పక్క రాష్ట్రాకు అమ్మే పరిస్దితికి తీసుకువచ్చారన్నారు. ఐదేళ్ళ పాలనలో ఒక్కసారి కూడా విదు ్యత్ చార్జీలు పెంచకుండా అసలు కరెంగు కోతలు లేకుండా సరఫరా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనన్నారు. వైసిపి అదికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచకుండా రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తామని దొంగ హామీల ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చిన మాట తప్పని మడమ తిప్పన నాయకుడు జగన్ అని అన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్ళ అయిన ఇప్పటివరకు ఒక్క మెగా విద్యుత్ సామర్ధ్యం కూడా పెంచలేదన్నారు. పక్క రాష్ట్రల వద్ద నుంచి అధిక ధరలకు కోని అభారాన్ని ప్రజల పై మోపారన్నారు. మోటర్లకు స్మార్ట్ మీటర్లు బిగించాలని 2022లో ఉత్తర్వులు జారీ చేసి రైతుల గొంతు కోయాలని చూసారన్నారు. కాని ప్రతిపక్ష పార్టీగా తెలుగుదేశం పార్టీ చేసిన పోరాటం వలన ఆ ప్రయత్నాన్నివిమరించారన్నారు. ఈ ప్రభుత్వం వెంటనే స్పందించి ఇప్పటివరకు వివిధ రూపాల్లో పెంచిన విద్యుత్ ధరలనుతగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గొలపల శ్రీనివాసరావు, ముక్కాలమ శివ,ఏపూరి భూపతిరావు,తానికొండ దయాబాబు,మానం విజేత,పమిడి భాస్కరరావు,పల్లం సరోజిని,జీవన్,మారీదు వెంకటేశ్వర్లు,నక్కల వెంకటస్వామి, వీరయ్య నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఇంటికీ తెదేపాను చేరువ చేయటమే లక్ష్యం

### - అధికారంలోకి రాగనే జమ్ములపాలెం అభివృద్ధి
### -ప్రజాసేవే ధ్యేయంగా రాజకీయాల్లోకి వచ్చా
### -నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జి 'వేగేశన'




బాపట్ల.ఏప్రిల్10,ప్రభాతవార్త : ప్రజా సేవే లక్ష్యంగా తాను రాజీయాల్లో వచ్చానని తెలుగు ధేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. మండల పరిదిలోని జమ్ముల పాలెం గ్రామంలో మీ మాట -నాబాట కార్యక్రమాన్ని సోమవారం సాయింత్రం నిర్వహించారు.తొలుగ గ్రామంలో వేగేశన నరేంద్రవర్మకు గ్రామసు_లు పూలతో ఘన స్వాగతం పలికారు.గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి అధికార ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీని చేరువ చేయటమే లక్ష్యంగా తాను మీ మాట,నా బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నానన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గడపను అప్యాయంగా పలకరిస్తూ తెలుగుదేశం పార్టీ విధానాలను వివరించి వారికి పార్టీని చేరువ చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్ధేశ్యమన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా రాజీకీయాల్లోకి రావడం జరిగిందన్నారు. నియోజకవర్గ ప్రజలకు అండగా మా వేగేశన ఫౌండేషన్ ద్వారా ఎన్నో సామాజిక సేవ కార ్యక్రమాలు చేపడుతూ అందరికి చేరువయిందన్నారు. సమాజ శ్రేయస్సులో కీలక పాత్ర పోషించే మహిళాలకు ఒక అత్మీయ సోదరుడిగా పసుపు కుంకుమ ఇచ్చి అశీస్సులు కోరుతున్నారు. నన్ను మీ కుటుంబ సభ్యుడిగా భావించి అశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే అందరికి అండగా ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. జమ్ములపాలెం గ్రామాన్ని తెలుగుదేశం పార్టీ ఆడ్డాగా చేసి భారీ మేజార్జీ వచ్చేలా ప్రతి నాయకుడు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. పార్టీ అధికాంరలోకి రాగానే జమ్ములపాలెం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి అండగా నిలుస్తామన్నారు.అనంతరం మహిళకు చీర,నిత్యావసరాల సంచి,కపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ముక్కామల సాంబశివరావు,బండి సుబ్బారావు,కరణం యజే ్శ్వరారవు,జో ్యతి రాజు,పంగులూరి శ్రీనివాసరావు,పల్లం సరోజిని, నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు

బాపట్ల.ఏప్రిల్10,ప్రభాతవార్త : బాపట్ల జిల్లా వ్యాప్తంగా నాల్గవరోజు 103 సెంటర్లలో పరిక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా విద్యాశాఖాధికారి పివిజే రామారావు తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం జిల్లా విద్యాశాఖాధికారి రామారావు మాట్లాడుతూ జిల్లాలో నాల్గవరోజు జిల్లా వ్యాప్తంగా 42 కేంద్రాలను ఫ్లైయింగ్ స్వాడ్లు మరియి పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించటం జరిగిందన్నారు.సోమవారం 17,032 విద్యార్థులకు గానూ 16చ864 విద్యార్థులు హాజరు కావడం జరిగిందన్నారు. 168 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు అయ్యారని ఆయన తెలిపారు.

## 'స్పందన' అర్జీల పరిష్కారంపై నిర్లక్ష్యం తగదు

బాపట్ల.ఏప్రిల్10,ప్రభాతవార్త : స్పందనలో వచ్చిన అర్జీలపై అధికారులు నిర్లక్ష్యం చూపకూడదని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు తెలిపారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశపు మందిరంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జెసి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తున్న స్పందన అర్జీలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను అదేశించారు. స్పందన పోర్టల్‌లో వచ్చిన అర్జీలను గడవులోగా పరిష్కరించేలా అధికారులు పరిష్కరంచేలా అధికారులు పునం పరిశీలన చేసుకోవాలన్నారు. గడువు తీరిన అర్జీలు పెండి ంగ్‌లో ఉంటే అధికారులు ఇబ్బందులు పడతారన్నారు. జగనన్నకు చెబుదాం పోర ్టల్‌లో వచ్చే అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కుదరన్నారు. అనంతరం 294 మంది డిఎం యు వాహదారులకు రాష్ట్రంలో నే తోలిసారిగా గుర్తింపు కార్డులనుఅయన అందించారు. ఈకార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.లక్ష్మిశివజ్యోతి,,సిపివో జి.భరత్,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## 'ప్రభుత్వంపై చేసే విమర్శలను ప్రభుత్వ వ్యతిరేకంగా పరిగణించడం తగదు'

గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : ప్రభుత్వాలు చేసే నిర్ణయాలు,తీసుకునే విధానాలపై విమర్శలు సహజమని,ప్రభుత్వంపై వచ్చే విమర్శలను ప్రభుత్వ వ్యతిరేకంగా పరిగణించి ఆ మీడియా,ఎలక్ట్రానిక్ మీడియాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం సరికాదని అవగాహన సంస్థ సభ్యులువిజ్ఞప్తి చేశారు. ఇటీవల మలయాళం మనోరమా పత్రికకు చెందిన మీడియా వన్ ఛానల్‌ను నిషేదించడాన్ని సవాలు చేస్తూ ఆ సంస్థ యాజమాన్యం సుప్రీంకోర్టులో వ్యాజ్యం వేయగా నిషేదాని ్న ఎత్తివేస్తూ సర్వోన్నత న్యాయస్థానం ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసిందని,ప్రజాస్వామ్య మూలస్థంబాల్లో ఒకటైన పత్రికా వ్యవస ్థను నిషేధించడం సరికాదని స్పష్టంచేసిందనిపజల హక్కుల విషయంలో సుప్రీంకోర్టు చాలా స్పష్టంగా సూటిగా తమ అభిప్రాయాలను తెలియజేయటాన్ని అవగాహన సంస్థ స్వాగతిస్తుందన్నారు.

## 'అర్జీదారుల పట్ల సహృదయ భావంతో వ్యవహరించాలి'

బాపట్ల.ఏప్రిల్10,ప్రభాతవార్త : పిర్యాదు దారుల పట్ల సహృదయ భావంతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అధికారులను అదేశించారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ నిర్ధేశించిన గడువులోపు సమస్యలను చట్ట పరిదిలో పరిష్కరించాలన్నారు. ప్రతి అర్జీదారునితో ఎస్పీ స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగితెలుసుకున్నారు. ప్రజలు ఎంతో భాదతో వారి సమస్యల పరిష్కారం కోసం పోలీస్ కార్యాలయాలకు వస్తుంటారన్నారు. స్పందన కార్యక్రమంలో కుటుంబ కలహాలు,అర్థిక లావాదేవిలు,భూ వివాధాలు ఇతర సమస్యల గురించి 29 మంది పిర్యాదుదారులు తమ సమస్యలను స్వయంగా విన్నవించుకున్నారు. ఈస్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్,స ్పందన సెల్ ఇన్ ్సపెక్టర్ పి.మాలకొండయ్య,తదితరులు పాల్గొన్నారు.



## మురుగుకాల్వను తలపించేలా గుంటూరు ఛానల్

తాడేపల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : తాగునీరు,సాగునీరు అందించే గుంటూరు ఛానల్ మురుగు కాల్వగా మారిపోయిన పరిస్థితి నెలకొంది.ప్రకాశం బ్యారేజీ నుండి మూడు నియోజకవర్గాలకు విస్తరించిన ఈ కాల్వలో తూటి కాడ భారీగా పేరుకుపోయి నీటి పారుదలకు ఇబ్బందిగా మారిందని జనసేన నాయకులు కంకణాల శంకర్రావు ఆందోళన వ్యక్తంచేశారు.పొలాలకు వెళ్ళే రైతులు ఛానల్లో నీటిని తాగేందుకు కూడా వీల్లేకుండా తీవ్ర దుర్గంధం వెదజల్లుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. చినకాకాని, కాజా,నంబూరు,పెదకాకాని తదితర గ్రామాలతోపాటు గుంటూరు నగరానికి కూడా ఈ నీటిని తాగునీటిగా వినియోగిస్తున్నారని తెలిపారు.తాడేపల్లి మంగళగిరి వద్ద మురుగునీరు గుంటూరు చానల్లో కలవడం వల్ల ఈ నీరు కలుషితమవుతున్నాయని చెప్పారు.అధికారులు స్పందించి దాదాపు 42కిలోమీటర్లు దూరం ఉన్న ఈ గుంటూరు చానల్‌లో మురుగునీరు కలవకుండా తగు చర్యలు చేపట్టాలని,పేరుకుపోయిన తూటి కాడ తొలగించాలని కంకణాల శంకర్ డిమాండ్ చేశారు.అధికారులు స్పందించని పక్షంలో గుంటూరు చానల్ వద్ద రైతులతో కలిసి ఆందోళన నిర్వహిస్తామని కంకణాల శంకర్ హెచ్చరించారు.



## జనసేన ఆధ్వర్యంలో గాజుల్లంకలో చలివేంద్రం

కొల్లూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్తః మండలంలోని గాజుల్లంక గ్రామంలో ప్రజల దాహార్తిని తీర్చటానికి జనసేన ఆధ్వర్యంలో చలివేంద్రంను సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు బొందలపాటి చలమయ్య, కార్యదర్శులు బావిరెడ్డి హనుమంతరావు, సమ్మెట దుర్గాప్రసాద్, ఈమని పవన్, రావూరి పాండురంగారావు, పెసర్లంక గ్రామసర్పంచ్ వెలివల రత్తయ్య, ఎంపిటిసి నాయకులు, జనసైనికులు, వీర మహిళలు , గ్రామపెద్దలు పాల్గొన్నారు.



## అమరవీరులకు ఘననివాళి



కొల్లూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్తః మండలంలోని గాజుల్లంక గ్రామంలో స్వాతంత్ర్యోద్యమ కాలంలో కా ంగ్రెస్ గూండాలచేతుల్లో తూటాలకు బలైన అమరవీరులు బావిరెడ్డి వెంకటేశ్వర్లు, మత్తె సుబ్బారావుల స్థూపంవద్ద సిపిఎం, సిపిఐ నాయకులు సోమవారం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మాజీఎంపిపి అమృతలూరి కృపానందం స్థూపానికి జెండా ఆవిష్కరించారు. సిపిఐ నాయకులు బావిరెడ్డి ప్రభాకరరావు స్థూపానికి పూలమాలలువేశారు. అనంతరం సిపిఎం బాపట్ల జిల్లా కమిటీ సభ్యుడు టి కృష్ణమోహన్ మాట్లాడుతూ భూమిలేని నిరుపేదలకు భూమి పంచాలని, కూలీ పెంచాలని పోరాటాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షుడు వేములపల్లి వెంకటరామయ్య, సిపిఎం కొల్లూరు మండల నాయకులు బొనిగల సుబ్బారావు, నాగేశ ్వరరావు, బుల్లెబ్బాయి, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## 'చిట్యాల తండా తెలుగుదేశానికి అడ్డా'

బెల్లంకొండ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : చిట్యాల తండా తెలుగుదేశానికి అడ్డా అని బీసి సెల్ కార్యవర్గ సభ్యులు మువ్వ కొండా యాదవ్ అన్నారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2024 అసెంబ్లీ ఎన్నికల్లో తమ గ్రామం నుండి అత్యధిక మెజార్టీని తెలుగుదేశానికి తీసుకువస్తామన్నారు. అధికారపార్టీని ధైర్యంగా ఎదుర్కొంటున్నామని తెలిపారు. గ్రామ అభివృద్ధిని మర్చిపోయి వ్యక్తిగత అభివృద్ధిని ఆ పార్టీ నాయకులు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు ఇటువంటి వారికి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని మువ్వ కొండా యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.శివ నరసింహారావు, మొగిలి చిన్న నరసింహారావు, హనుమంతరావు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీలను తగ్గించాలి: ధర్నాలో 'కొమ్మాలపాటి' డిమాండ్

పెదకూరపాడు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : సంక్షేమం పేరుతో బటన్ నొక్కి ప్రజల నడ్డి విరిచేందుకు విద్యుత్ ఛార్జీల పెంపు సమంజసం కాదని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. నియోజకవర్గ టిడిపి నాయకులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ కరెంట్ ఛార్జీలను చూసి ప్రజలకు షాక్ కొడుతుందన్నారు. సంక్షేమం పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. అన్నింటికి ధరలు పెంచి ప్రజలకు బాదుడు మొదలు పెట్టారని పేర్కొన్నారు. ప్రజలు ప్రతి విషయాన్ని గమనిస్తూనే ఉన్నారన్నారు. ఖచ్చితంగా తగిన విధంగా బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి తెదేపా ఆర్థికసాయం

రాజుపాలెం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త : రాజుపాలెంలో విలేకరిగా పని చేసి అనారోగ్యంతో మృతిచెందిన మల్లికార్జునరావు కుటుంబసభ్యులను తెలుగుదేశంపార్టీ నాయకులు మన్నెం శివనాగమల్లేశ్వరరావు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.10 వేలను బాధిత కటుంబానికి అందించినట్లు తెలిపారు. ఆ కుటుంబానికి ఎల్లప్పుడు అండగా నిలుస్తామన్నారు. విలేకరిగా ఆయన అందించిన సేవలను ఎప్పుడు మర్చిపోమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వడ్డెంపూడి పవన్‌కుమార్, చినబోయిన రాఘవయాదవ్, జంగం రాజా, సకినాల వలిరాజు, చొక్కా శ్రీను, బ్రహ్మయ్య, హరిబాబు తదితరులు పాల్గొన్నారు. ల

## 'సాగునీరు ఆగిపోతే రైతులకు ఇబ్బందులు'

పెదకూరపాడు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : సాగునీరు ఆగిపోతే రైతులకు ఇబ్బందులు అని జనసేవ సమితి అధ్యక్షులు ఆర్కే యాదవ్ అన్నారు. సోమవారం పంట పొలాలను పరిశీలించి ఆయన మాట్లాడారు. వాతావరణ పరిస్థితుల అనుకూలంతో మిరప తోటలు ఏపుగా పెరిగి 5 నుంచి 10 క్వింటాళ్ళ వరకు దిగుబడి పెరుగుతుందన్నారు. ఈ సమయంలో నీరు అందకపోతే ఇబ్బందులు పడతారని తెలిపారు. రైతులకు దిగుబడి తగ్గే అవకాశం ఉంటుందన్నారు. పలు మిరప తోటలను మండలంలో పరిశీలించామని ఆర్కే యాదవ్ తెలియజేశారు. చివరి భూమి వరకు నీరు అందేలా చూడాలని జనసేవ సమితి నాయకులు కోరారు.

## 'సాగునీరు అందించాలి'

రాజుపాలెం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త : మండలంలోని పొలాలకు సాగునీరు అందించాలని టిడిపి నాయకులు కోరారు. సోమవారం మండల తెలుగుదేశంపార్టీ నాయకులు, రైతుల ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో వరి, మొక్కజొన్న పంటలు గింజ దశలో ఉన్నాయన్నారు. మరికొంత కాలం కాలువల ద్వారా నీరు అందించాలన్నారు. లేకుంటే పంటలు ఎండిపోయే పరిస్థితి వస్తుందన్నారు. సాగునీటి అధికారులు సమస్యను పరిష్కరించాలని ఈ సందర్భంగా వినతిపత్రంలో కోరారు.

## 'పౌష్టికాహారంతో తల్లిబిడ్డ క్షేమం'

పెదకూరపాడు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : పౌష్టికాహారంతో తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ మాధవీలత అన్నారు. సోమవారం గర్భిణీలకు మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోడిగుడ్లు, అరటిపండ్లు, రాగిజావ అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధవీలత మాట్లాడుతూ గర్భిణీలు బలమైన ఆహారం తీసుకోవాలన్నారు. ఆరోగ్యపరంగా పూర్తిగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాగులూరి ఫౌండేషన్ ప్రతినిధి కిరణ్ పాల్గొన్నారు.

## 19న సిఎస్ కొండవీడు పర్యటన



యడ్లపాడు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : ఈ నెల 19వ తేదిన చరిత్ర కలిగిన కొండవీడు కోటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండవీడు కోటను సందర్శిస్తారని కొండవీడు కోట అభివృద్ధి కమిటీ కన్వీనర్ కల్లి శివారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అయన తెలుపుతూ సోమవారం ఉదయం ముఖ్యమంత్రి తాడేపల్లిలో అంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్ రెడ్డిని కలిసి కొండవీడు కోటలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించి కొండవీడు యొక్క ప్రాధాన్యతను తెలియజేసి కొండవీడు కోటను సందర్శించమని అహ్వానించడం జరిగిందన్నారు. ప్రధాన కార్యదర్శి కొండవీడు కోట మ్యాపును చూపించి వివరించి వారికి అందించడం జరిగిందన్నారు. ప్రస్తుతం కోటలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్ని అడిగి తెలుసుకున్నారని, అదేవిధంగా కొండవీడు కోటలో ఉన్న ప్రాచీన కట్టడాలను కూడా అమ్యాపులో తిలకించడం జరిగిందని, ఈ నెల 19వ తేదిన ఉదయం ఎనిమిది గంటలకు సందర్శిస్తామని తెలిపారన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శితోపాటు అంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ ముఖ్య సంరక్షణ అధికారి వై మధుసూదన్ రెడ్డి కూడా రానున్నారని తెలిపారు. ఇద్దరూ ఉన్నతాధికారులు కొండవీడు కోట అభివృద్ధి పనులను సమీక్షించిన పిమ్మట కొండవీటి రెడ్డి రాజు పెద్ద కోమటి వేమారెడ్డి వ్రాసిన సప్తశతి సారము(వా ్యఖ్య), అమరుకావ్య(వ్యాఖ్య), అనే రెండు సంస్కృత గ్రంధాలను సప్తశతి సారము గ్రంధాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి, అమరు కావ్యం గ్రంధాన్ని వై మధుసూదన్ రెడ్డి అవిష్కరిస్తారని తెలిపారు.

## తాడికొండ మండలంలో 'మా నమ్మకం నువ్వే జగన్'



తెనాలి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : మండలంలోని లాం గ్రామం నందు ఎస్సీ కాలనీలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ క్రిస్టినా మాట్లాడుతూ మాటమీద నిలబడే వ్యక్తిగా జగనన్న మ్యానిపెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రజల మెప్పు పొందుతున్నారని అన్నారు. అదే విధంగా ఇచ్చిన హామీలు అమలు విషయంలో ప్రజలను అడిగి తెలుసుకునే ప్రయత్నం చేశారు. గడప గడపకు తిరిగి ప్రతి కుటుంబంలో అందుతున్న పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మా నమ్మకం నువ్వే జగన్ గోడ పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎంస్ డైరెక్టర్ దాసరి రాజు, జెసిఎస్ మండల కన్వీనర్ టి.శ్రీనివాసరెడ్డి, సచివాలయం కన్వీనర్లు ఇమ్మానియేలు, నూర్‌జహాన్, వైఎస్ఆర్‌సిపి తాడికొండ నియోజకవర్గ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 'విద్యుత్ చార్జీలతో ప్రజల నడ్డి విరుస్తున్న సిఎం జగన్‌ను నిన్ను ఎలా నమ్మాలి'

తెనాలి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : నాడు చంద్రబాబు పాలనలో తరుగు విద్యుత్ నుండి మెరుగు విద్యుత్ దిశగా అడుగులు వేయడమే కాకుండా నాటి ఐదేళ్ళ పాలనలో విద్యుత్ చార్జీలు పెంచిందే



లేదని జగన్ అధికారంలోకి వచ్చాక ఏడు సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని, మరలా 8వ విడత బాదుడుకు సిద్ధమవుతున్న జగన్‌రెడ్డి నిన్ను నమ్మేదేలా అంటూ తెలుగుదేశం పార్టీ తెనాలి నియోజకవర్గ ఆధ్వర్యంలో పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా స్థానిక విద్యుత్ డిఇ కార్యాలయం ఎదుట టిడిపి శ్రేణులు ఆందోళన చేపట్టారు. టిడిపి అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు నిరసన కార్యక్రమంలో పాల్గొని పాలకుల తీరును ఎండగట్టారు. అనంతరం విద్యుత్‌శాఖ అధికారులకు పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఒకసారి అవకాశం ఇస్తే రాజన్న రాజ్యం తెస్తానని ముఖ్యమంత్రి జగన్ సైకో పాలన తెచ్చారని గత నాలుగు సంవత్సరాల కాలంలో ఏడు సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన ఘనత జగన్ రెడ్డికే దక్కుతుందన్నారు. మాట తప్పం, మిడమ తిప్పం అని మాటలకే పరిమితమై ప్రతి విషయంలోను ప్రజలపై బాదుడు కార్యక్రమాన్ని మోతమోగిస్తున్నారన్నారు. సర్‌చార్జీ, ట్రూఅఫ్ చార్జీల పేరుతో పేదలపై పెనుభారం మోపడం రాష్ట్ర ప్రజల దురదృష్టమన్నారు. ఈ రాష్ట్రం బాగుపడాలంటే సైకో పోవాలి చంద్రబాబు రావాలి అని నినాదాలు చేశారు. నిత్యావసర వస్తువులు, విద్యుత్ చార్జీలు, అలివి కాకుండా పెరిగిపోతున్నా ఏదో ప్రజలను ఉద్ధరిస్తున్నట్లుగా నమ్మకం జగన్ అంటూ జనంలోకి వెళ్ళడం హాస్యస్పదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, రాష్ట్ర మైనార్టీ నాయకులు ఖుద్దూస్, మహిళా నాయకులు అన్నాబత్తుని జయలక్ష్మి, ఎల్.రమ్య, ఈదర పూర్ణచంద్, అన్నం పిన్నారావు, రావి చిన్ని, జొన్నాదుల మహేష్, నలుకుర్తి రమేష్, పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఆశ్రయం పొందుతున్న బాలుడు

తెనాలి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :మండలంలోని పెదరావూరు గ్రామం ఎస్సీ కాలనీలో షుమారు 16సంవత్సరాల వయస్సు గల మాటలు రాని, మతిస్థిమితం లేని బాలుడు కనిపించడంతో గ్రామస్తులు రూరల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. సోమవారం ఆ బాలుడిని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. బాలుడిని విచారించిన పోలీసులకు ఎటువంటి సమాచారం లభించలేదు. మూగ, చెమిటి లక్షణాలతో మతిస్థిమితం లేకుండా ఉన్న బాలుడిని విచారించే ప్రయత్నం చేసినా ఎటువంటి సమాచారం లభించలేదని పోలీసులు మీడియాకు తెలిపారు. మీడియా ద్వారా సదరు బాలుడి ఆచూకి వివరాలను పోలీసులు వివరించారు. బ్లూకర్ నెక్ టీషర్టు, షార్టు ధరించి ఉన్నాడని 5అడుగుల ఎత్తు ఉన్న ఈ బాలుడు రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఉన్నట్లుగా బాలుడికి సంబంధించిన తల్లిదండ్రులకు ఈ విషయం తెలిసేలాగా మీడియా సహకరించాలని పోలీసులు కోరారు.

## 'కోడూరు'కు ఎన్టీఆర్ పురస్కారం

తెనాలి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : శకపురుషుడు శత జయంతి మహోత్సవాల్లో భాగంగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పెమ్మసాని థియేటర్ వేదికగా సంవత్సర కాలం పాటు ఎన్టీఆర్ నటించిన ఉచిత చిత్రాల ప్రదర్శనలో సోమవారం బంగారుమనిషి చిత్రాన్ని ప్రదర్శించారు. శత జయంతి సత్కారాల పండుగలో భాగంగా ప్రముఖ క్లారినెట్ విధ్వాంసులు కోడూరు శ్రీనివాస్‌ను ఎన్టీఆర్ పురస్కారంతో థియేటర్ కమిటీ ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు సత్కరించారు. జగ్గడిగుంటపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు లక్ష్మీనారాయణ, కర్నాటి లక్ష్మయ్య, భీమనపల్లి సత్యం, సాంబయ్య, గోపి, కాటం రవికుమార్, ఉమ్మలనేని ధర్మరావు సత్కార కార్యక్రమం నిర్వహించగా కార్యక్రమంలో పెమ్మసాని పోతురాజు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, సోమవరపు సాంబశివరావు, ఈదర శ్రీనివాసరావు, దేవరపల్లి భవాని, ఎన్టీఆర్ జగన్, ఎం.రాఘవరావు, గుమ్మడి ప్రసాద్, నల్లూరి శ్రీనివాస్, ముళ్ళపూడి వెంకట్, పినపాటి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జీతాలు మంజూరయ్యేలా కృషి చేస్తా: ఎమ్మెల్యే పీఆర్కే



రెంటచింతల, ఏప్రిల్ 10 ప్రభాతవార్తః నియోజకవర్గంలోని రెంటచింతల, కారంపూడి, దుర్గి, మాచర్ల మండలాల్లోని కేజీబీవీల్లో పనిచేసే సిబ్బంది సోమవారం మండల కేంద్రమైన రెంటచింతల మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని కలిశారు. తమకు రెండు నెలలుగా జీతాలు అందడం లేదని ఎమ్మెల్యే పీఆర్కే దృష్టికి తెచ్చారు. సమస్యను విద్యా శాఖా మంత్రి బొత్స దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే జీతాలు మంజూరయ్యేలా కృషి చేస్తానని చెప్పారు. ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ రానున్న విద్యా సంవత్సరంలో కేజీబీవీల్లో సీబీఎస్‌ఈ సిలబస్ ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో 352 కేజీబీవీలుండగా, జిల్లాలో 24 దాకా ఉన్నాయని చెప్పారు. కేజీబీవీల్లో 6 నుంచి ఇంటర్ వరకు చేరగోరు విద్యార్థులు ఈనెల 20వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్నారు. మండలంలోని మిట్టగుడిపాడులో రూ. 1.6 కోట్ల చేపట్టి జూనియర్ కళాశాల నిర్మాణం పూర్తయిందని, త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. ఎమ్మెల్యే పీఆర్కే వెంట వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోర్తాల ఉమ, గొట్టం భాస్కరరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఇచ్చిన హామీలు అమలు చేసిన సిఎం జగన్: కత్తెర సురేష్



తెనాలి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పాదయాత్ర సందర్భంగా నాడు ప్రజలకు ఇచ్చిన హామీలు చిత్తశుద్ధితో 98శాతం వరకు అమలు చేశారని వైసిపి తాడికొండ నియోజకవర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. ఫణిదం గ్రామంలో సోమవారం గడప గడప కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా బిసీ, ఎస్సీ కాలనీల్లో పర్యటించారు. గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల గురించి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన అందరికి అందుతున్నాయా లేదా అని ఆరాతీశారు. వైసిపి ప్రభుత్వం హామీలకు కట్టుబడి ఉందన్నారు. నేటికి 65శాతం ఓటింగ్ వైసిపి పార్టీకి ఉందని స్పష్టం చేశారు. టిడిపి నాయకులు రకరకాల వేషాలతో వస్తున్నారని వారి మాటలు నమ్మవద్దని హితవు పలికారు. ప్రభుత్వ పథకాలతో పల్లె సీమల్లో ఆనందం కనబడుతుందన్నారు. మహిళలకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ 50శాతం పదవులు వారికి కేటాయించారని అన్నారు. జగనన్న ఇళ్ళు నిర్మాణాలపై ఆరా తీశారు. తహశీల్దార్ గడప గడపకు కార్యక్రమానికి హాజరు కాకపోవడం కారణం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బిక్కు మహేష్‌బాబు, మండల కన్వీనర్ కాల్వ శ్రీనివాసరెడ్డి, వైసిపి నాయకులు తాళ్ళ శివనాగరాజు యాదవ్, కె.రామచంద్రరావు, వెంకటేశ్వరరెడ్డి, భీమవరపు బ్రహ్మారెడ్డి, చంద్రయ్య, కన్వీనర్లు రాయపూడి ఇమ్మానియేలు, కొండా శ్రీనివాసరెడ్డి, షేక్ నూర్‌జహాన్, డిసిఎంస్ డైరెక్టర్ దాసరి రాజు, మైనార్టీ నాయకులు మీర్‌జావలి, షేక్ సాధిక్, భావన్, సచివాలయ సిబ్బంది, గృహసారథులు, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీ లేఅవుట్లను పరిశీలించిన ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : మండల పరిధిలోని పెదరావూరు, పెదరావూరు=2, నేలపాడు, బుర్రిపాలెం జగనన్న కాలనీ లే ఔట్లను సోమవారం ఎమ్మెల్యే శివకుమార్ అధికారులతో కలసి



పరిశీలించారు. ఆయా లే ఔట్లకు ప్రధాన ధ్వానం నిర్మాణానికి అనువైన స్థలం ఎంపికలో అధికారులతో సమీక్షించారు. జగనన్న కాలనీలు నిర్మాణ పనులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కాలనీకి లే ఔట్ ప్రధాన ధ్వారం ఏర్పాటు విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో సమీక్షించారు. ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో జగనన్న కాలనీల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తుందని అనుకున్న లక్ష్యం మేరకు గృహాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించే దిశగా తగు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు, మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఉన్నారు.

## సామాన్యుల సమస్యలే కథాంశాలుగా రచనలు చేయాలి

తెనాలి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : నేటికాలన పరిస్థితులకు అనుగుణంగా సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను సమస్యలను ఇతి వృత్తాలుగా చేసుకుని ఔతాహిక రచయితలు,



కళాకారులు సరికొంత పంథాలో రచనలు చేసి ప్రజలను చైతన్య పరచాలని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి రాష్ట్ర గౌరవాధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు రచయితలకు పిలుపునిచ్చారు. స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని పట్టణ రంగస్థల కళాకారుల సంఘ భవనంలో అభ్యుదయ రచయితల సంఘం, ప్రజానాట్య మండలి సంయుక్త నిర్వహణలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న వర్కు షాపును సోమవారం ప్రజానాట్య మండలి రాష్ట్ర నాయకులు చంద్రనాయక్ అధ్యక్షతన ప్రారంభించారు. గుంటూరు జిల్లా సిపిఐ కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరి శివప్రసాద్, ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నం పెంచలయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామకృష్ణ, చెరుకుమల్లి సింగారావు తదితరులు పాల్గొన్న ప్రారంభ సభలో నల్లూరి మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో అనేక క్లిష్ట సమస్యలను ఎదుర్కొంటుందని, ప్రజల్ని చైతన్య వంతుల్ని చేయడానికి కళారంగాన్ని సాధనంగా చేసుకుని పాలకుల మోసపూరిత వివరాలను ప్రజలకు వివరించాలని రచయితలకు, కళాకారలుకు పిలుపునిచ్చారు. జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో పాలకులు ఏ ఒక్క ప్రభుత్వ రంగ పరిశ్రమను స్థాపించకపోగా, ప్రజలు కష్టపడి నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను ఆదానీ, అంబానీలకు పాలకులు అమ్ముకుంటున్నారని ఈ అంశాన్ని ప్రజల్లోకి కళారూపాల ద్వారా తీసుకువెళ్ళాలన్నారు. నరహంక రక్షాస పాలన అవకాశ వాద విధానాలను ఎండగట్టడానికి కళారూపాలు తోడ్పడాలని తెలియపరిచారు. ఈనెల 14నుండి 30వ తేది వరకు రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ, సిపిఎం పార్టీల కేంద్రంలోని నరేంద్రమోదీ విధానాలను ఎండగడుతూ ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాల్లో రచయితలు, కళాకారులు పాల్గొనాలని పలుపునిచ్చారు. వల్లూరి శివప్రసాద్ మాట్లాడుతూ కొన్ని అంశాలకు పరిమితం కాకుండా విశాలమైన ప్రజా సమస్యలను దృష్టిలో పెట్టుకుని రచయితలు స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టా జాతీయ కార్యదర్శి గణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్.రామకృష్ణ, జిల్లా ప్రజానాట్య మండలి అధ్యక్ష, కార్యదర్శులు బొల్లిముంత కృష్ణ, ఆరేటి రామారావు, సిపిఐ పట్టణ కార్యదర్శి మద్దినేని కిరణ్‌బాబు, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పాశం వెంకటేష్, తెనాలి నాయకులు పోలా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో పెట్రోల్ బంకు ఏర్పాటు హర్షణీయం



కొల్లిపర,ఏప్రిల్ 10 ప్రభాతవార్త: మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా పెట్రోల్ బంకును నిర్మించటం హర్షనీయం ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని హనుమాన్‌పాలెంలో ఏర్పాటు చేసిన భారత్ పెట్రోల్ బంకును ఎంపిపి భీమవరపు పద్మావతి,సర్పంచ్ అరుణాబాయ్‌తో కలసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా అన్నాబత్తుని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మేకతోటి దయాసాగర్,మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'డ్వాక్రా మహిళలు జగనన్న కాలనీలో గృహాలు నిర్మించుకుంటే స్త్రీనిధి నుంచి రుణాలు'



కొల్లిపర,ఏప్రిల్ 10 ప్రభాతవార్త: డ్వాక్రా మహిళలు జగనన్నకాలనీలో గృహాలు నిర్మించుకుంటే స్త్రీనిధి నుంచి రుణాలు ఇప్పించనున్నట్లు హౌసింగ్ ఏఈ సుబ్బారావు అన్నారు.సోమవారం మండల కేంద్రం కొల్లిపరలో హౌసింగ్ అధికారులు ఇళ్ళస్థలాలు పొందిన లబ్ధిదారుల గృహాలకు వెళ్ళి గృహ నిర్మాణాలపై అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ జగనన్నకాలనీలో ప్రభుత్వం అనేక మౌళిక వసతులు కల్పిస్తుందన్నారు.ఎంపిడిఓ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి ఒక్క లబ్ధిదారుడు తప్పనిసరిగా గృహాలను నిర్మించుకోవాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి సమతావాణి,విఆర్‌ఓలు,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కొల్లిపరలో 'జననన్నే మా భవిష్యత్తు'



కొల్లిపర,ఏప్రిల్ 10 ప్రభాతవార్త: జననన్నే మా భవిష్యత్తు..మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమాన్ని మండల కేంద్రం కొల్లిపరలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులతో కలసి ఎంపిపి పద్మావతి ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పాలనపై ప్రజలకు వివరించి వారి అభిప్రాయాలను నమోదు చేసి స్మార్ట్‌పోన్‌లో యాప్ అఫ్‌లోడ్ చేసి ఇంటికి సిక్కర్ అంటించారు.కార్యక్రమంలో వార్డు సచివాలయం కన్వినర్లు,గృహ సారథులు పలువురు ప్రజా ప్రతినిధులు,వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అడిగొప్పల సర్పంచ్‌గా వెంకటేశ్వర్లు



దుర్గి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : అడిగొప్పల సర్పంచ్‌గా నలబోతుల వెంకటేశ్వర్లు(చిన్నబ్బాయి) పదవీ బాధ్యతలు చేపట్టారు.ఎన్నికల సమయంలో కుదుర్చు కున్న ఒప్పందం మేరకు వెంకటేశ్వర్లచే పంచాయితీ కార్యదర్శి హాఫీజుద్దీన్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి పౌరసరఫరాల, వినియోగదారుల వ్యవహా రాలశాఖ, పల్నాడు జిల్లా ఇన్‌చార్జి మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, మాచర్ల శాసనసభ్యులు, ప్రభుత్వవిప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి ఛైర్మన్, పల్నాడు జిల్లా వైసిపి అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గ్రామానికి వచ్చిన అతిథులను భారీ ఊరేగింపుతో సభావేదిక వద్దకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలాభివృద్ధిలో సర్పంచుల పాత్ర ఎంతో ముఖ్యమైందన్నారు. తమ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అర్హులైన బడుగు, బలహీన వర్గాలకు అందిస్తుందన్నారు. రానున్న కాలంలో కూడా పథకాలు అందాలంటే తిరిగి వైయస్ఆర్‌సిపి పార్టీనే ఆదరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ఏచూరి సునీతాసాయిశంకర్, ఎంపిటిసి చల్లా శ్రీనివాసరావు, జెడ్పిటిసి శెట్టిపల్లి యలమంద, మార్కెట్‌యార్డు ఛైర్మన్ వెలిదండి గోపాల్, ఉన్నం వెంకటేశ్వర్లు, నాళి రామయ ్య, హుస్సే న్, కోమటినాయక్, వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మదమంచిపాటి వీరాంజనేయస్వామి తిరునాళ్ల

వినుకొండ,ఏప్రిల్10,ప్రభాతవార్త: మండలంలో మదమంచిపాటి వీరాంజనేయస్వామి తిరునాళ్ళ ఘనంగా జరిగింది. తిరునాళ్ళ సందర్భంగా భక్తులు ఉదయం నుంచి ఆలయానికి పెద్ద ఎత్తున చేరుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, మాజీ









శాసనసభ్యులు మక్కెన మల్లిఖార్జునరావులు తదితర రాజకీయ నాయకులు, వ్యాపార వేత్తలు విద్యావేత్తలు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక ప ూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సు లు ప్రతి ఒక్కరికీపై ఉండాలని కోరుకున్నారు. తిరునాళ్ల సందర్భంగా 8 భారీ విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేసి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. భక్తుల సౌకర్యార్థం శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచినీరు, పులిహోర కేంద్రాలు ఏరా ్పటు చేశారు. అలాగే జంగాలపల్లి గ్రామానికి చెందిన హనుమాన్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా హిమాలయ గురూజీ పాల్గొని ప్రారంభించారు.

## మాజీ మంత్రి 'కన్నా' ఆధ్వర్యంలో ఆత్మీయ కలయిక

సత్తెనపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : మాజీ ఎమ్మెల్యే, మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సోమవారం ఆత్మీయ కలయిక నిర్వహించారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఎల్లినేడి రామస్వామి గృహంలో ఈ కార్యక్రమం జరిగింది. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను మర్యాదపూర్వకంగా కలుస్తున్నామని తెలిపారు. పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. క్షేత్రస్థాయి నుండి ప్రభుత్వంపై జరిగే పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలని మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు.

## 'అధిక విద్యుత్ ఛార్జీలతో ప్రభుత్వ దోపిడి'

సత్తెనపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : అధిక విద్యుత్ ఛార్జీలతో ప్రభుత్వం దోపిడి చేస్తుందని వై.వి.ఆంజనేయులు విమర్శించారు. ముప్పాళ్ళ విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద టిడిపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వై.వి.ఆంజనేయులు మాట్లాడుతూ ముప్పాళ్ళ మండల కేంద్రం 32 కె.వి.విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. నాలుగేళ్ళలో ఏడు సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారన్నారు. సిఎం జగన్ విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేశారని తెలిపారు. వ్యవసాయ మీటర్లకు స్మార్ట్ మీటర్ల పేరుతో దోచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు, లోకేష్, అచ్చెనాయుడు, వై.వి.ఆంజనేయులు నాయకత్వం వర్ధిల్లాలని కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తుల నాగేశ్వరరావు, దేవేంద్రరావు, నాగేశ్వరరావు, యల్లమంద, చంద్రశేఖర్, ప్రతాప్, శ్రీనివాసరెడ్డి, అబ్దుల్ మజీద్, శిలారుద్దీన్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లిలో విరబూసిన బ్రహ్మ కమలం

సత్తెనపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : సత్తెనపల్లి పట్టణంలో అరుదైన పుష్పం విరబూసింది. ఏడాదికి ఒకసారి పూసే బ్రహ్మకమలం విరబూయడంతో ప్రత్యేకంగా స్థానికులు చూసేందుకు వచ్చారు. పట్టణంలోని 24వ వార్డులో ఉంటున్న విశ్రాంత ఉద్యోగి శృంగారం ఇంట్లో కమలం పూసిందన్నారు. హిమాలయాలలో ఉండే బ్రహ్మ కమలం మొక్కను ఇంట్లో నాటడం జరిగిందని వారు తెలియజేశారు.

## 7వ వార్డులో 'మా నమ్మకం నువ్వే జగన్'

సత్తెనపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : పట్టణంలోని 7వ వార్డులో మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌ఛార్జి దేవరశెట్టి రవికుమార్ నాయకత్వం వహించారు. వార్డు వైకాపా నాయకులు కూకుట్ల శ్రీనివాసరావు, కన్వీనర్ దేసు మహేష్, వాలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు. కొత్తమాసు మోహన్‌రావు, కొత్తమాసు గిరి కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్ళి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను వివరించారు.

# సిఎం అభ్యర్థిపై కాంగ్రెస్‌లో అంతర్గత పోరు!



**బెంగళూరు, ఏప్రిల్ 10:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ తేదీ సమీపిస్తున్నకొద్దీ ప్రధాన పార్టీల్లో రాజకీయాలు జోరందుకుంటున్నాయి. ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరన్న అంశంపై ఇప్పటినుంచే కసరత్తులు మొదలయ్యాయి. అధికార బిజెపిలో ఈ పోటీ కొంత చాపకింద నీరులా కొనసాగుతున్నా ప్రతిపక్ష కాంగ్రెస్‌లో మాత్రం వేడందుకుంది. ముఖ్యమంత్రి రేసులో తానునాన్నని మాజీ సిఎం సిద్ధరామయ్య ప్రకటించిన తర్వాత మరిన్నిపేర్లు ఇపుడు తెరపైకి వస్తున్నాయి. ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గేను కర్ణాటక ముఖ్యమంత్రి అభ్యర్థి రేసులోకి తీసుకువస్తున్నారు. పిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్ ఇందుకు సంబంధించిన చేపట్టిన కార్యాచరణ ఇపుడు పార్టీలో తీవ్రచర్చకు తెరలేపింది. కెపిసిసి చీఫ్ డికే సిద్ధరామయ్యను కట్టడిచేసేందుకే ఖర్గేను తెరపైకి తెస్తున్నారన్న వాదన వినిపిస్తోంది. అంతేకాకుండా మొదటిసారి దళిత సిఎంను కర్ణాటకకు నియమించాలన్న లక్ష్యం కూడా ఆయనలో కనిపిస్తుంది. అంతేకాకుండా ఇపుడు ముఖ్యమంత్రి అభ్యర్థిత్వం రేసులో వలసవాది, స్థిరనివాసి వాదాన్ని కూడా తెరపైకి తెచ్చారు. మల్లికార్జున్‌ఖర్గే ముఖ్యమంత్రి అయితే ఆయనతో కలిసి పనిచేసేందుకు ఎంతో ఇష్టపడతామని డీకే ఇటీవల చేసిన వ్యాఖ్యలు సంచలనం కలిగించాయి. దళితనేత వృద్ధనేత అయిన ఆయనకు గతంనుంచి అన్యాయం జరుగుతోందని అయితే పార్టీనిర్ణయానికి కట్టుబడి ఉంటానని ఆయన తెలిపారు. ఎఐసిసి అధ్యక్షుడు, సీనియర్ నాయకుడుగా ఖర్గే ఉన్నారు. ఆయన సిఎంపోస్టును ఎప్పుడూ అడగలేదు. కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నదే ఆయన ఆకాంక్షగా పనిచేసారు. శృంగేరిలో మీడియాతోమాట్లాడిన డికెశివకుమార్ పార్టీనిర్ణయాన్ని శిరసావహిస్తామని, ఖర్గే పార్టీ హైకమాండ్అని తాను పార్టీనిర్ణయానికే వదిలివేస్తున్నట్లు తెలిపారు. డికెశివకుమార్; సిద్ధరామయ్య ఇద్దరూ కూడా ఇపుడు సీఎం రేసులో పోటీపడుతున్నారు. తరచూ ఒకరిపై ఒకరు ఆధిపత్యంకోసం పోటీపడుతున్నారు. ఖర్గేను సిఎం అభ్యర్థిగా ప్రకటిస్తే మీరు పనిచేస్తారా అన్న మీడియా ప్రశ్నపై ఆయన మాట్లాడుతూ ఆయన మానాయకుడు, ఎఐసిసి అధ్యక్షుడు, ఆయనకిందపనిచేసేందుకు తానెప్పుడూ ఇష్టపడతానని అన్నారు. ఆయన రాష్ట్రానికి, కేంద్రపార్టీకి ఒక ఆస్థి వంటివారన్నారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని, ఆయన నాకు 20 ఏళ్ల సీనియర్ అని చెపుతూ ఆయన ఆకాంక్షలకు కట్టుబడి ఉంటానన్నారు. ఖర్గేపరంగాచూస్తేముఖ్యమంత్రిరేసులో మూడు సార్లు భంగపడ్డారు. 1999లో ఎస్ఎం కృష్ణ, 2004లో ఎన్‌ధరమ్‌సింగ్, 2013లో సిద్ధరామయ్యల కారణంగా ఆయనకు సిఎంపదవి దక్కలేదు. అయితే రాష్ట్రారాజకీయాల్లోకి ఖర్గే రావడం అనేది ఉండకపోవచ్చని కొందరు చెపుతున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలపైనే ఖర్గే ఫోకస్ ఉన్నదని అందువల్ల రాష్ట్రరాజకీయాల్లోకి మళ్లీ రాకపోవచ్చనిచెపుతున్నారు. దళితనేత అయిన 80ఏళ్ల ఖర్గే ఒకప్పుడు దళిత సిఎం కావాలన్న నినాదాన్ని కూడా తెచ్చారు. గతంలో జి పరమేశ్వర, కెహెచ్‌మునియప్పలు కూడా సిఎం రేసులోకి వచ్చి భంగపడ్డారు. కర్ణాటకలో ఇప్పటివరకూ దళితులు ఎవ్వరూ సిఎం కాలేదు. కాంగ్రెస్‌లోని ఒక వర్గంనుంచి ఇప్పటికీ ఆ డిమాండ్ ఉంది. ఈపదవికి రేసులో తానుకూడా ఉన్నానని పరమేశ్వర ఇటీవలే చెప్పారు. పరమేశ్వర కాంగ్రెస్‌జెడిఎస్ సంకీర్ణ ప్రభుత్వంలో డిప్యూటి సిఎంగాపనిచేసారు. సుదీర్ఘకాంపాటు కెపిసిసి చీఫ్‌గా పనిచేసారు. మునియప్పకోలార్‌నుంచి ఏడుసార్లుఎంపిగా గెలిచారు. పార్టీలో సీనియర్‌నాయకుడు. 2013:18 కాలంలో సిద్ధరామయ్య సిఎంగాపనిచేసారు. 2006లో జెడిఎస్‌నుంచి బహిష్కరణకు గురయిన సిద్దరామయ్య కాంగ్రెస్‌పార్టీలోచేరి అనంతరం సిఎం అయ్యారు.

## అమెరికాలో ముగ్గురి కాల్చివేత - పోలీసుల కాల్పుల్లో నిందితుడి హతం

**వాషింగ్టన్,ఏప్రిల్ 10:** అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలో ఘోరం జరిగింది. ఓ ఇంట్లో చిన్నారిసహా ముగ్గురిని ఓ దుండగుడు కాల్చి చంపాడు. వారిని కాపాడటానికి వచ్చిన పోలీసులపైనా కాల్పులు జరిపాడు. పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల్లో ఆ దుండగుడు హతమయ్యాడు. ఓర్లాండో నగరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆదివారం రాత్రి 2..25 గంటల సమయంలో ఓ ఇంట్లో గొడవ జరుగుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఆ సమయంలో ఇంట్లో నుంచి కాల్పుల శబ్దం వచ్చింది. ఆ తర్వాత బయటకు వచ్చిన నిందితుడు పోలీసులపైనా కాల్పులు ప్రారంభించాడు. దాంతో, పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల్లో అతడు మరణించాడు. మృతుల వివరాలను పోలీసులు వెల్లడించలేదు. మరోవైపు డెలావర్ రాష్ట్రంలోని క్రిష్టియానా మాల్‌లో ఓ వ్యక్తి జరిపిన కాల్పుల్లో ముగ్గురు గాయపడినట్లు పోలీసులు తెలిపారు. వారిని ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నామని పేర్కొన్నారు. నిందితుడి కోసం గాలిస్తున్నామని తెలిపారు.

## జంషెడ్‌పూర్‌లో రెండు వర్గాల మధ్య ఘర్షణ

### 50మందికిపైగా అరెస్ట్, 144 సెక్షన్ విధింపు

**జంషెడ్‌పూర్,ఏప్రిల్ 10:** జార్ఖండ్‌లోని జంషెడ్‌పూర్‌లో ఇరు వర్గాల మధ్య చెలరేగిన హింసాత్మక ఘటనలకు సంబంధించి 50 మందికిపైగా నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టయినవారిలో రాష్ట్ర బిజెపి నేత అభయ్ సింగ్ కూడా ఉన్నారని ఎస్ఎస్‌పి ప్రభాత్‌కుమార్ తెలిపారు. ఆదివారం జంషెడ్‌పూర్‌లోని శాస్త్రి నగర్‌లో రెండు వర్గాల మధ్య ఘర్షణలు జరిగాయి. ఆరుగురు గాయపడ్డారు. అల్లరి మూకలను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్ప వాయువు ప్రయోగించారు. నగరంలో 144 సెక్షన్ కింద నిషేధాజ్ఞలు విధించారు. జంషెడ్‌పూర్‌లో శనివారం రాత్రి హిందూ మతానికి చెందిన జెండాకు మాంసం ముక్క కట్టి ఉండటం కనిపించింది. దాంతో, ఆ మతానికి చెందినవారు తమకు అవమానం జరిగిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై శాస్త్రినగర్‌లో ఆదివారం సాయంత్రం రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఆందోళనకారులు పరస్పరం రాళ్లు, ఇటుకలు రువ్వుకున్నారు. రెండు దుకాణాలతో పాటు ఓ ఆటోరిక్షాకు నిప్పంటించారు. దాంతో, పోలీసులు బాష్పవాయువు ప్రయోగించి ఆందోళనకారులను అదుపు చేశారు.

## అమృత్‌పాల్ సన్నిహితుడు పపల్‌ప్రీత్‌సింగ్ అరెస్ట్

### పక్కా సమాచారంతో వలవేసి పట్టుకున్న పోలీసులు

**చండీగఢ్, ఏప్రిల్ 10:** ఖలిస్థాన్ సానుభూతిపరుడు అమృత్‌పాల్‌సింగ్ అత్యంత సన్నిహితుడిగా భావిస్తున్న పపల్‌ప్రీత్‌సింగ్‌ను పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. హోషియార్‌పూర్‌లో కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం, పోలీసులు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్‌లో అతడిని అదుపులోకి తీసుకున్నారు. అమృత్‌పాల్‌ను అరెస్ట్ చేయడానికి పంజాబ్ పోలీసులు మార్చి 18న చేపట్టిన ఆపరేషన్ విఫలమైన విషయం తెలిసిందే. ఆరోజు పోలీసుల కళ్లుకప్పి అమృత్‌పాల్ పారిపోయాడు. ఆ సమయంలో అతడి వెంట పపల్‌ప్రీత్ కూడా ఉన్నాడన్నది గమనార్హం. పరారీ తర్వాత పలు సిసిటివి ఫుటేజ్‌ల్లో వీరిద్దరూ కలిసి కనిపించారు. ఇటీవల వీరి ఫోటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ నేపథ్యంలో పపల్‌ప్రీత్ హోషియార్‌పూర్‌లో ఉన్నట్లు సమాచారం అందడంతో పోలీసులు వలవేసి పట్టుకున్నారు. అమృత్‌పాల్‌కు కుడిభుజంగా పపల్‌ప్రీత్‌కు పేరుంది. అమృత్‌పాల్‌ను పోలీసులకు చిక్కకుండా తప్పించడంలో పపల్‌ప్రీత్‌ది కీలక పాత్రగా గుర్తించారు. పపల్‌కు పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్‌ఐతో సన్నిహిత సంబంధాలున్నాయని తెలుస్తోంది. పంజాబ్‌లో ఖలిస్థాన్ ఉద్యమాన్ని విస్తరించాలని ఐఎస్ఐ నుంచి ఎప్పటికపుడు అతడికి ఆదేశాలు అందుతున్నట్లు నిఘావర్గాలు గుర్తించాయి. ఇటీవల అమృత్‌పాల్‌కు సంబంధించిన ఓ వీడియో కూడా బయటకు వచ్చింది. తాను దేశం విడిచి పారిపోలేదని, త్వరలోనే ప్రపంచం ముందుకు మళ్లీ వస్తానని ఆ వీడియోలో అమృత్‌పాల్ పేర్కొన్నాడు. వైశాఖీ పర్వదినం సందర్భంగా పంజాబ్‌లో అల్లర్లు సృష్టించేందుకు అమృత్‌పాల్ వస్తాడనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దాంతో, ఆ రాష్ట్ర పోలీసులు అప్రమత్తమయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు. పోలీసులకు సెలవులు కూడా రద్దు చేశారు.






## 40యేళ్లు పదవులు అనుభవించి నెహ్రూగాంధీ కుటుంబంపై విమర్శలా?

### గులామ్‌నబీ ఆజాద్‌పై జమ్ముకాశ్మీర్‌నేతల ఆగ్రహం

**శ్రీనగర్, ఏప్రిల్ 10:** కాంగ్రెస్‌పార్టీపైనా, రాహుల్‌గాంధీపైని కేంద్ర మాజీ మంత్రి మాజీ కాంగ్రెస్‌నేత గులామ్‌నబీ ఆజాద్‌చేసిన వ్యాఖ్యలపై శ్రీనగర్ కాంగ్రెస్‌నేతలు మండిపడుతున్నారు. నాలుగుదశాబ్దాలపాటు నెహ్రూగాంధీ కుటుంబం బిక్షతో పలు పదవులు, హోదాను అనుభవించిన నాయకుడు ఇపుడు నాలుక తిప్పుకుని మాట్లాడుతున్నాడంటూ ఆగ్రహం వ్యక్తంచేసారు. ఆజాద్ పార్టీపైనా, నెహ్రూగాంధీ కుటుంబంపైనా చేసిన విమర్శలు విద్రోహం కిందకే వస్తాయని ఆయన నెహ్రూగాంధీ కుటుంబ విదేయుడు అనడానికి ఎలాంటి అవకాశం లేదని పేర్కొన్నారు.

# బిల్లుల ఆమోదంపై కేంద్రం, రాష్ట్రపతికి తమిళనాడు అసెంబ్లీ తీర్మానం

- సిఎన్‌రవి వైఖరిపై ఫిర్యాదుల పరంపర
- తీర్మానం వెనువెంటనే ఆన్‌లైన్‌గేమింగ్ నిషేధ బిల్లుకు గవర్నర్ ఆమోదం

**చెన్నై, ఏప్రిల్ 10:** ఆన్‌లైన్ గేమ్‌లక్రమబద్ధీకరణ, ఆన్‌లైన్‌గేమింగ్ వ్యవస్థలపై నిషేధం విధించే బిల్లుకు ఎట్టకేలకు తమిళనాడు గవర్నర్ సిఎన్‌రవి ఆమోదం తెలిపారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ప్రవేశపెట్టిన తీర్మానం వెనువెంటనే గవర్నర్ ఈ బిల్లులకు ఆమోదం తెలిపారు. అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులకు నిర్దిష్ట కాలవ్యవధిలో గవర్నర్లు ఆమోదం తెలిపేవిధంగా చర్యలు తీసుకోవాలనికోరుతూ తమిళనాడు అసెంబ్లీ సోమవారం తీర్మానం ఆమోదించింది. అంతేకాకుండా త తీర్మానాన్ని కేంద్రం, రాష్ట్రపతికి కూడా పంపించాలనినిర్ణయించింది. గవర్నర్ గతనెలలోనే ఈ బిల్లును తిప్పిపంపించారు. 131రోజులపాటు ఈ బిల్లు గవర్నర్ వద్దనే పెండింగ్‌లో ఉందని తమిళనాడు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అసెంబ్లీలో రెండోసారి ఆమోదించి పంపించినా తిప్పిపంపించారని రాష్ట్ర ప్రభుత్వం వాదిస్తోంది. అంతేకాకుండా సివిల్‌సర్వీస్ అభ్యర్థులతో మాట్లాడుతూ ఈ బిల్లులను ఒక స్వచ్ఛమైన విధానంలోనే తిరస్కరించామని, ఈ బిల్లులు డెడ్‌బిల్లులని ఆయన వ్యాఖ్యలు చేయడంపై తమిళనాడు డిఎంకెప్రభుత్వం మండిపడింది. ఆన్‌లైన్ గేమింగ్‌లో సుమారు 41 మంది చనిపోయారు. వీరంతా భారీ మొత్తాలు పోగొట్టుకోవడం వల్లనే ఆత్మహత్యలు పాలయ్యారని అందువల్లన ఈ బిల్లును తక్షణమే నిషేధించాలని కోరుతూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లుకు ఆమోదం లభించింది. ఎఐఎడిఎంకప్రభుత్వం కూడా ఇదేతరహా బిల్లును ఆమోదించింది. ఆన్‌లైన్‌గేమ్‌లను క్రమబద్ధీకరించాలని నిర్ణయించింది. కోర్టు ఉత్తర్వులు ఈ బిల్లును రద్దుచేసాయి. ఆ తర్వాత వచ్చిన డిఎంకెప్రభుత్వం ఈ బిల్లునురూపొందించి ప్రత్యేకించి జస్టిస్ కె చంద్రు అధ్యక్షతన ఉన్న కమిటీ నివేదిక ఆధారంగా కొత్తబిల్లునురూపొందించి అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. ఆ తర్వాత గవర్నర్‌వద్దనే ఈ బిల్లులు ఆగిపోయాయి. రాష్ట్రగవర్నర్ నిరవధికంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచుతూ తమిళనాడుప్రజల సంక్షేమాన్ని విస్మరిస్తున్నారన్నారు. అంతేకాకుండా అసెంబ్లీ గౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలుచేస్తున్నారని, శాసనవ్యవస్థ గొప్పతనాన్ని ఆయన తక్కువచేస్తున్నారని, పార్లమెంటరీ ప్రజాస్వామ్యవ్యవస్థలో శాసనవ్యవస్థకు ఉన్న గొప్పదనం ఆయనకు తెలియందికాదని స్టాలిన్ అన్నారు. ఈ బిల్లుతోపాటే గవర్నర్ వద్ద 20కిపైగా ఇతర బిల్లులు కూడా పెండింగ్‌లోఉన్నాయి. వీటిలోనే యూనివర్సిటీలకు ఛాన్సలర్‌గా ఆయన్ను తొలగించే బిల్లుకూడా ఉంది. గతంలో ఈ వ్యవహారశైలిని ప్రశ్నించిన మీడియాకు గవర్నర్ సమాధానం చెపుతూ రాజ్యాంగం కల్పించిన అధికారాలప్రకారమే కొనసాగుతున్నట్లు వివరణ ఇచ్చారు. బిజెపి అధికారంలో లేని రాష్ట్రాల్లోకూడా ఇదే విధంగా గవర్నర్ వర్సెస్‌ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం అన్నట్లు నడుస్తున్నాయి. వీటిలో ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్, పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీలు కూడా ఇదేవిదమైన సవాళ్లు ఎదుర్కొంటున్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూలదోసేందుకు గవర్నర్లపై ఒత్తిడితెస్తున్నారని, కేంద్రం గవర్నర్లను తమ చెప్పుచేతల్లో ఉంచుకుంటున్నదని మండిపడుతున్నారు. నాగాలాండ్ గవర్నర్‌గా ఉన్న కాలంలో కూడా సిఎన్‌రవి విమర్శలు ఎదుర్కొన్నారు.



## బాలుడితో అనుచిత ప్రవర్తన - దలైలామా క్షమాపణలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** బౌద్ధమత గురువు దలైలామా ఓ బాలుడి పెదాలపై ముద్దు పెట్టడం, తన నాలుకను నోటితో తాకాలని కోరడం తీవ్ర వివాదాస్పదమైంది. ఆయన తీరుపై పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమవడంతో దలైలామా స్పందించారు. ఆ బాలుడికి, అతడి కుటుంబానికి క్షమాపణలు తెలిపారు. ఈ మేరకు తన ట్విట్టర్ ఖాతాలో అధికారిక ప్రకటన విడుదల చేశారు. మిమ్మల్ని హగ్ చేసుకోవాలని ఉంది అని ఓ బాలుడు దలైలామాను కోరారు. ఆ సమయంలో వారి మధ్య జరిగిన సంభాషణకు సంబంధించిన వీడియో క్లిప్ ఒకటి ప్రస్తుతం వైరల్ అవుతోంది. అందులో ఆయన చేసిన వ్యాఖ్యలు ఎవరినైనా తనను కలిసే వ్యక్తులు, ముఖ్యంగా చిన్నారులతో దలైలామా సరదాగా ఉంటారు. కొన్ని సార్లు వారిని ఆటపట్టిస్తుంటారు. బహిరంగ సభల్లో అయినా, కెమెరాల ముందైనా ఆయన అలాగే ఉంటారు. అయితే జరిగిన దాడికి ఆయన విచారం వ్యక్తం చేస్తున్నారు అని దలైలామా బృందం ఆ ప్రకటనలో వెల్లడించింది. తన వద్ద ఆశీర్వాదం తీసుకునేందుకు వచ్చిన ఓ భారతీయ బాలుడిని దగ్గరకు తీసుకొని అతడి పెదవులపై దలైలామా ముద్దు పెట్టిన విడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ విడియోలో బౌద్ధ గురువు తన నాలుకను బయటపెట్టి,' నీ నోటితో నా నాలుకను తాకుతావా' అని అడగడం వినిపించింది. దీంతో ఆయన తీరుపై నెటిజన్లు తీవ్రంగా మండిపడ్డారు. ఇలాంటి ప్రవర్తనను సహించకూడదని పలువురు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు.



# అరుణాచల్ ప్రదేశ్‌కు అమిత్‌షా

## చైనా అభ్యంతరం!



**చైనా, ఏప్రిల్ 10:** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సోమవారం ఈశాన్య భారతంలోని కీలక రాష్ట్రమైన అరుణాచల్ ప్రదేశ్‌లో పర్యటించనుండడంపై చైనా అసహనం వ్యక్తం చేసింది. అక్కడ అధికారిక కార్యక్రమాలు చేపట్టడం చైనా సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడమేనని పేర్కొంది. సోమవారం అమిత్‌షా ఆ రాష్ట్రంలో చైనా సరిహద్దున ఉన్న కిబితూ గ్రామంలో వైబ్రెంట్ విలేజ్ ప్రోగ్రాం (వివిపి)ను ప్రారంభించనున్నారు. ఆయన ఇప్పటికే అస్సోంలోని దిబ్రూగడ్‌కు చేరుకొన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లో రెండు రోజుల పాటు ఆయన పర్యటన కొనసాగనుంది. దీనిలో భాగంగా ఆయన ఐటిబిపి ప్రాజెక్లును ప్రారంభించనున్నారు. భారత్-చైనా మధ్య అరుణాచల్‌ప్రదేశ్‌పై మాటల యుద్ధం జరుగుతున్న సమయంలో షా ఆ రాష్ట్రంలో పర్యటించనుండడం విశేషం. ఏప్రిల్ 2వ తేదీన చైనా అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలోని 11 ప్రదేశాలకు మాండరీన్ పేర్లను పెట్టింది. ఈ విషయాన్ని చైనా పౌరవ్యవహారాల శాఖ ప్రకటించింది. ఈ మేరకు అరుణాచల్‌కు దక్షిణ టిబెట్‌గా చూపిస్తున్న మ్యాప్‌ను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో షా పర్యటనపై ఓ సంస్థ చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్‌ను ప్రశ్నించింది. దీనికి ఆయన స్పందిస్తూ జాంగ్‌నన్ చైనా భూభాగం. అక్కడ భారత అధికారులు పర్యటించడం మా భౌగోళిక సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడమే. ఈ చర్య శాంతికి ఏ మాత్రం తోడ్పడదు అని పేర్కొన్నారు. అమిత్‌షా తన పర్యటనలో భాగంగా తొమ్మిది మైక్రో హైడల్ ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. దీంతోపాటు అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, కేంద్రపాలిత ప్రాంతమైన లడఖ్‌లలోని 19 జిల్లాల్లో 46 బ్లాక్స్‌లో 2,967 గ్రామాల్లో వివిపి పథకం కింద పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారు.



## కారునంబరుకు రూ.132 కోట్లధర

### అబూదాబి వేలంలో రికార్డు ధర పలికిన నంబర్‌ప్లేట్

**దుబాయి, ఏప్రిల్ 10:** ఎమిరేట్స్‌లో విఐపి కారునెంబర్లకోసం జరిగిన వేలంలో పి:7 అనే నంబరుకు రికార్డుస్థాయిలో ధరపలికింది. ఇందుకోసం ఎమిరేట్స్ ఆక్షన్ ఎల్ఎల్‌సి నిర్వహించిన వేలంలో పి7 నెంబరుకు అక్షరాలా 123 కోట్లు ధరపలికింది. ఎమిరేట్స్ కరెన్సీలో అయితే 55 మిలియన్ దిర్హమ్‌స, డార్లలో అయితే 15 మిలియన్ డాలర్లు అని ఆక్షన్‌వేసిన సంస్థ ప్రకటించింది. కారు లైసెన్సు ప్లేట్ నంబరుకు ఇంత భారీ ధర పలకడం ఇదే మొదటిసారి. ఎమిరేట్స్ ఆక్షన్ ఎల్ఎల్‌సి ఈ నంబరును మొట్టమొదటిసారే ఇంతధరకు విక్రయించింది. ఏడు నంబరుకు సౌదీలో ఎంతోప్రాధాన్యతనిస్తారు. ఈ వేలంద్వారా వచ్చిన మొత్తం దుబాయి రాజు షేక్‌మహ్మద్ బిన్ రషీద్ గ్లోబల్ ఫుడ్ ఇనీషియేటివ్‌కు చేరవేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ సంస్థద్వారానే వన్‌బిలియన్ మీల్స్ విరాళం కార్యాచరణను కొనసాగిస్తున్నారు. సంపన్నులు వినియోగించే కార్లకు ఉపయోగించే హోదా కలిగిన నంబర్లకు వేలం వేయడం తరచూ జరుగు తుంటుంది. వారి హోదా, సంపదలను తెలియజేసేందుకు వీలుగా ఈనంబర్లను కూడా జోడించుకుంటారు. 2008లో కూడా సౌదీ వ్యాపారి సయీద్ అబ్దుల్ గఫార్ ఖౌరీ ఒక నంబర్‌వన్ అని ఉన్న కారుప్లేట్‌కోసం 52.2 మిలియన్ల దిర్హమ్‌లు చెల్లించాడు. మధ్యప్రాచ్యంలో నిర్వహించే వేలం పాటల్లో వానిటీ ప్లేట్లకు భారీ ధర పలుకుతుంది. సింగిల్ అక్షరం ఆర్‌ప్లేట్‌కు హాంకాంగ్‌లో ఈ ఏడాది తొలినాళ్లలోనే 25.5 మిలియన్ల హాంకాంగ్ డాలర్లు ధరపలికింది. అంటే అమెరికా డాలర్లలో 3.2 మిలియన్ డాలర్లకు సమానం. దుబాయిలో పన్నురహిత జీవనశైలి అమలులో ఉండటంతో తరచూ మెగా బిలియనీర్లు ఈతరహా వేలంపాటల్లోతమకు నచ్చినవి దక్కించుకుంటుంటారు. 2016లో బిజినెస్‌మాన్ బల్వీందర్ సింగ్ సాహ్ని డి5కు 33 మిలియన్ దిర్హమ్‌లు చెల్లించాడు.

## పాకిస్థాన్‌లో మరో సంక్షోభం

### నిరంతరం గ్యాస్ సరఫరా చేయలేమన్న పెట్రోలియం మంత్రి

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 10:** పాకిస్థాన్ ఇప్పటికే ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతోంది. నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోవడం, కరెంట్ కోతలు లాంటి పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పుడు తాజాగా పాకిస్థాన్ పెట్రోలియం శాఖ సహాయమంత్రి ముసాదిక్ మాలిక్ మరో షాకింగ్ విషయాన్ని ప్రకటించారు. దేశంలో 24 గంటలు గ్యాస్ సరఫరా అందించడం సాధ్యంకాదని పేర్కొన్నారు. గ్యాస్ నిల్వలు చాలా వరకు తగ్గిపోయాయని, సెహ్రీ, ఇఫ్తార్ సమయంలో గ్యాస్ లోడ్ షెడ్డింగ్ కూడా ముగుస్తుందని వెల్లడించారు. ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న గ్యాస్ సరఫరా సమస్యను పరిష్కరించేందుకు తాను కరాచీకి వస్తానని తెలిపారు. గ్యాస్ బిల్లును కూడా పేద, ధనిక కుటుంబాలు వేరుగా ఉంటాయన్నారు. ధనికులు గ్యాస్ బిల్లులు ఎక్కువగా కట్టాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అయితే ఇటీవల గ్యాస్ సరఫరా అంశంపై పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెబాజ్ షరీఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రక్రియను పరిశీలించాలని, ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని తెలిపారు. అలాగే గ్యాస్ సరఫరాకు అంతరాయం కలకగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. కానీ గత వారం గ్యాస్ తగ్గిపోవడం వల్ల పవర్ ప్లాంట్లకు, పరిశ్రమలకు గ్యాస్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు సుయి సౌతర్న్ గ్యాస్ కంపెనీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం గ్యాస్ సరఫరా కొరతపై ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (కెసిసిఐ) స్పందించింది. దీనిపై వెంటనే ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని కోరింది. గ్యాస్ లేకుండా పరిశ్రమలు నడపలేమని బలవంతంగా వాటి ఉత్పత్తిని ఆపాల్సి వస్తుందని తెలిపింది. ప్రస్తుతం దేశంలో అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నప్పటికీ కరాచీ వ్యాపారాల వల్ల 54శాతం ఎగుమతి చేస్తున్నామని 68శాతం ఆదాయాన్ని అందిస్తున్నామని కెసిసిఐ అధ్యక్షుడు మహమ్మద్ తారిఖ్ యూసుఫ్ తెలిపారు.

## ఐఎన్ఎస్ బ్రహ్మపుత్రలో ప్రమాదం

### ఓ యువ అధికారి మృతి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** భారత నౌకాదళానికి చెందిన గైడెడ్ మిస్సైల్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ బ్రహ్మపుత్రలో ప్రమాదం జరిగిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ ప్రమాదంలో 23 యేళ్ల యువ అధికారి మోహిత్ ప్రాణాలు కోల్పోయారు. ఈ నౌక తీరరక్షణ విధుల్లో ఉండగా, ప్రమాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. దీనిపై నౌకాదళ సీనియర్ అధికారి మాట్లాడుతూ 'ఏప్రిల్ 8న ఐఎన్ఎస్ బ్రహ్మపుత్ర సముద్రంలో విధులు నిర్వహిస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో మోహిత్ అనే హల్ ఆర్టిఫిసియర్ 4 అధికారి తీవ్రంగా గాయపడి ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదానికి కారణాలపై నౌకాదళం దర్యాప్తు చేపట్టింద్ఛి అని పేర్కొన్నారు. నౌకాదళంలో హల్ ఆర్టిఫిసియర్ 4కు పెట్టీ ర్యాంక్ హోదా ఉంటుంది. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన మోహిత్‌కు నౌకాదళం నివాళి అర్పించింది.' నౌకాదళ చీఫ్ అడ్మిరల్ ఆర్.హరికుమార్, ఇండియన్ నేవీ సిబ్బంది మోహిత్‌కు నివాళి అర్పించారు. ఆ ధీశాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం అని నేవీ ట్వీట్ చేసింది. భారత నౌకాదళంలోని ఐఎన్ఎస్ రణ్‌వీర్ 2022 జనవరిలో ముంబయి తీరంలో ఉండగా పేలుడు జరిగి ముగ్గురు సిబ్బందితోపాటు 12మంది చనిపోయారు. 2021 అక్టోబర్‌లో ఐఎన్ఎస్ రణ్‌విజయ్ విశాఖపట్టణంలో ఉండగా జరిగిన అగ్ని ప్రమాదంలో నలుగురు మృతిచెందారు.



## ప్రపంచదేశాల్లో 65.78కోట్లకుపెరిగిన కేసులు

### 68.37 లక్షలకుచేరిన మరణాలు

**జెనీవా, ఏప్రిల్ 10:** ప్రపంచదేశాల్లో కరోనా ఉధృతి మరింతగాపెరుగుతోంది. చిన్నచిన్న దేశాల్లో మరింత ఆందోళన వ్యక్తం అవుతోంది. సోమవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.49 కోట్లమందికికరోనా సోకి వారిలో 68.37 లక్షలమంది చనిపోయారు. మరో 39,687 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 65.78 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.03 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.81 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.32 లక్షలమంది చనిపోయారు. మరో 6419 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.47 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.58 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.24 లక్షలమంది చనిపోయారు. మరో 6973 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.15 కోట్లకుపైగా నమోదుకాగా మరో 27.25 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నట్లు తేలింది. ఆసియా దేశాల్లో మొత్తం 21.57 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.42 లక్షలమందిచనిపోయారు. మరో 15,504 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.41 కోట్లమందివరకూ ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణాఫ్రికా దేశాల్లో మొత్తం 6.84 కోట్లమందికికరోనాసోకి వారిలో 13.53 లక్షలమందిచనిపోయారు. మరో 10,170 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6.28 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికాదేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,672 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,73,775 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.40 కోట్లకు పైగాబాధితులు వెలుగులోకి రాగా వారిలో 26,792 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,50,279 మందిపరిస్థితి ఆందోళనకరంగామారింది.

## పెళ్లివేడుకల్లో వధువు సెలబ్రిటీ ఫైరింగ్ - గాలిలోకి నాలుగురౌండ్ల కాల్పులు

**పోలీస్ కేసు నమోదు: విస్తృత దర్యాప్తు**

**లక్నో,ఏప్రిల్ 10:** ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్‌లో జరిగిన ఒక వివాహంలో వధువు రివాల్వర్ చేతబూని గాలిలోకి నాలుగు రౌండ్లు కాల్పులుజరపడంపై యుపి పోలీసులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. పెళ్లిలో వధువు వేదికపైనే రివాల్వర్‌ను తీసుకుని ఐదు సెకన్లపాటు గాలిల్లో నాలుగురౌండ్లు గాలిలోకి కాల్పులుజరిపింది. దీనిపై పోలీసులు దర్యాప్తుప్రారంబించడంతో ఇపుడు ఆ మహిళ పరారీలో ఉన్నట్లు తేలింది. ఇపుడు ఈ విడియోనెట్టింట వైరల్ కావడంతో ప్రభుత్వం కూడా తీవ్రంగా పరిగణించింది. ఈ విడియోలో ఒక వ్యక్తి వధువుకు లోడ్‌చేసిన రివాల్వర్ అందిస్తున్నాడు. వరుడు పక్కనే కూర్చుని ఈ వధువు వేడుకలకు చిహ్నంగా గాలిలోకి కాల్పులు జరిపింది. ఈమెకాల్పులపై వరుడు కూడా కొంతమేర భయకంపితుడయి కలవరపాటుకు గురయినట్లు కనిపించింది. ఆ తర్వాత రివాల్వర్‌ను ఆ వ్యక్తికి ఇచ్చేసింది. మరో వ్యక్తి వెనుకనిలుచుని నవ్వుతుండటం కనిపించింది. హత్రాస్ జంక్షన్ ప్రాంతంలోని సలేమ్‌పూర్‌గ్రామంలోని ఒక గెస్టు హౌస్‌లో ఈ వేడుకలు నిర్వహించారు. జైమాల్ వేడుక తర్వాతనే ఈ సంఘటన జరిగింది. అక్కడ వధూవరులు ఇద్దరూ దండలు మార్చుకుని కూర్చున్నతర్వాత వారిని బంధువులు ఆశీర్వదించడం ప్రారంభించి ఫోటోలకు ఫోజులిచ్చారు. నల్లటి షర్టులో ఉన్న ఒక వ్యక్తి వధువు కుటుంబీకులనుంచి ముందుకువచ్చి వేదికపైకి రాగానే వధువు పక్కనే నిలుచున్నాడు. తనవద్దనున్న రివాల్వర్‌ను తీసి వధువుకు ఇచ్చాడు. వెనువెంటనే వధువు కాల్పులు జరిపింది. హత్రాస్ అదనపు ఎస్‌పి అశోక్ కుమార్‌సింగ్‌మాట్లాడుతూ ఇందుకు సంబంధించి విడియో ఆధారంగా కేసు నమోదు చేసామని, వధువు కుటుంబీకులను ఇంటారాగేట్‌చేస్తామన్నారు. అలాగే తుపాకి ఇచ్చిన వ్యక్తికోసం కూడా గాలిస్తున్నట్లు తెలిపారు. సెలబ్రిటీల వేడుకల్లో జరిగే ఈ కాల్పులకు తరచూ గాయపడుతున్న సంఘటనలు జరుగుతున్నాయి. చట్టప్రకారం వీటిపై నిషేధం ఉంది. సెలబ్రేటరీ ఫైరంగ్ చట్టవిరుద్ధమని లైసెన్సు ఉన్నా ఇలా చేసేందుకు వీలులేదన్నారు.



# పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలి

## - రైతుల మోటార్లకు మీటర్లు బిగిస్తే ప్రత్యక్ష పోరాటమే - కార్పొరేట్ కంపెనీలకు మేలు - ఇది వైఎస్సార్సీ ప్రభుత్వ పనితీరు - గొట్టిపాటి విమర్శ

**అద్దంకి, ప్రభాతవార్త:** విద్యుత్ ట్రూఅప్ చార్జీల పేరుతో పెంచిన భారాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని వైసిపి ప్రభుత్వాన్ని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ డిమాండ్ చేసారు. సోమవారం అద్దంకి నియోజకవర్గంలోని శంఖవరప్పాడు గ్రామంలో పర్యటనకు వచ్చిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇష్టారీతిన ప్రజలపై విద్యుత్ చార్జీలను పెంచుతూ తీసుకున్న నిర్ణయింపై ఆయన పత్రికల వారితో మాట్లాడారు. రైతుల మోటార్లుకు మీటర్లును పెడితే రైతుల తరుపున పత్యక్షంగా పోరాటినికి దిగేందుకు కూడ తెలుగుదేశం పార్టీ వెనుకాడదని రైతులకు మద్దతుగా పోరాటం చేస్తుందని, ఎమ్మెల్యే రవికుమార్ పెర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన నాగేళ్ళ కాలంలో ఏడుసార్లు విద్యుత్‌చార్జీలను పెంచి ప్రజలపై మోయలేని భారాన్ని మోపిందన్నారు. జగన్‌రెడ్డిని ప్రజలు ఎందుకు నమ్మాలి, అంటూ ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచినందుకా అని గొట్టిపాటి ఏద్దేవా చేసారు. 57వేల కోట్ల విద్యుత్ చార్జీల భారంగా ప్రజలపై మోపినందుకా, ప్రజలు జగన్‌మోహనరెడ్డిని నమ్మేది అంటూ ప్రశ్నంచారు. 2023 ఏప్రిల్ నుండి రాష్ట్రంలో ప్రతినెల విద్యుత్ యూనిట్‌కు 40పైసలు చొప్పున అదనంగా ట్రూఅప్ సర్దుబాటు చార్జీలను వసూలు చేయడాన్ని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. గత సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం 1400 కోట్ల



రూపాయాలను విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారాన్ని మోపిందన్నారు. 2014 నుండి 2019 వరకు వినియోగించిన విద్యుత్‌పై 36నెలలపాటు యూనిట్‌కు 25పైసలు వసూలు చేయడం దారుణమన్నారు. 2020, 2021లో వినియోగించుకున్నా విద్యుత్‌కు యూనిట్‌కి 65పైసలు చొప్పున 2900కోట్లు ప్రజల నుండి వసూలు చేసిందన్నారు. ప్రస్తుతం 2023 ఎప్రిల్ నుండి ఆదనపు వసూలను సామాన్య జేబులను గుల్లచేస్తూ వసూలు చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. తిరిగి స్మార్ట్ మీటర్లు పెట్టి ఆ వ్యయాన్ని నెలవారిగా ప్రజలపై వేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని బడా కార్పోరేట్ కంపెనీల నుండి విద్యుత్ అధిక రేట్లకు వసూలు కొనుగోలు చేస్తూ ఆ భారాన్ని ప్రజలపై మోపుతుందన్నారు. ఆదానీ, తదితర కార్పోరేట్ కంపెనీలకు మేలు చేసే రీతిలో బొగ్గును అధిక రేట్లకు కొనుగోలు చేసి, సర్దుబాటు చార్జీల పేరుతో వైసిపి ప్రభుత్వం ప్రజలను దండుకుంటుందన్నారు. విద్యుత్ చార్జీలను పెంచబోమని, తగ్గిస్తామని మాటలు చెప్పి అధికారంలోకివచ్చిన వైకాపా నాలుగేళ్ల కాలంలో ఏడుసార్లు విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలను వెన్నుపోటు పొడించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సర్దుబాటు పేరుతో పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేసారు. రైతున్నల మోటార్లుకు మీటర్లు పెడుతూ రైతుల మెడలకు ఉరితాడు బిగిస్తున్నాడని ఆయన విమర్శించారు. మీటర్లు బిగించడంవలన రైతులకు మేలు జరుగుతుందని జగన్ రెడ్డి చెప్పడం హాస్యస్పందగా వుందన్నారు. అన్న ఎన్‌టిఆర్ హాయాంలో హార్స్‌పవర్‌కి 50రూపాయాల శ్లాబ్ విధానాన్ని తీసుకురావడం వలన మెట్ల రైతులు ఆర్ధికంగా ఎంతో లాభపడ్డారని అన్నారు. స్వర్గీయ రాజశేఖరరెడ్డి ఉచితంగా కరెంటు ఇచ్చి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తే కుమారుడు జగన్‌రెడ్డి మాత్రం మోటార్లుకు మీటర్లు పెట్టి రైతులకు కరెంటు షాక్ ఇవ్వడం బాధకరం అన్నారు. వ్యవసాయ విద్యుత్‌కు మీటర్లు కొనుగోలు వ్యయం 2వేల కోట్లు ప్రజలపై భారంగా మారనున్నదని అన్నారు. ఒక వైపు 4వేలకోట్లు ఎగ్గొట్టడం రైతులకు ఒక ద్రోహమైతే మరొవైపు 2340కోట్లతో బోర్లు వేయిస్తాం అనడం వైసిపి ప్రభుత్వం రైతులకు మరొ ద్రోహం చేసిందని గొట్టిపాటి రవికుమార్ పెర్కొన్నారు. విద్యుత్ భారాలను తిప్పిగోట్టేందుకు ప్రజలు సిద్దంగా వుండాలని, ప్రతిఘటించాలని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** 12వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాలోని మార్కాపురంలోని ఎస్వీకేపీ కళాశాల ప్రాంగణంలో ఈబీసీ నేస్తం పథకాన్ని ప్రారంభించేందుకు రానున్న నేపధ్యంలో ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్, జిల్లా ఎస్పీ మలికాగర్గ్, ఎస్ఎస్‌జీ ఆఫీసర్స్ అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్(ఏఎస్ఎల్) నిర్వహించి అన్ని భద్రతా ఏర్పాటులను స్వయంగా పరిశీలించారు. దీనిలో భాగంగా అధికారులు ముఖ్యమంత్రి హెలికాప్టరు దిగేందుకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల గ్రౌండ్ నందు ప్రత్యేకంగా నిర్మించిన హెలిప్యాడ్‌ప్రాంతాన్ని, అక్కడ జరుగుతున్న భద్రత ఏర్పాట్లు పరిశీలించి మిగిలిన ఏర్పాట్లును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం కాన్వాయ్‌కి సంబంధించిన రూట్ మ్యాప్‌ను క్షుణ్ణంగా పరిశీలించి, హెలిప్యాడ్ నిర్మాణం చుట్టూ భారీ కేడ్లు ఏర్పాట్లు , ఎస్వీకేపీ డిగ్రీ కళాశాల గ్రౌండ్ నందు ముఖ్యమంత్రి ప్రసంగించే సభా వేదిక, డయాస్ నిర్మాణం, ప్రజలు లోపలికి వచ్చి పోయే మార్గాలను, వీవీఐపీ/వీఐపీ వాహనాల పార్కింగ్ స్థలాల వద్ద బందోబస్తు, భద్రత ఏర్పాటులను సమీక్షించి అధికారులకు పలు సూచనలు తెలియజేశారు. ఎస్వీకేపీ గ్రౌండ్‌లోని సభా ప్రాంగణాన్ని వేదికను చక్కగా ముస్తాబు చేయాలని సిద్దం చేయాలని, అన్ని సదుపాయాలు చక్కగా ఏర్పాటు చేయాలని, అన్ని శాఖల అదికారులు, సిబ్బంది ఎలాంటి సమస్య రాకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మీటింగ్ ప్లేస్ గ్రౌండ్ చుట్ట గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, అధికారులు, ముఖ్య నాయకులు వాహనాలకు, ఇతరుల వాహనాలకు పార్కింగు స్థలాలు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన నిమిత్తం బందోబస్తుకు సుమారు 1700మందిని వినియోగిస్తున్నా మన్నారు. వారి వెంట జిల్లా జాయింట కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, మార్కాపురం సబ్ కలెక్టర్ సేతుమాధవన్, ట్రైన్ ఐపీఎస్ అధికారి అంకిత సురాన, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, అడిషనల్ ఎస్పీ కే.నాగేశ్వరరావు, ఎస్ఎస్‌జీ డీఎస్పీలు జి.విశ్వనాధ్, కే.శ్రీనివాస్, డీఎస్‌బీ డీఎస్పీ బి.మరియదాసు, మార్కాపురం డీఎస్పీ కిషోర్‌కుమార్, దర్శి డీఎస్పీ నారాయణస్వామిరెడ్డి, దిశ డీఎస్పీ పల్లపు రాజు, ఓటీసీ డీఎస్పీ రామకృష్ణ, ఏఆర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు, మార్కాపురం సీఐ భీమా నాయక్, ఆర్ఐ శ్రీహరిరెడ్డి, సర్కిల్ ఎస్సైలు, తదితరులు ఉన్నారు.

# నల్లవాగు సమీపంలో యువకుని మృతదేహం

## అనుమానాస్పద మృతిగా కేసు నమోదు - దర్యాప్తును వేగవంతం చేసిన పోలీసులు

**అద్దంకి, ప్రభాతవార్త:** అద్దంకి - మేదరమెట్ల రోడ్డులోని నల్లవాగు సమీపంలో హైవే ప్రక్కన వున్న ఖాళీ స్థలంలో ఒక యువకుని మృత దేహాన్ని అద్దంకి పోలీసులు సోమవారం ఉదయం గుర్తించారు. మృతదేహం ప్రక్కనే ద్విచక్రవాహనం పడివుండటం, మృతుడు తలపై బలమైన గాయం, సంఘటన స్థలంలో అధిక రక్త స్రావం జరిగివుండటాన్ని అద్దంకి పోలీసులు గుర్తించారు. సమాచారం అందుకున్న అద్దంకి పట్టణ సి.ఐ. ఎం. రోశయ్య మృతదేహం పడివున్న ప్రాంతాన్ని పరిశీలించారు. అందిన సమాచారం మేరకు మృతుడు బల్లికురవ మండలం, కూకట్లపల్లి గ్రామానికి చెందిన ఒరుగంటి స్వామిగా(34) గుర్తించారు. స్వామి గత రెండు సంవత్సరాల క్రితం వినుకొండలో ఒక వ్యక్తితో కలిసి రైసు మిల్లు అద్దెకు తీసుకొని ఇరువురు వ్యాపారం సాగించినట్లు సమాచారం. అయితే వారి ఇద్దరి మధ్య ఆర్థిక లావాదేవీలు తేడాలు జరిగినట్లు మృతుడు వ్యాపారం మానుకొని ముండ్లమూరులోని రైస్ మిల్లులో కొంతకాలం నివాసం వున్నట్లు తెలుస్తుంది. అయితే ప్రస్తుతం కొరిశపాడు మండలంలోని బొడ్డువానిపాలెం వద్ద వున్న రైస్‌మిల్లులో పనిచేస్తున్నట్లు సమాచారం. మృతుడు అద్దంకి నుండి బొడ్డువానిపాలెం ద్విచక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో సోమవారం తెల్లవారుజామున నల్లవాగు సమీపంలోని స్థలంలో మృతిచెంది పడివుండటం ఆయన ప్రక్కనే ద్విచక్రవాహనం పడిపోయి వుండటాన్ని గమనిస్తే ప్రమాదం జరిగి చనిపోయాడా, లేక ఎవరైనా హత్యచేసి పడవేసారా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇది ఇలా వుండగా పోలీసులు ఒరుగంటి స్వామి మృతిని అనుమానస్పద మృతిగా అనుమానిస్తూ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని అద్దంకి వైద్యశాలకు తరలించారు. ఇది ఇలా వుండగా ఈ సంఘటనపై నామ్ రోడ్డుపై వున్న సిపి కెమోరాల పుటేజిని కూడ పోలీసులు పరిశీలిస్తున్నారు. మృతుడు వినుకొండ, ముండ్లమూరు, బొడ్డువానిపాలెం గ్రామాలతో సంబంధాలు కలిగివుండటంతోపాటు ఆయన స్వగ్రామం కూకట్లపల్లిలో కూడ ఈయన మృతికి సంబంధించిన సమాచారం ఎదైనా లభిస్తుందేమోనని ఆయా గ్రామాలలో అద్దంకి పోలీసు సిబ్బంది దర్యాప్తు చేస్తున్నారు. ఇటు పోలీసుల దర్యాప్తులోను, అటు పోస్టుమార్టంలోను లభించే ఆధారాలను బట్టి స్వామి మృతిపై వున్న మిస్టరీ ఏమిటి అన్నది వెల్లడికానున్నది.

# రాజంపేట కార్యక్రమాల్లో పాల్గొన్న ఇఆర్‌సి చైర్మన్ సివి.నాగార్జునరెడ్డి



ఇఆర్‌సి రాష్ట్ర చైర్మన్ నాగార్జునరెడ్డికి స్వాగతం పలుకుతున్న మేడా, ఆకేపాటి తదితరులు

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త** :రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి, ప్రస్తుత రాష్ట్ర విద్యుత్తు రెగ్యులేటరి కమిషన్ చైర్మన్ సివి నాగార్జునరెడ్డి సోమవారం రాజంపేటలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండలంలోని సీతారాంపురం మాజీ సర్పంచ్ వెలగచర్ల నరసారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ప్రభుత్వానికి తమ సొంత భూమిని విరాళంగా అందించి పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు వితరణ చేసిన తన తండ్రి వెలగచర్ల నరసారెడ్డి విగ్రహాన్ని ఆయన తనయుడు భారత మాజీ అడిషనల్ సొలిసిటరల్ జనరల్ విఆర్ రెడ్డి ఏర్పాటు చేశారు. ఈ మేరకు నరసారెడ్డి విగ్రహాన్ని ఇఆర్‌సి చైర్మన్ సివి నాగార్జునరెడ్డి ప్రజల హర్షధ్వానాల మధ్య ఆవిష్కరించారు. అంతకుముందు రాజంపేటకు వచ్చిన నాగార్జునరెడ్డికి ప్రభుత్వ ప్లీడర్ వి.గురుప్రతాప్‌రెడ్డి నివాసంలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిలు స్వాగతం పలికారు. విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, తహశిల్దారు ఎంవి సుబ్రమణ్యంరెడ్డి, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. అనంతరం రాజంపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు, విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తిని దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. సీతారాంపురం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఇఆర్‌సి చైర్మన్ నాగార్జునరెడ్డిని రాజంపేట మార్కెట్‌కమిటి చైర్మన్ పోలి సుబ్బారెడ్డి దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు.

# చెరువులో మునిగి ఇద్దరు యువకులు దుర్మరణం

## - మృతులు కర్ణాటక రాష్ట్రం హొస్కోట వాసులు !!

**కుప్పంరూరల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త** తమ తాత ఇంటికి వచ్చిన ఇద్దరు యువకులు సరదాగా ఈత కొడతామని చెరువుకు వెళ్లి ఇద్దరూ నీటమునిగి మృత్యువాత పడిన సంఘటన సోమవారం కుప్పం మండలం నూలుకుంటలో చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి ఎస్సై శివకుమార్ తెలిపిన మేరకు వివరాలిలా.. కర్ణాటక రాష్ట్రం బెంగళూరు రూరల్ జిల్లా హొస్కోట సమీపంలోని ముచంద్ర గ్రామానికి చెందిన సుభానుల్లా కుమారుడు మహ్మద్ యాసీన్ (21), ఉమ్మర్ ఫారూక్ (18)లు నూలుకుంట గ్రామంలో ఉన్న తమ తాత వారి ఇంటికి వచ్చారు. అయితే సోమవారం వీరు ఈత కొడతామని భావించి గోపీనగర్ సమీపంలోని దెయ్యాల వంక చెరువు వద్దకు వెళ్లారు. అయితే చెరువులో ఈత రాక ఇద్దరూ లోతట్టు నీట మునిగారు. ఇది గమనించిన స్థానికులు హుటాహుటిన చెరువు వద్దకు చేరుకుని గాలించి మృతదేహాలను వెలికి తీశారు. సమాచారం అందుకున్న ఎస్సై శివకుమార్ సంఘటనా స్థలికి చేరుకుని మృతదేహాలను పంచనామా నిమిత్తం కుప్పం ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కాగా రమజాన్ మాసంలో ఇద్దరు యువకులు అకాల మృతి చెందడం పట్ల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం తెలుసుకున్న మృతుల కుటుంబీకులు స్వగ్రామం చేరుకుని కన్నీటిపర్యంతమయ్యారు.



# రక్తదానం శిబిరం కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానం, ఏప్రిల్ 10, (ప్రభాతవార్త) :** యానం నియోజకవర్గం యానం ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ 132వ జయంతి మహోత్సవం సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు కనకాల వెంకటరమణ (రాజు), సబ్బతి లోకేశ్వరరావు (సోషల్ వర్కర్ ),వడ్డీ ఏడుకొండలు ( విస్వజన కళా మండలి జిల్లా అధ్యక్షులు ) ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీ గురువారం ఉదయం 9గంటలకు యానం ప్రభుత్వ ఎస్‌టిపిపి జూనియర్ కళాశాల వద్ద మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ విచ్చేసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం మెగా రక్తదాన శిబిర కార్యక్రమాన్ని ప్రజలందరూ జయప్రదం చెయ్యాలని ఎమ్మెల్యే గొల్లపల్లి కోరారు. రక్తదానం చేయడం అంటే ఒక ప్రాణంకి ఊపిరి పోసినట్లు అని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని కోరారు.

# చిన్న సంఘటనలను కూడా భూతద్దంలో చూపిస్తున్న టిడిపి నేతలు

## జగన్ పాలనలో మైనార్టీలకు పెద్దపీట - ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా

**కడప కార్పొరేషన్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే నంబూరు శంకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే కొమ్ములపాటి శ్రీధర్‌లు సవాళ్లు ప్రతి సవాళ్ల నేపథ్యంలో అమరావతిలో కొంత ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీన్ని నివారించడానికి పోలీసులు ప్రయత్నించారు. ఈ విషయంపై టీడీపీ నాయకులు లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా మండిపడ్డారు. ముస్లింపై దాడి జరిగినట్లు లేనిపోని అభూత కల్పనలు చిత్రీకరిస్తున్నారని విమర్శించారు. లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చేయడానికి పోలీసులు ప్రయత్నించే క్రమంలో చిన్న సంఘటనలను భూతద్దంలో చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కడప క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా మాట్లాడుతూ టీడీపీ పాలనలో మైనార్టీలకు అన్యాయం జరిగిందన్నారు. బాబు క్యాబినెట్‌లో ముస్లిం మైనార్టీలకు చోటు లభించలేదని విమర్శించారు. ఉత్తరప్రదేశ్‌లోని యోగి ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీలకు మంత్రి పదవి ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ముస్లింలకు మైనార్టీలకు మేలు జరుగుతుందన్నారు. కానీ గత టీడీపీ పాలనలో మాత్రం మైనార్టీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముస్లిం మైనార్టీలకు పెద్దపీట వేస్తున్నారని కొనియాడారు. మైనార్టీలకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను చేశారన్నారు. నామినేషన్ పదవులు పనులలో మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత సీఎంకే దక్కిందన్నారు. గత బాబు పాలనలో నిరసన తెలిపిన మైనార్టీ యువకులపై దేశద్రోహం కేసులు పెట్టారని పేర్కొన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చాక ఆ కేసులు ఎత్తివేశామని తెలిపారు. మైనార్టీలపై పోలీసులు దాడులు చేశారని టీడీపీ నాయకులు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. మైనార్టీలపై లేనిపోని ప్రేమను తెదేపా నేతలు ఒలకబోస్తున్నారని తెలిపారు. నిజానికి జగన్ సర్కార్‌లో మైనార్టీలకు పూర్తిగా న్యాయం జరిగిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ



సమావేశంలో వైఎస్ఆర్‌సీపీ కడప నగర అధ్యక్షుడు నారపరెడ్డి సుబ్బారెడ్డి, కార్పొరేటర్లు షఫీ, గౌస్‌బాషా(చాక్లెట్), వైకాపా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సి.హెచ్.వినోద్‌కుమార్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు సాయిదత్త, నాయకులు సుభాన్‌బాషా, తోటా కృష్ణ, రామ్మోహన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# రాహుల్‌పై అనర్హత వేటు వేయడం దారుణం

## - అదానీపై మోడీకి అంత ప్రేమెందుకో
## - పిసిసి కార్యదర్శి యార్లపల్లి గోపి నిలదీత

**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** 2019 ఎన్నికల ప్రచారంలో భాగంగా కర్ణాటక రాష్ట్రంలోని కోలార్‌లో జరిగిన బహిరంగ సభలో దొంగ లందరికీ వారి పేరు చివరన మోడీ అని ఉంటుంది ఎందుకో అని రాహుల గాంధీ అన్నారు. అదేదో దేశ ద్రోహమైనట్లు ఆయనపై పార్లమెంట్‌లో అనర్హత వేటు వేశారు. దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి యార్లపల్లి గోపి అన్నారు. సోమవారం ఈ మేరకు స్థానిక మున్సిపల్ ఆఫీస్ కూడలి వద్ద గల రాజీవ్‌గాంధీ విగ్రహం ముందు కాంగ్రెస్ నాయకులతో కలిసి నిరసనర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ పొరబాటుగా చిన్న మాటన్నందుకే ఆయనపై కఠిన చర్యలు తీసుకున్నారు. వేల కోట్లు బ్యాంకులకు ఎగనామం పెట్టి ఇతర దేశాలకు పారిపోయిన పెద్దలను మోడీ ఎందుకు ఉపేక్షించారని ప్రశ్నించారు. దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నిటినీ బిజెపి, వైసిపి పార్టీలకు మిత్రుడైన అదానీకి కట్టబెడుతున్నారు. అదానీకి 22 వేల కోట్ల నల్లధనం ఎక్కడి నుండి వచ్చిందో కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి, పూతలపట్టు ప్రభాకర్, షేక్ జావేద్, పటేల్, సమీరుల్లా, తేజోవతి, మహేష్ రాయల్ పాల్గొన్నారు.




రాహుల్‌పై అనర్హత వేటును ఖండిస్తూ నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

# 8 విమానాలను రద్దు చేసిన ఎయిర్ ఇండియా


**శంషాబాద్ ఏప్రిల్10,ప్రభాతవార్త :** శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన 8 విమాన సర్వీసులను ఎయిర్ ఇండియా నిలిపివేసింది. దీనితో సోమవారం ప్రయాణించాల్సిన ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ఎయిర్‌పోర్టులో వారు ఆందోళనకు దిగారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా విమాన సర్వీసులను రద్దు చేయడం పట్ల ప్రయాణికులు తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు.

# సికింద్రాబాద్-తిరుపతి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు చార్జీలు

**గుంతకల్లు రైల్వే, ఏప్రిల్ 10 ప్రభాతవార్త** భారతదేం డెబ్బై ఐదు వసంతాలు పూర్తి చేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో, రైల్వే మంత్రిత్వ శాఖ దేశ వ్యాప్తంగా ప్రవేశ పెడుతున్న స్వదేశీ అత్యాధునిక యాంత్రిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన వందేభారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రవేశ పెడ్తున్న క్రమంలోప్రస్తుతం తెలుగు రాష్ట్రంలో సికింద్రాబాద్-విశాఖపట్నం-సికింద్రాబాద్‌ల మధ్య సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ ఏడాది జనవరి 15 తొలి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రారంభించి నూతన శకానికి శ్రీకారం చుట్టింది. కాగా తాజాగా సీమాంధ్ర ప్రాంతవాసులకై సికింద్రాబాద్-తిరుపతి-సికింద్రాబాద్‌ల మధ్య రెగ్యులర్ వందేభారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపారు.

వార్త పాఠకుల సౌలభ్యం కోసం ఈరైళ్లకు సంబంధజంచిన టిక్కెట్ చార్జీల ధరలు ఇలా ఉన్నాయి.

సికింద్రాబాద్ నుంచిన ల్గొండకు చైర్‌కార్ టిక్కెట్ ధర రూ.470లు కాగా, ఎగ్జిక్యూటివ్ క్లాస్ టికెట్ రూ.900లుగా నిర్ణయించారు. గుంటూరుకు చైర్ కార్ టిక్కెట్టు ధర 865లు ఉండగా, ఎగ్జిక్యూటివ్ క్లాస్ టికెట్ ధర రూ.1,620లు, ఒంగోలుకు చైర్ కార్ టిక్కెట్టు ధర రూ.1,075లుండగా, ఎగ్జిక్యూటివ్ క్లాస్ టికెట్ ధర రూ.2045లు, నెల్లూరుకు చైర్ కార్ టిక్కెట్ ధర రూ.1,279లు ఉండగా, ఎగ్జిక్యూటివ్ క్లాస్ టికెట్ ధర రూ.2,455లు, తిరుపతికి చైర్ కార్ టిక్కెట్ ధర రూ.1,680లు ఉండగా, ఎగ్జిక్యూటివ్ క్లాస్ టికెట్ ధర రూ.3,089గా నిర్ణయించారు. అలాగే తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్లే వందేభారత్ హై స్పీడ్ ఎక్ ప్రెస్ రైలు సర్వీసులకు సంబంధించి.. నెల్లూరుకు చైర్ కార్ టిక్కెట్ ధర రూ.555లు ఉండగా, ఎగ్జిక్యూటివ్ క్లాస్ టికెట్ ధర



రూ.1,060లు, ఒంగోలుకు చైర్ కార్ టిక్కెట్ ధర రూ.750లు ఉండగా, ఎగ్జిక్యూటివ్ క్లాస్ టికెట్ ధర రూ.1,460లు, గుంటూరుకు చైర్ కార్ టిక్కెట్ రూ.955లు, ఎగ్జిక్యూటివ్ క ఆస్ టికెట్ 1,865లుగా నిర్ణయించారు. నల్గొండకు చైర్‌కార్ టిక్కెట్ ధర రూ.1,475లు, ఎగ్జిక్యూటివ్ క్లాస్ టికెట్ ధర రూ.2,730, సికింద్రాబాద్‌కు చైర్ కార్ టిక్కెట్టు ధర రూ.1,625లు ఉండగా, ఎగ్జిక్యూటివ్ టికెట్ ధర రూ.3,030లుగా రైల్వే శాఖ నిర్ణయించినట్లు రైల్వే వర్గాల సమాచారం.

# ఒకే ఒక్క బంతి.. ఒకే ఒక్కపరుగుతో లక్నోజట్టు విజయం

## చివరివరకూ ఉత్కంఠగాసాగిన మ్యాచ్‌లో వికెట్ తేడాతో ఆర్సీబీ ఓటమి

**బెంగళూరు:** ఐపిఎల్ 2023సీజన్‌లో భాగంగా 15 వ మ్యాచ్‌గా సోమవారం జరిగిన ఉత్కంఠభరితమైన పోరులో రాయల్‌ఛలెంజర్స్ బెంగళూరుపై లక్నోసూపర్‌జెయింట్స్ ఒకే ఒక్క వికెట్ తేడాతో విజయం సాధించింది. మొత్తం 20 ఓవర్లలో చివరి బంతికి అనుకున్న లక్ష్యాన్ని ఛేదించిన ఎల్ఎస్జీ వికెట్‌తేడాతో బయటపడింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన ఆర్సీబీ రెండు వికెట్ల నష్టానికి 212 పరుగులుచేసింది. తదనంతరం ఛేదనకు దిగిన ఎల్ఎస్‌జీ జట్టు తొమ్మిది వికెట్ల నష్టానికి 213 పరుగులతో బయటపడింది. తొలుత బ్యాటింగ్‌చేసిన ఆర్సీబీ జట్టులో విరాట్‌కోహ్లీ 44 బంతుల్లో 61 పరుగులుచేసాడు. గుప్లెసిస్ 790 పరుగులుచేసపి నాటౌట్‌గా నిలిచాడు. గ్లెన్ మ్యాక్స్‌వెల్ 20 బంతుల్లో 59 పరుగులుచేసి సిక్సర్ల వర్షం కురిపించారు. లక్నో బౌలర్లలో మార్క్‌వుడ్, అమిత్‌మిశ్రాలు చెరొక వికెట్‌తీసారు. మ్యాచ్లఓ టాస్ గెలిచిన లక్నో కెప్టెన్ కెఎల్‌రాహుల్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు దాంతో కెప్టెన్ డుప్లెసిస్‌తో కలిసి బెంగళూరు ఇన్నింగ్స్‌ప్రారంభించిన కోహ్లీ మొదటినుంచే భారీ షాట్లు ఆడాడు. మార్క్‌వుడ్, ఆవేశ్‌ఖాన్‌బౌలింగ్‌ను పవర్‌ప్లేలో ఉతికి ఆరేసాడు. ఈక్రమంలో అర్థసెంచరీ నమోదుచేసిన కోహ్లీ టీమ్ స్కోరువద్ద 96పరుగులతో అమిత్‌మిశ్రా బౌలింగ్‌లో ఐట్ అయ్యాడు. తర్వాత డుప్లెసిస్ జోరందుకోగా గ్లెన్‌మార్క్స్‌వెల్ స్లాగ్ ఓవర్లలో గేర్‌మార్చి చెలరేగాడు. దాంతో ఈజోడికి రెండో వికెట్‌కు 115 పరుగులు భాగస్వామ్యం వచ్చింది. ఇక లక్నోజట్టులో నికోలస్ పూరన్ 19 బంతుల్లోనే 62 పరుగులుచేసాడు. నాలుగు ఫోర్లు ఏడుసిక్సర్లుతో విధ్వంసం సృష్టించాడు. దాంతో లక్నోసూపర్‌విక్టరీ అందుకుంది. మార్కస్ స్టొయినిస్ 30 బంతుల్లో 65 పరుగులుచేసాడు. ఆరుఫోర్లు, ఐదు సిక్స్‌లు అర్థశతకంతో దంచికొట్టాడు. చివరి ఓవర్‌లో లక్నో విజయానికి ఐదు పరుగులు అవసరం అయ్యాయి. తొలి బంతికి సింగిల్‌రాగా రెండో బంతికి మార్క్‌వుడ్ క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. మూడో బంతికి రవిబిష్ణోయ్ రెండు పరుగులు చేసాడు. నాలుగో బంతికి సింగిల్ తీసిన తర్వాత లక్నో విజయ సమీకరణం చివరి రెండు బంతులకు ఒకే ఒక్క పరుగు అవసరం అయింది. స్ట్రైకింగ్ ఎండ్‌లో ఉన్న జైదేవ్ ఉనద్కత్ భారీ షాట్‌కు వెళ్లి ఔట్ అయ్యాడు. దాంతో



విజయం ఒక బంతికి ఒక పరుగు అన్నట్లుగా మారిపోయింది. సూపర్ ఓవర్‌కు చేరుతుందేమో అని అంతా అనుకున్నారు. హర్షల్ పటేల్ వేసిన చివరి బంతిని ఆవేశ్‌ఖాన్ కొట్టలేకపోయాడు. దాంతో బంతి కీపర్‌చేతిలోకివెళ్లింది. అయితే దినేశ్‌కార్తీక్ బంతిని క్యాచ్‌చేయడంలో విఫలం అయ్యాడు. ఫంబుల్ అవడం, నిదానంగా బంతిని తీసుకుని వికెట్లవైపునకు విసిరాడు. అప్పటికే ఇరువురు బ్యాటర్లు కూడా క్రీజులోకి చేరారు. దాంతో ఉత్కంఠభరిత పోరులో లక్నోసూపర్‌జెయింట్స్ ఒకే ఒక్కపరుగుతో విజయం సాధించింది.

# మహిళలపై అఘాయిత్యం..ఇద్దరు కీచకులకు జైలు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** తమకు పరిచయం వున్న మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడిన ఇద్దరు కీచకులకు షీ బృందాల పోలీసులు జైలుకు తరలించి న ఘటన ఇది. దీనికి సంబంధించిన వివరాలను అదనపు పోలీసు కమిషనర్ (క్రైం అండ్ సిట్) ఏ.ఆర్ శ్రీనివాస్ సోమవారం మీడియాకు వెల్లడించారు. మొదటి ఘటనలో రంగారెడ్డి జిల్లా కందుకూరుకు చెందిన ప్రదీప్‌రెడ్డి (24) అనే యువకుడు తనకు పరిచయం వున్న యువతితో సన్నిహితంగా వుంటూ తన ఇంట్లో పార్టీ వుందని పిలిచి కూల్ డ్రింక్‌లో మత్తుమందు కలిపి ఆమె స్పృహ కోల్పోయేలా చేశాడు. అనంతరం ఆమెను వివస్త్రను చేసి వీడియో తీసి బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు గుంజసా గాడు. దీనిపై బాధితురాలు షీ బృందాలకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన షీ బృందాల పోలీసులు నిందితుడు ప్రదీప్ రెడ్డిని అరెస్టు చేసి కోర్టులో హాజరు ప రిచారు. అనంతరం న్యాయమూర్తి ఆదేశాల మేరకు నిందితుడిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా రెండవ ఘటనలో మణికొండకు చెందిన గౌతం వినయ్ (26) అనే యువకుడు తనతో స్నేహంగా వున్న యువతిని ప్రేమ పేరుతో వంచించి గర్భవతిని చేశాడు. అనంతరం ఆమెను పెళ్లి చేసుకోకుండా గర్భస్రావం చేయించాడు.



సోమవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు, పక్కన మంత్రి ఎర్రవెల్లి దయాకర్‌రావు తదితరులు

## స్వతంత్ర వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

### సుప్రీం కోర్టులో కేసులు వేస్తే తప్ప బిల్లులు పాస్ అయ్యే పరిస్థితి లేదు

### గవర్నర్ రాష్ట్రప్రగతికి సహకరించకుండా మోకాలడ్డుతున్నారు : మంత్రి హరీష్‌రావు

**కొండపాక, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** కేంద్రం స్వతంత్ర వ్యవస్థలను రాజకీయంగా వాడుకుంటూ నిర్వీర్యం చేస్తుందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖమంత్రి తన్నీరు హరీష్‌రావు మండిపడ్డారు. సిద్దిపేట జిల్లా కుకునూర్‌పల్లి మండలం మంగోలు శివారులో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి ఎర్రవెల్లి దయాకర్‌రావుతో కలిసి మాట్లాడారు. అసెంబ్లీలో బిల్లులు పాస్ చేసిన 7 నెలల నుంచి గవర్నర్ ఆమోదించడం లేదని దీని వెనుక రాజకీయం ఏమిటి అనేది అందరికీ తెలుసన్నారు. సుప్రీం కోర్టులో కేసులు వేస్తే తప్ప బిల్లు పాస్ అయ్యే పరిస్థితి లేదన్నారు. రాష్ట్ర ప్రగతిని అడ్డుకోవడానికి కేంద్రసర్కారు కుట్రలు చేస్తుందన్నారు. ఫారెస్ట్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తే అ బిల్లును అడ్డుకొని రాష్ట్రపతి పరిశీలనకు పంపడం ఏమిటని ఇది ప్రగతిని అడ్డుకోవడం కాదా అన్నారు. కామన్ రిక్రూట్మెంట్ ద్వారా ఉద్యోగాలు ఇస్తామంటే 7నెలలు అపి ప్రస్తుతం రాష్ట్రపతి పరిశీలనకు పంపడం సరికాదన్నారు. బీహార్,జార్ఖండ్ రాష్ట్రాలలో 1961నుంచి కామన్ రిక్రూట్మెంట్ బోర్డులుఉన్నాయన్నారు. గవర్నర్ చర్యలను తెలంగాణ సమాజం అసహించుకుంటుం దన్నారు. గవర్నర్ రాష్ట్ర ప్రగతికి సహకరించడం మాని మోకాల్లడ్డం పెడుతున్నారని మండిపడ్డారు. సరైన సమయంలో కేంద్రానికి తెలంగాణ సమాజం గుణపాఠం చెబుతుందన్నారు. మూడుబిల్లులు పాస్ చేసినందులకు గవర్నర్‌కు మంత్రి కృతజ్ఞతలుతెలిపారు. సమావేశంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, డీసీసీబీచైర్మన్ చిట్టిదేవేందర్‌రెడ్డి,గ్రంథాలయ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంపిపి ర్యాగలసుగుణ, వైస్‌ఎంపిపి దేవి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకా హత్య కేసు: హైకోర్టులో అవినాష్ రెడ్డి మరో పిటిషన్

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కడప ఎంపి అవినాష్ రెడ్డి తెలంగాణ హైకోర్టులో మరో పిటిషన్ దాఖలు చేశారు. గత నెల 14వ తేదీన సిబిఐ అధికారులు తనను విచారించిన సమయంలో తీసిన ఆడియో, వీడియోను కోర్టుకు సమ ర్పించేలా చూడాలని ఆయన తన పిటిషన్‌లో కోరారు. తనను సిబిఐ అధికారులు విచారించే సమయంలో ఆడియో, వీడియో రికార్డింగ్ చేసేలా చూడాలని, వీటిని ఎప్పటికప్పుడు కోర్టుకు ఇచ్చేలా చూడాలని ఆయన తన పిటిషన్‌లో కోరారు.

## నష్టాల్లో మార్క్‌ఫెడ్

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** తెలంగాణ సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్‌కు (మార్క్‌ఫెడ్) నష్టాలు వెంటాడుతున్నాయి. ప్రతీ ఏటా మార్క్‌ఫెడ్ మొక్కజొన్న, కంది, పెసర, మినుము, శనగలు, పొద్దుతిరుగుడు, జొన్నలు తదితర వాటిని మద్దతు ధరకు కొనుగోలు చేస్తోంది. అయితే ఈ పంట ఉత్పత్తుల సేకరణలో వస్తున్న నష్టాలను ప్రభుత్వం సర్దుబాటు చేయకపోవడంతో తొమ్మిదేళ్లలో నష్టాలు పెరుగుతూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో వివిధ పంటల సేకరణకు సంబంధించి మార్క్‌ఫెడ్‌కు 2,100 కోట్ల నష్టం వాటిల్లింది. కాగా రాష్ట్రం ఏర్పాటు అయినప్పటి నుండి మొక్కజొన్నలను కొనుగోలు చేసిన మార్క్‌ఫెడ్ రెండేళ్ల నుండి దాన్ని నిలిపివేసింది. అలాగే 2022-23 వానాకాలంలో కంది,జొన్నలు, పెసర, మినుము, శనగలు తదితర పంట ఉత్పత్తులను సేకరణ చేయ లేదు. ప్రస్తుత యాసంగి లో కేంద్రం అనుమతించిన మేరకు 45వేలటన్నుల శనగల సేకరణ చేపట్టింది.

## రూ.4 వేల కోట్లతో రెండు ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టులు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** దేశంలో రెండు ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ నిర్ణయించింది. ఈ రెండు ప్రాజెక్టుల నిమిత్తం దాదాపు 4,071 కోట్ల రూపాయల మేర పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చినట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఈ రెండు ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టుల్లో ఒకటి ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు విండ్ ఎనర్జీ జోన్, సోలార్ ఎనర్జీ జోన్‌లో పార్ట్ ఎ, పార్ట్ బి కింద 3,546.94 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఆమోదం లభించింది.

## కొనసాగుతున్న జెఇఇ మెయిన్ పరీక్షలు

### 15 వరకు కొనసాగనున్న రెండో విడత పరీక్షలు

### 9.40 లక్షల మంది దరఖాస్తు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** దేశంలోని ఐఐటీ, ఎన్ఐటీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఈఈ) మెయిన్-2023 రెండో విడత పరీక్షలు దేశ వ్యాప్తంగా కొనసాగుతున్నాయి. ఈ నెల 6 నుంచి ప్రారంభమైన పరీక్షలు దేశంలోని 330 నగరాల్లోన ఈ నెల 15 వరకు కొనసాగనున్నాయి. జేఈఈ మెయిన్ మొదటి విడత కంటే రెండో విడతలో దరఖాస్తులు ఎక్కువ వచ్చాయి. జనవరిలో జరిగిన జేఈఈ మెయిన్ పరీక్షలకు 8.60 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న రెండో విడతకు 9.40 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 6, 8, 10 తేదిల్లో జరగాల్సిన పరీక్షలు ముగిశాయి. 11, 12, 13, 15 తేదిల్లో జరగాల్సిన పరీక్షలు మిగిలి ఉన్నాయి. జేఈఈ మొదటి విడత, రెండో విడతలో వచ్చిన స్కోర్‌లో ఉత్తమమైన దాన్ని పరిగణనలోకి తీసుకొని ఆలిండియా ర్యాంకులను కేటాయిస్తారు. సామాజిక వర్గాల వారీగా కటాఫ్ మార్కులను కేటాయిస్తారు. కటాఫ్ మార్కుల ఆధారంగా జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు 2.50 లక్షల మందిని అర్హులుగా ప్రకటించనున్నారు.

## టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన హాష్ ఆయిల్ స్మగ్లర్లు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులకు ఇద్దరు హాష్ ఆయిల్ స్మగ్లర్లు దొరికిపోయారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి పది సీసాలలో వున్న 71 గ్రాముల హాష్ ఆయిల్‌ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి గుమ్మి చక్రవర్తి సోమవారం మీడియాకు వెల్లడించారు. ఓల్డ్ బోయిన్‌పల్లికి చెందిన నవీన్ అలియాస్ చిన్నా బ్యాండ్ మేళంలో సభ్యుడుగా వున్నాడు. అయితే ఇందులో వచ్చే ఆదాయం కుటుంబ పోష ణకు సరిపోక పోవడంతో దారితప్పాడు. ఇదే సమయంలో చెడు వ్యసనాలకులోనై హాష్ ఆయిల్ స్మగ్లర్‌గా మారాడు. విజయవాడలో తనకు పరిచయం వున్న ఓ వ్యక్తి ద్వారా హాష్ ఆయిల్‌ను ఇతను తెప్పించి దానిని అధిక ధరకు హైదరాబాద్‌లో తనకు బాగా నమ్మకం వున్న వారికి అమ్మేవాడు. ఈ క్రమంలో అంబర్‌పేట్‌లోని వడ్డెరబస్తీకి చెందిన సాయిరాం అనే వ్యక్తిని తన వెంట కలుపుకుని అతనితో కలిసి హాష్ ఆయిల్‌ను అమ్మసాగాడు. ఇటీవల విజయవాడ నుంచి పది సీసాల హాష్ ఆయిల్‌ను నవీన్ తెప్పించి అందులో ఐదు సీసాలను సాయిరాంకు ఇచ్చాడు. మిగతా వాటిని తన వద్ద వుంచుకున్నాడు. కాగా దీని గురించి పక్కా సమాచారం అందుక్న తూర్పు మ ండల టాస్క్‌ఫోర్స్ ఇన్ స్పెక్టర్ సంతోష్ కుమార్ నేతృత్వంలోని పోలీసు బృందం ఆదివారం నిఘా వుంచగా మొదట అంబర్‌పేట్‌లోని వడ్డెరబస్తీలో సాయిరాం ఐదు సీసాల హాష్ ఆయిల్‌తో దొకికిపోగా ఆ తరువాత నవీన్ మరో ఐదు సీసాల హాష్ ఆయిల్‌తో పట్టుబడ్డాడు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం నల్లకుంట పోలీసులకు అప్పగించారు.

## 13 నుంచి 18 కేంద్రాల్లో ఎస్ఎస్‌సి మూల్యాంకనం

### నేటితో ముగియనున్న టెన్త్ ప్రధాన పరీక్షలు

### సామాన్యశాస్త్రం పరీక్షలో 7 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతన్న ఎస్ఎస్‌సీ పరీక్షల జవాబు పత్రాల మూల్యాకంనం ఈ నెల 13నుంచి ప్రారంభం కానుంది. రాష్ట్రవ్యాప్తంగా 18 కేంద్రాల్లో మూల్యాంకనాన్ని నిర్వహించనున్నారు. గత ఏడాది 12 కేంద్రాల్లో మూల్యాంకనం నిర్వహించగా ఈ ఏడాది అదనంగా మరో 6 కేంద్రాల్లో కలిపి మొత్తం 18 కేంద్రాల్లో నిర్వహించనున్నారు. ఈ ఏడాది నుంచి ఎస్ఎస్‌సీ విద్యార్థులకు 11 పేపర్లకు బదులుగా కేవలం 6 పేపర్లతోనే పరీక్షలను నిర్వహించగా వాటికి సంబంధించిన జవాబుపత్రాల మూల్యాంకనం ప్రక్రియను వారం రోజుల్లో అంటే 20 లోపు పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ ఇప్పటికే డీఈవోలకు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎస్‌సీ పరీక్షలకు 4,64,620 మంది దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఈ నెల 3 నుంచి ప్రారంభమైన 10వ తరగత పరీక్షలు నేటి(మంగళవారం)తో ముగియనున్నాయి. నేటితో ప్రధాన పరీక్షలు ముగియనున్నప్పటికీ 12న ఓఎస్ఎస్‌సీ సంస్కృతం, అరబిక్ పేపర్-1, ఒకేషనల్ కోర్సు థియరీ పరీక్ష, 13న ఓఎస్ఎస్‌సీ సంస్కృతం, అరబిక్ పేపర్-2 పరీక్షలతో మొత్తం ఎస్ఎస్‌సీ పరీక్షలు పూర్తి కానున్నాయి. సోమవారం జరిగిన సామాన్య శాస్త్రం పరీక్షకు 3 గంటలపాటు కాకుండా 3గంటల 20నిమిషాల సమయం కేటాయించారు. ఉదయం 9.30 గంటలకు ప్రారంభమైన పరీక్ష మధ్యాహ్నం 12.50 గంటలకు ముగిసింది. సోమవారం జరిగిన సామాన్యశాస్త్రం పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 99.61 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 7 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదైనట్లు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ లింగయ్య ఒకప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో ఒక ఇన్విజిలేటర్‌ను సస్పెండ్ చేసినట్టు చెప్పారు. అలాగే విధులు నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు హన్మకొండ జిల్లాలో ఒక సీఎస్‌ను, ఒక డిపార్ట్‌మెంటల్ అధికారిని విధుల నుంచి తప్పించినట్టు తెలిపారు. నేడు(మంగళవారం) సాంఘీక శాస్త్రం పరీక్ష యధావిధిగా 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటలవరకు కొనసాగనుంది.

## 3 లక్షలు దాటిన ఎంసెట్ దరఖాస్తులు

### గత ఏడాది కంటే పెరిగిన సంఖ్య

### అపరాధ రుసుం లేకుండా ముగిసిన గడువు

### రూ. 5000 అపరాధ రుసుంతో మే 2 వరకు అవకాశం

### ఇప్పటి వరకు 3,05,185 మంది దరఖాస్తు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం నిర్వహిస్తున్న ఎంసెట్-2023కి దరఖాస్తులు 3లక్షలు దాటాయి. అపరాధ రుసుంతో గడువు ముగిసిన సోమవారానికే గత ఏడాది కంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. గత ఏడాది అపరాధరుసుంతో దరఖాస్తు గడువు ముగిసే నాటికి 2,66,714 మందిదరఖాస్తు చేసుకున్నారు. కానీ సోమవారంతో అపరాధ రుసుం లేకుండా దరఖాస్తు గడువు ముగిసిన సమయానికే 3,05,185 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ సంఖ్య అపరాధ రుసుంతో కలిపితే ఇంకా పెరిగే అవకాశం ఉంది. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లోని ఇంజనీరింగ్ కోర్సులతోపాటు.. అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎంసెట్-2023కి సోమవారం సాయంత్రం వరకు 3,05,185 మంది దరఖాస్తు చేసుకున్నట్టు ఎంసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో ఇంజనీరింగ్‌కి 1,95,515 మంది దరఖాస్తు చేసుకోగా అగ్రికల్చర్,ఫార్మసీకి 1,08,457మంది తమ దరఖాస్తులను అప్‌లోడ్ చేసినట్టు కన్వీనర్ తెలిపారు.ఇంజనీరింగ్‌తోపాటు. అగ్రికల్చర్ ఫార్మసీ పరీక్షలు రెండింటికి కలిపి 333మంది దరఖాస్తుచేశారు. ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు ఫీజు రూ.500గా నిర్ణయించగా, ఇతరులకు రూ.900గా నిర్ణయించారు. ఎస్సీ,ఎస్టీ, దివ్యాంగులు విద్యార్థులు రెండు పరీక్షలను రాయాలనుకుంటే రూ. 1000 చెల్లించాలని అదేఇతరులు రెండు పరీక్షలను రాయాలనుకుంటే మాత్రం రూ.1800 చెల్లించాలని సూచించారు. అపరాధ రుసుం లేకుండా సోమవారంతో గడువు ముగిసింది. అపరాధ రుసుం రూ. 250తో నేటి(మంగళవారం) నుంచి ఏప్రిల్ 15 వరకు రూ. 500తో ఏప్రిల్ 20 వరకు, రూ. 2500తో ఏప్రిల్ 25 వరకు, రూ. 5000 అపరాధ రుసుంతో మే 2 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఏప్రిల్ 30 నుంచి విద్యార్థులు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను మే 10, 11 తేదిల్లో నిర్వహించనున్నారు. ఇంజనీరింగ్ పరీక్షలను మే 12 నుంచి 14 వరకు రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు.

## తెలంగాణలో తగ్గిన మామిడి విస్తీర్ణం

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** ప్రకృతి వైపరీత్యాలు, ప్రభుత్వ ప్రోత్సాహం లేకపోవడం వంటి కారణాలతో తెలంగాణలో మామిడి తోటల పట్ల రైతాంగం ఆసక్తి కనపరచడం లేదు. ఫలితంగా రాష్ట్రంలో మామిడి తోటల విస్తీర్ణం గణనీయంగా తగ్గుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల ఎకరాల్లో మామిడి తోటలు ఉండగా, ఇప్పుడవి 3 లక్షల ఎకరాకు పడిపోయాయి. వాతావరణంలో చోట చేసుకుంటున్న మార్పుల వల్ల మామిడి చెట్లకు పూత, పిందె నిలవడం లేదు. చెట్టు ఒక ఏడాది కాస్తే, మరో ఏడాది కాయడం లేదు. ఒక వేళ పిందెలు నిలబడినా అకాల వర్షాలు, వడగండ్లు, ఈదురుగాలులతో పూత, పిందె, కాయలు పడిపోవడం, చెట్లు విరిగిపోవడం, అన్నీ బాగున్నా తెగుళ్లు వ్యాపించడం, మరోవైపు కోతల బెడద కూడా ఎక్కువ కావడంతో మామిడి రైతులు భారీగా నష్టాలను చవిచూస్తున్నారు. వీటన్నింటినీ అధిగమించిన తదుపరి చివరకు ఎంతోకొంత దిగుబడి వచ్చినా వాటిని అమ్ముకునేందుకు మార్కెటింగ్ సౌకర్యాలు లేక గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీంతో ఇతర రాష్ట్రాల్లోని కర్నూల్, బీదర్, గుల్బర్గా, నాగ్‌పూర్ తదతర మార్కెట్లకు మామిడి కాయలను తరలించినా అక్కడికి తీసుకెళ్లాక ధర ఉంటే లాభం వస్తుండగా, లేదంటే నష్టమే మిగులు తోందని రైతులు నిరాస చెందుతున్నారు. మరోవైపు మామిడి రైతులకు ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రోత్సాహకాలు అందడం లేదు. దీంతో మామిడి రైతులు నష్టాల పాలవుతుండటంతో చివరకు తోటలను తీసేస్తున్నారు. దీనికి బదులుగా మామిడి రైతులు పామాయిల్ తదితర పంటలను సాగు చేస్తున్నారు.

## ప్రధాని మోడీ మద్దతు లేకుండా అదానీ వ్యాపారమే లేదు: నారాయణ

### నెల రోజులపాటు సాగే బిజెపికి హటావో.. దేశ్‌కి బచావో యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



సోమవారం హైదరాబాద్‌లో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నారాయణ తదితరులు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** రైళ్లు, రైల్వేస్టేషన్లు, పోర్టులను ప్రజా సొమ్ముతో అభివృద్ధి చేసిన తరువాత.. వాటిని కార్పొరేట్ శక్తులకు అమ్మేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ విమర్శించారు. మోడీ మద్దతు లేకుండా అదానీ వ్యాపారమే లేదన్నారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఈ నెల 14 నుంచి మే 15 వరకు చేపట్టనున్న బీజేపీకి హటావ్.. దేశ్‌కి బచావో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్దూమ్ భవన్‌లో సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబశివరావుతో కలిసి సోమవారం హైదరాబాద్‌లో నారాయణ ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లా డుతూ లాభాలను చూపించి, ప్రైవేటుపరం చేసేందుకే కేంద్ర ప్రభుత్వం వందేభారత్ రైలును తీసుకొచ్చిందని విమర్శించారు. ఒకవైపు ఎయిర్ ఇండియాను ప్రైవేటుపరం చేసి.. మరోవైపు ప్రజాసొమ్ముతో వంద ఎయిర్ పోర్ట్‌లను ఎవరికోసం నిర్మిస్తున్నారని మోడీ ప్రభుత్వాన్ని నారాయణ నిలదీశారు. ఎయిర్‌పోర్టులను కూడా కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు.

రూ. 15 లక్షల కోట్ల ఆస్తులు కలిగిన బీఎస్ఎన్ఎల్ సంస్థకు కేవలం రూ. 35 కోట్ల అప్పును కూడా కేంద్రం ఇవ్వలేదని విమర్శించారు. ప్రధాని పదవికి చదువుకు సంబంధం లేకపోయినా చదువుకున్న డిగ్రీ అంశంలో కూడా మోడీ అబద్ధాలు చెబుతూ అనైతికంగా వ్యవహరిస్తూ ప్రధాని స్థాయిని దిగజార్చుకున్నారని నారాయణ మండిపడ్డారు. అదానీ బంగారు చిలక అని.. కూపీలాగితే మోడీ, అమిత్ షాలు బయటకు వస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ప్రధాని మోడీ అవినీతి గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.

దేశాన్ని సర్వనాశనం చేస్తున్న మోడీలాంటి ప్రధానిని తానెప్పుడు చూడలేదన్నారు. పేపర్ లీకేజీ కేసులో అరెస్ట అయిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ లాంటి దొంగల ముఠాకు మోడీ నాయకునిగా వ్యవహరిస్తూ.. నేను ఉన్నా.. గో హెడ్ అని మోడీ అంటున్నారని కూనంనేని విమర్శించారు. ఈ నెల 14 నుంచి వచ్చే నెల 15 వరకు బీజేపీ హటావో.. దేశ్ కి బచావో నినాదంతో చేపట్టనున్న ప్రజల వద్దకు సీపీఐ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు.

## రైల్వేల అభివృద్ధికి సహకరించని టిఎస్ సర్కార్

### కేంద్రం నిధులు ఇస్తున్నా రాష్ట్ర వాటా విడుదలలో జాప్యం

### బిఆర్ఎస్‌పై విరుచుకుపడిన బిజెపి సీనియర్ నేత గూడూరు నారాయణరెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రాజెక్టుల అమలు విషయంలో తెలంగాణాకు కేంద్రం సాయంపై ప్రజలను మోసం చేయడం మానుకోవాలని బిజెపి సీనియర్ నేత గూడూరు నారాయణరెడ్డి ప్రభుత్వానికి సూచించారు. సోమవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులకు కేంద్రం సహాయం చేస్తుందని టిఎస్ ప్రభుత్వం తన బాధ్యతలను పూర్తిచేయడంలో బాధ్యతారాహిత్యంగా అసత్య ప్రచారం చేస్తుందని వాస్తవాలను కప్పిపుచ్చుతోందని ఆయన ఆరోపించారు. రైల్వే ప్రాజెక్టులకు మ్యాచింగ్ గ్రాంట్‌లు విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై అనవసరంగా ఆరోపణలు చేస్తోందన్నారు. ఎంఎంటిఎస్ ఫేజ్ 2 కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.544 కోట్లు ఇవ్వాల్సి ఉండగా, రాష్ట్ర ఇప్పటి వరకు రూ.279 కోట్లు మాత్రమే విడుదల చేసిందన్నారు. ఇన్నాళ్లు నిధుల విడుదల కోసం కేంద్రం లేఖలు పంపుతున్నా తెలంగాణ ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని ఇది సూచిస్తుందన్నారు. రైల్వే ప్రాజెక్టుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇంకా రూ.986 కోట్లు డిపాజిట్ చేయాల్సి ఉందన్నారు. ప్రాజెక్టులను చేపట్టేందుకు మొత్తం రూ.7350 కోట్లు అంచనా వేయగా, టిఎస్ ప్రభుత్వం రూ.2265 కోట్లు జమ చేయాల్సి ఉందన్నారు. వాస్తవాలు ఇలా ఉండగా, ప్రాజెక్టులు అమలులో జాప్యంపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై పదేపదే ఆరోపణలు చేస్తుందన్నారు. మ్యాచింగ్ గ్రాంట్‌లను జమ చేయడంలో రాష్ట్రంలో అడ్డుపెడుతుంటే, రైల్వేలు ప్రాజెక్టులు ఎలా పూర్తి చేస్తారని ప్రశ్నించారు.మరోవైపు రాయదుర్గంనుంచి ఇంటర్నేషనల్ ఎయిర్‌ఫోర్టు వరకు రూ.6250 కోట్లతో మెట్రో రైలును నిర్మిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిందన్నారు. ఎంఎంటిఎస్ ఫేజ్ 2కి రూ.544 కోట్లు చెల్లించలేదని ప్రభుత్వం రూ.6250కోట్లు ఎట్లా భరిస్తుందన్నారు. ఇది ప్రజలను మోసం చేయడం తప్ప మరొకటికాదు, వేల కోట్ల రూపాయల విలువైన వాగ్ధానాలు, ప్రాజెక్టులను తుంగలో తొక్కి వాటిని మరిచిపోవడం టిఎస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నారు. ఎయిర్‌ఫోర్టును వినియో గించుకునే ప్రయాణికుల సంఖ్యచాలా తక్కువగాఉంటుందని, ఎయిర్‌పోర్టు మెట్రోరైలు ప్రాజెక్టు ఆచరణ సాధ్యంకాదన్నారు. ప్రాజెక్టు ప్రారంభించిన తరువాత హైదరాబాద్ మెట్రో రైలునిర్వహణ వ్యయంతో 25శాతం కూడా ఉండగపోవచ్చునన్నారు. మంత్రికెటిఆర్ ఉద్దేశ్యపూర్వకంగా భారీప్రాజెక్టులు ప్రకటిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. కానీ రాష్ట్రఆర్థిక పరిస్థితి, ప్రాజెక్టుల నిర్వహణలో దానిసమర్థత వంటివాస్తవాలు ఈ వాగ్ధానాలను తుంగలో తొక్కులో తొక్కుతున్నారన్నారు.

## కన్నకుమార్తెలకు విషమిచ్చిన కసాయి తండ్రి

### ఆస్పత్రికి తరలిస్తుండగా పెద్దకూతురు మృతి

**పాలకుర్తి ప్రభాతవార్త :** కన్న కూతర్లను కడతేర్చడానికి కన్న తండ్రే విషమిచ్చిన దారుణ సంఘటన జనగామ జిల్లా జానకిపురం గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలో జానకిపురం గ్రామానికి చెందిన గుండె శ్రీను,ధనలక్ష్మీలకు ముగ్గురు సంతానం పెద్ద కుమార్తె నాగప్రియ(9),చిన్న కుమార్తె నందిని(5), రక్షిత్ తేజ్(4)లు కలరు వృత్తి రీత్యా శ్రీను తాపీ మేస్త్రీ పని చేస్తుంటాడు. మధ్యానికి బానిస అయిన శ్రీను రోజు భార్య ధనలక్ష్మీని వేధిస్తుండేవాడు. అతనిపై తన భార్య పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వగా జైలు శిక్షను అనుభవించి బెయిల్‌పై విడుదల అయ్యాడు. గ్రామ పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ చేసుకుని తన కుటుంబాన్ని మంచిగా పోషించుకుంటాను అని ఒప్పుకుంటాడు. ఇందుకు ధనలక్ష్మీ తన ముగ్గురు సంతానం కలిసి శ్రీను దగ్గరే ఉంటున్నారు. ఈ నెల 6న మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో శ్రీను కూల్‌డ్రింక్, చికెన్ కూరలో పురుగుమందును కలిపి ఏమీ తెలియనట్టు తన కుమార్తెలకు తినిపించాడు. అది తిన్న ఇద్దరు కుమార్తెలు వాంతులు విరేచనాలతో అస్వస్థతకు గురవుతారు. ధనలక్ష్మీ వారిని జనగామ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం చేయించాలని సూచించగా వరంగల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ పెద్దకుమార్తె నాగప్రియ సోమవారం మృతి చెందింది. చిన్నకూతురు నందిని ఆరోగ్యంకూడా విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ గాంధీఆస్పత్రికి తరలించారు.శ్రీను భార్య ధనలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



న్యూఢిల్లీలో ప్రదర్శనను తిలకిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

## ఫైన్ ప్రదర్శనలో ఆకట్టుకున్న జిల్లా విద్యార్థినిల ప్రదర్శనలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రం (ఆర్‌బిసిసి) ఢిల్లీ వేదికగా 4 రోజుల పాటు నిర్వహిస్తున్న ప్రతిష్ఠాత్మక ఫైన్ ప్రదర్శనలో జిల్లా విద్యార్థినిల ఎగ్జిబిట్స్ విశేషంగా ఆకట్టుకున్నాయని జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి తెలిపారు. రాష్ట్రపతి భవన్‌లో ఎన్ఐఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్రపతి ద్రౌపదిముర్ము చేతుల మీదుగా ప్రతిష్టాత్మక ఫెస్టివల్ ఆఫ్ ఇన్నోవేషన్ అండర్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ 2023 కార్యక్రమం సోమవారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా తెలంగాణ స్టాల్స్‌ను రాష్ట్రపతి ప్రత్యేకంగా తిలకించారు. జిల్లాకు చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చందనాపూర్ విద్యార్థిని దాసరి హర్షిత, అల్లూర్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మ్యాల పూజశ్రీల ప్రదర్శనలను తిలకించి రాష్ట్రపతి ఈ మేరకు ఎగ్జిబిట్ వివరాలను విద్యార్థినిలను అడిగితెలుసుకున్నారు. రాష్ట్రంలోని ఈ ప్రదర్శనలో మొత్తం 8మంది పాల్గొంటుండగా ఉమ్మడి కరీంనగర్‌జిల్లా నుంచి ఈ ఇరువురు విద్యార్థినిలు హాజరవుతున్నారు. జిల్లాకలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ ఫైన్‌లో పాల్గొంటున్న విద్యార్థినిలకు, ఉపాధ్యాయ బృందానికి సోమవారం ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్‌రావుతోపాటు గైడ్ టీచర్ సంపత్ కుమార్ తదితరులున్నారు.



## టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

### నిరుద్యోగులకు ప్రభుత్వం భరోసా కల్పించాలి

### ఏఐఎస్ఎఫ్ నిరసన దీక్షలో వక్తలు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) నిర్వహించిన పోటీ పరీక్షల పేపర్ లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) నిర్వహించిన నిరసన దీక్షలో పాల్గొన్న వక్తలు డిమాండ్ చేశారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ అంశంపై ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ నాయకత్వంలో హిమాయత్‌నగర్‌లో నిరసన దీక్ష చేపట్టారు. దీక్షకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మద్దతు ప్రకటించి నిరసన దీక్షలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని 30 లక్షల మంది నిరుద్యోగులకు భరోసా కల్పించేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. టెన్త్ పేపర్ లీకేజీలో ఏ1గా ఉన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎంపీ బండి సంజయ్‌పై న్యాయ విచారణ జరిపించి పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేసి.. క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కూనంనేని డిమాండ్ చేశారు. దీక్షకు మద్దతు తెలిపిన సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా విద్యా కాషాయీకరణ, కార్పొరేటీకరణకు దోహద చేసే విధంగా నూతన జాతీయ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి బలహీన వర్గాలకు విద్యను దూరం చేసే కుట్రలను బీజేపీ చేస్తోందని మండిపడ్డారు. సినీ నటుడు, దర్శక, నిర్మాత ఆర్ నారాయణ మూర్తి దీక్షకు సంఘీభావం తెలిపి మాట్లాడుతూ విద్యార్థులే దేశానికి భవిష్యత్తు అన్నారు. వారి జీవితాలతో ప్రభుత్వాలు చెలగాటం ఆడటం దారుణమన్నారు. సమస్యలు పరిష్కరిం చుకోవడానికి పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ చేపట్టిన దీక్షకు ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, పీడీఎస్‌యూ, పీడీఎస్ యూ(విజృంభణ) సంఘాలు మద్ధతు ప్రకటించాయి.

## టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన గంజాయి, చరస్ స్మగ్లర్

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మాదకద్రవ్యాల స్మగ్లర్ల ఆగడాలు ఆగడం లేదు. ఓవైపు పోలీసు, అబ్కారీ శాఖ అధికారులు వరుసగా మాదకద్ర వ్యాల స్మగ్లర్లను అరెస్టు చేస్తున్నా మరోవైపు కొత్తవారు వస్తూనే వున్నారు. ఈ క్రమంలోనే తూర్పు మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఓ స్మగ్లర్‌ను అరెస్టు చేసి అతని వద్ద నుంచి 183 గ్రాముల చరస్, 340 గ్రాముల గంజాయిని జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి గుమ్మి చక్రవర్తి సోమవారం మీడియాకు వెల్లడించారు. శివార్లలోని కాటేదాన్‌కు చెందిన సయ్యద్ షర్ఫుద్దీన్ (23) కొంత కాలంగా చరస్, గంజాయిని స్మగ్లింగ్ చేయసాగాడు. మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌కు చె ందిన ఇతను కొంతకాలం క్రితం హైదరాబాద్‌కు మకాం మార్చి మాదకద్రవ్యాల స్మగ్లర్‌గా మారాడు. మొదట మాదకద్రవ్యాలకు బానిసగా మారిన ఇతను ఆ తరువాత స్మగ్లర్ అవతారం ఎత్తాడు. స్థానికంగా వుండే స్మగ్లర్ల నుంచి వీటిని కొంటూ అధిక ధరకు ఇతరులకు అమ్మసాగాడు. ఏడాది క్రితం ఓసారి ఇతను రాంగోపాల్‌పేట్ పోలీ సులకు మాదకద్రవ్యాల కేసులో అరెస్టయి జైలుకు వెళ్లాడు. జైల్లో వున్న తరుణంలో అక్కడ పరిచయం అయిన మహారాష్ట్రకు చెందిన మాదకద్రవ్యాల స్మగ్లర్లతోనూ పరి చయం పెంచుకుని వారితోనూ నేరాలు చేయసాగాడు. తాజాగా ఇతను మహారాష్ట్రలోని తనకు పరిచయం అయిన స్మగ్లర్ల నుంచి గంజాయి, చరస్ వంటి మాదకద్రవ్యా లను తక్కువ ధరకు కొనుగోలు చేసి వాటిని కాటేదాన్, మైలార్‌దేవుపల్లిలో ఎక్కువ ధరకు అమ్మసాగాడు. కాగా ఇతని గురించి పక్కా సమాచారం అందుక్న తూర్పు మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్ నేతృత్వంలోని పోలీసు బృందం ఆదివారం నిఘా వుంచగా కాటేదాన్‌లో దొరికిపోయాడు. ఈ సందర్భంగా ఇతని వద్ద వన్న 183 గ్రాముల చరస్, 340 గ్రాముల గంజాయిని, రెండు తుకం యంత్రాలను జప్తు చేశారు. వీటి విలువ నాలుగు లక్షల 57 వేల రూపాయలుగా తేలింది. ప ట్టుబడ్డ నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం మైలార్‌దేవుపల్లి పోలీసులకు అప్పగించారు.

## హోటళ్లు, రెస్టారెంట్లు స్వచ్ఛ తాగునీటిని ఉచితంగా అందించాలి

### మున్సిపల్ శాఖ ప్రత్యేక కార్యదర్శి అరవింద్ కుమార్ ఆదేశం

**హైదరాబాద్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** గ్రేటర్ పరిధిలోని అన్ని హోటళ్లు, రెస్టారెంటు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, వీధి వ్యాపారులు తప్పని సరిగా జలమండలి సరఫరా చేసే తాగునీటిని, ఆర్ఓ వాటర్, శుద్ధి చేసిన నీటిని తప్పని సరిగాఉచితంగా అందించాలని ప్రభుత్వ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్ ఆదేశించారు. ఈమేరకు తగిన చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి కమిషనర్‌ను ఆదేశాలు జారీ చేశారు. ఒకవేళ హోటళ్లు,రెస్టారెంట్‌లలో తప్పనిసరి పరిస్థితుల్లో వాటర్ బాటిళ్లను సరఫరా చేస్తే ఆయా బాటిల్స్‌పై ముద్రించిన గరిష్ట ధరనుమాత్రమే వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



# ఐపిఎల్ పాయింట్లపట్టికలో రాజస్థాన్ రాయల్స్ నంబర్‌వన్!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌ప్రారంభం అయి పదిరోజులు గడిచింది. టోర్నీలోని పదిజట్లలో ఓ రెండు టీమ్స్ మినహాయిస్తే మిగిలిన జట్లన్నీ మూడేసి మ్యాచ్‌లు ఆడాయి. కానీ ఓరెండుజట్లు మాత్రం ఇంకా గెలుపు ప్రారంభించలేదు. పంజాబ్‌కింగ్స్‌పై గెలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ తొలి విజయంతో పాయింట్ల పట్టికలో ఖాతా తెరిచి చిట్టచివరిస్థానంనుంచి 8వ స్థానానికి వచ్చింది. రాజస్థాన్ రాయల్స్ పట్టికలో నంబర్‌వన్ స్థానంలో నిలవగా టోర్నీలోని పది జట్లు కనీసం ఒక్క మ్యాచ్‌లోనయినా ఓటమిని ఎదుర్కొన్నాయి. దాంతో ఏటీమ్‌ని కూడా ఫేవరేట్‌గాపరిగణించేపరిస్థితి లేదు. ఐపిఎల్ పాయింట్లపట్టికలో తొలతి ఆరుస్థానాల్లో రాజస్థాన్ రాయల్స్, కోల్‌కత్తా నైట్‌రైడర్స్, లక్నో సూపర్‌ఘెయింట్స్, గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్‌కింగ్స్,పంజాబ్‌కింగ్స్ జట్లు మూడేసి మ్యాచ్‌లు ఆడి రెండు విజయాలు ఒక ఓటమితో నిలిచాయి. దాంతో ఈ ఆరుజట్లు నాలుగేసి పాయింట్లతోనిలిచినా నెట్‌రన్‌రేట్‌లో తేడాలకారణంగా టాప్ ఆరుస్థానాల్లో కొనసాగుతున్నాయి. ఇక రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు రెండుమ్యాచ్‌లు ఆడి ఒక విజయంతో ఏడోస్థానంలో నిలవగా సన్‌రైజర్‌స హైదరాబాద్‌మూడు మ్యాచ్‌లు ఆడి రెండు ఓటములతో ఎనిమిదోస్తానంలో ఉంది. ఐదుసార్లు టైటిల్ విజేతగా నిలిచిన ముంబయి ఇండియన్స్‌మాత్రం రెండు మ్యాచ్‌లు ఆడి రెండింటిలోనూ ఓడింది. దాంతో ఆజట్టు తొమ్మిదవ స్థానానికి పరిమితం కాగా ఢిల్లీక్యాపిటల్స్‌మూడు మ్యాచ్లఉ ఆడి మూడింటా ఓటమి పాలయింది. చివరిస్థానంలో నిలిచింది. మే 20 వరకూ ఐపిఎల్ 2023 సీజన్‌లీగ్‌దశమ్యాచ్‌లు జరుగుతాయి. అప్పటికి పాయింట్ల పట్టికలో టాప్‌ఫోర్‌లోనిలిచిన జట్లు ప్లే ఆఫ్స్‌కి అర్హత సాధిస్తాయి. మిగిలిన ఆరుజట్లు ఇంటిబాట పట్టకతప్పదు. వచ్చేనెల 28వ తేదీ ఫైనల్‌మ్యాచ్ జరుగుతుంది. గత ఏడాది గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్‌రాయల్స్ జట్లుమధ్య ఫైనల్‌మ్యాచ్ అహ్మదాబాద వేదికగా జరిగింది. గుజరాత్ విజేతగా నిలిచింది. 2019 తర్వాత అన్నిజట్లు తమ సొంతగడ్డపై ఏడుమ్యాచ్‌లు, ప్రత్యర్థి సొంతగడ్డపై మిగిలిన ఏడు మ్యాచ్‌లు ఆడుతున్నాయి. లీగ్‌దశలోప్రతిజట్టు 14 మ్యాచ్‌లను ఆడనున్నది.

# మైబేబీ రింకూసింగ్.. షారూక్ పొగడ్తలు





**ముంబయి:** కోల్‌కత్తానైట్‌రైడర్స్ మ్యాచ్‌కు అనూహ్యరీతిలో విజయం తెచ్చిపెట్టిన రింకూసింగ్‌ను ఫ్రాంఛైజీ యజమాని బాలివుడ్ బాద్‌షా ప్రశంసలతో ముంచెత్తాడు. రింకూసింగ్‌తనకు కొడుకులాంటివాడని వ్యాఖ్యానించాడు. కెకెఆర్‌లో ఆతడు ప్రతి ఒక్కరికీ ఎంతో ఇష్టమైన ఆటగాడని ఎన్నో ఏళ్లుగా జట్టులో ఉన్నాడని, ప్రతి ఒక్కరూ ఆతడిని ఇష్టపడతారని అన్నాడు. తనకు ఇచ్చిన ఛాన్స్ సద్వినియోగంచేసుకునేందుకు తన ఒంట్లోనిప్రతి రక్తపు బొట్టును అణువణువులో దాడున్న శక్తిని వినియోగిస్తాడని ప్రశంసించాడు. టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్‌సింగ్ కోల్‌కత్తాజట్టుకు స్టార్‌రింకూసింగ్ అని ఆకాశానికి ఎత్తేసాడు. షారూక్‌ఖాన్ తన వ్యాఖ్యల్లో రింకూ మైబేబీ అంటూ ఆకాశానికి ఎత్తేశాడు. కెకెఆర్‌మాజీ ప్లేయర్‌కూడా రింకూ ఇన్నింగ్స్‌పై స్పందించి అంతటి ఒత్తిడిలో కూడా రింకూ వరుసగా ఐదు సిక్సర్లు బాదేశాడు. కఠిన పరిస్థితుల్లో ఇలాంటి ఇన్నింగ్స్ ఆడటం మామూలు విషయం కాదని, తను ఒక బంతిని మిస్‌చేసినా మ్యాచ్‌చేజారిపోయేది. కానీ తను అలా కానివ్వలేదని భజ్జీ ప్రశంసించాడు. దేశవాళి క్రికెట్‌లో సత్తాచాటిన లెఫ్ట్‌హ్యాండ్ బ్యాటర్ రింకూను కెకెఆర్‌కొనుగోలుచేసిఐపిఎల్‌లో ఛాన్స్ ఇచ్చింది.



# విజయ్‌శంకర్‌కు వరల్డ్‌కప్‌ఛాన్స్?

## సోషల్ మీడియాలో ఫ్యాన్స్ డిమాండ్

కోల్‌కత్తా: ఐపిఎల్ సీజన్‌లో కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ ఆల్ రౌండర్ విజయ్ శంకర్ బ్యాట్‌తో చెలరేగిపోయాడు. 18 ఓవర్లుముగిసేనాటికి 13 బంతుల్లో 22పరుగులతో క్రీజ్‌లో ఉన్న విజయ్‌శంకర్ చివరిరెండుఓవర్లలో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 19వ ఓవర్‌లో రెండుఫోర్లు, రెండు సిక్సులుబాదినశంకర్‌చివరిలో హ్యాట్రిక్‌సిక్స్‌లు బాదేసాడు. ఈక్రమంలో 21 బంతుల్లోనే అర్ధశతకం పూర్తిచేసుకున్న విజయ్‌శంకర్ మ్యాచ్‌ముగిసే సమయానికి 24 బంతుల్లో 63 పరుగులతో విజేతగా నిలిచాడు. అంటే చివరి 11 బంతుల్లో ఆతడు 41 పరుగులుచేసాడు. దీనితో గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లుముగిసేసమయానికి నాలుగు వికెట్లనష్టానికి 204 పరుగులుచేసింది. విజయ్‌శంకర్ కొంతకాలంగా మంచి ఫామ్‌లో ఉన్నాడు. రంజీట్రోఫీలో తొమ్మిది ఇన్నింగ్స్‌లో మూడు సెంచరీలు, రెండు అర్ధశతకాలు ఈ తమిళనాడు బ్యాటర్ బాదాడు. 483 పరుగులు చేసాడు.ఐపిఎల్‌లో ఇప్పటివరకూ మూడు ఇన్నింగ్స్‌లో 175 స్ట్రైక్‌రేట్‌తో 119 పరుగులుతీసాడు. దీనితోప్రపంచకప్‌లో ఆతడు ఆడే ఛాన్స్ ఉందని ఫ్యాన్స్ మీమ్స్ ట్వీట్లు వెల్లువెత్తించారు. ఈ ఏడాది భారత గడ్డపైనే వరల్డ్‌కప్ జరుగుతుండటంతో టీమిండియాలో ఖాళీగా ఉన్న నాలుగోస్థానంపై విజయ్‌శంకర్‌ను తీసుకోవాలని డిమాండ్లు వస్తున్నాయి.



# ఆఫీస్‌బేరర్స్ భత్యాలు పెంచిన బిసిసిఐ

**న్యూఢిల్లీ:** బిసిసిఐలోపనిచేసే ఆఫీస్ బేరర్స్‌భత్యాల పరంగా సంస్థ కీలకనిర్ణయం తీసుకుంది. విదేశీ పర్యటనలకువెళ్లే ఆఫీస్ బేరర్స్ భత్యా లను ఎంచింది. అలాగే ఫస్ట్‌క్లాస్ టికెట్‌తోప్రయాణించేందుకు అనుమతి నిచ్చింది. రోజువారి అలవెన్స్‌ను వెయ్యిడాలర్లకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. తాజాగా అపెక్స్ కౌన్సిల్ భేటీలో బిసిసిఐ ప్రతిపాదించినా ఇలాంటి సౌకర్యాలు గత ఏడాది అక్టోబరునుంచే అమలుకు తెచ్చింది. సుమారు ఏడేళ్ల తర్వాత రోజువారి అలవెన్స్‌ల్లో మార్పులుచేసింది. అంతకుముందు 750డార్లు ఉండే అలవెన్స్‌ను వెయ్యిడాలర్లకుపెంచింది. ఇక దేశంలో జరిగే సమావేశాలకు హాజరయ్యే బిసిసిఐ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారి, సంయుక్తకార్యదర్శి సహా ఆఫీస్ బేరర్లకు రోజుకు రూ.40వేల అలవెన్స్‌ను బిసిసిఐ చెల్లిస్తోంది. బిజినెస్ క్లాస్ టికెట్‌ప్రయాణ సదుపాయం కల్పిస్తుంది. వర్క్‌ట్రావెల్‌కోసం రోజుకు 30వేలు, సూట్‌రూమ్ బుక్‌చేసుకునే వెసులుబాటు ఉంది. ఐపిఎల్ ఛైర్మన్‌కు కూడా ఆఫీస్‌బేరర్స్ కేటగిరీలో అలవెన్స్‌లు వర్తిస్తాయి. బిసిసిఐ అపెక్స్ కౌన్సిల్, ఇండియన్‌క్రికెటర్స్ అసోసియేసన్ సభ్యులుకూడాత్రైమాసిక సమావేశాలకువెళితే రూ.40వేలు, విదేశీపర్యటనలకు వెళితే 500 డాలర్లను రోజువారి అలవెన్స్‌లుగా చెల్లిస్తుంది. ముగ్గురుసభ్యులున్న క్రికెట్ సలహా కమిటీ, పురుష మహిళా జట్లప్రధానకోచ్‌లు హాజరయ్యే ప్రతి సమావేశానికి రూ.3.5 లక్షలు ఇస్తుంది. సమావేశాలకోసం విదేశీ టూర్లు అవసరం లేనప్పటికీ ఒకవేళ వెళితే రోజుకు 400 డాలర్లుచెల్లిస్తారు. వీరంతా గౌరవ పదవుల్లో ఉండే ఆఫీస్ బేరర్ల కేటగిరీలోనికి వస్తున్నట్లు బిసిసిఐ వెల్లడించింది. బిసిసిఐ సిఇఒకు విదేశీపర్యటనకువెళితే 650 డాలర్లు, స్వదేశంలో అయితే 15 వేలు భత్యంగా చెల్లిస్తారు.


# మళ్లీ లవ్ ఇన్నింగ్స్ షురూ చేసిన శిఖర్‌ధావన్

**ఛండీఘర్:** ఐపిఎల్ 2023సీజన్‌లో సన్‌రైజర్స్‌తోజరిగిన మ్యాచ్‌లో ఓటమి చవిచూసినా అజేయంగా 99 పరుగులుచేసి తన సత్తాచూపించి మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డును గెలిచిన శిఖర్‌ధావన్ మళ్లీప్రేమలో పడ్డాడు. తన వ్యక్తిగత జీవితానికి




సంబంధించిన ఈ కీలక అంశాన్ని ఎవరితోనో షేర్‌చేస్తూ కనిపించాడు. ప్రస్తుతం ఈ విడియో నెట్టింట చక్కర్లు కొడుతోంది. ధవన్ ఈ విడియోలో మాట్లాడుతూ ఢిల్లీలోని ఓఫామ్‌హౌస్ పార్టీలోఒక వ్యక్తిని కలిసానని, ఆమెను తొలిచూపులోనే ప్రేమించానని, ఆమెను చూడగానే తన జీవితంలో ఎన్నడూలేని క్లారిటీ వచ్చిందని, ఆమెను అలాగే చూస్తూ ఉండిపోయానని, ఆమె మాట్లాడుతుంటే వింటూ ఉండిపోయానని అన్నాడు. ఆ తర్వాత రెండురోజుల్లో తామిద్దరం కలిసి ఒకే ఇంట్లో ఉన్నామన్నాడు. ఓవ్యక్తితో సెట్ అవుతుందనిఅనిపిస్తే వెయిట్‌చేయడం దేనికి పాతవిషయాలు మర్చిపోయి కొత్తజీవితం ప్రారంభించడమేనన్నాడు. ధావన్ వ్యాఖ్యలను బట్టి ఆ మహిళ తెలియకపోయినా కొత్తజీవితంలోకి వచ్చిందని మాత్రం క్లియరయింది. ధావన్ కొత్త ఇన్నింగ్స్‌ప్రారంభించాడంటూ పోస్టులు వెల్లువెత్తాయి. ఎనిమిదేళ్ల వివాహ బంధం తర్వాత ధావన్ 2021లో భార్య ఆయేషా ముఖర్జీతో విడిపోయి ఒంటరిగానే కొనసాగుతున్నాడు.


# రింకూసింగ్ బ్యాట్ నాదే!: నితీష్‌రాణా



కోల్‌కత్తా: ఓటమినిరాశలో కూరుకుపోయిన సమయంలో సహచరుల్లో ఉత్తేజాన్ని పంచిన బ్యాట్‌కావడంతో చివరి ఐదు బంతులను గ్రౌండ్ వెలుపలకు పంపించిన యువబ్యాటర్‌చేతిలోని ఆస్త్రం ఎవరిది? రింకూసింగ్‌ది కాదా అంటే అవుననే సమాధానం వస్తోంది. రింకూసింగ్ ఆడిన బ్యాట్ ఆతడిది కాదట. బ్యాట్‌వెనుక ఉన్న రహస్యాన్ని కోల్‌కత్తా కెప్టెన్ నితీష్‌రాణా బయటపెట్టాడు. ఈ బ్యాట్ తనదేనని తొలుత ఇవ్వకూడదని అనుకున్నట్లు చెప్పాడు. ఈ సీజన్‌లో తొలిరెండు మ్యాచ్‌లను ఇదే బ్యాట్‌తో ఆడాను. ఇంతకుముందు సయ్యద్‌ముస్తాక్ ఆలీ టోర్నీలోను చాలా మ్యాచ్‌లు ఆడా. గత ఏడాది ఐపిఎల్‌లోనూ ఇదే బ్యాట్‌తో నాలుగైదు మ్యాచ్‌లను బ్యాటింగ్‌చేసా. గుజరాత్‌తోమ్యాచ్ సందర్భంగా రింకూసింగ్ నా బ్యాట్‌ను ఆడిగాడు. అయితే ఆతడికి ఇవ్వాలని అనుకోలేదు.డ్రెస్సింగ్‌రూమ్‌నుంచి ఎవరో దానిని రింకూసింగ్‌కు ఇచ్చారు. గుజరాత్‌మీద అదరగొట్టేశాడు. కాబటి ఈబ్యాట్ ఇకనుంచి రింకూదే అవుతుంది. ఆ లక్కీబ్యాట్‌ను ఆతడినుంచి నేను వెనక్కి తీసుకోబోనని నితీష్ వెల్లడిస్తూ రింకూసింగ్‌ను భుజాలపైకి ఎత్తుకుని అభినందనలతో ముంచెత్తాడు. మరోపక్క లార్డ్ రింకూసింగ్ అంటూ ఐదు సిక్సర్లు సాధించిన రింకూకు అభినందనలు వెల్లువెత్తాయి. అనన్యపాండే, ఐసిసి, మహ్మద్‌కైఫ్, శ్రేయస్ అయ్యర్, సచిన్ టెండూల్కర్ వంటి మహామహులు రింకూసింగ్ ఆటతీరును ఆకాశానికి ఎత్తేస్తూ అభినందించారు.

# పావు గంటలో రూ.400కోట్లు సంపాదించిన రేఖా ఝున్‌ఝున్‌వాలా

**ముంబై, ఏప్రిల్ 10:** ప్రముఖ మహిళా వ్యాపారవేత్త రేఖా ఝున్‌ఝున్‌వాలా మరోసారి వార్తల్లో నిలిచారు. కేవలం 15 నిమిషాల్లో కోట్లాది రూపాయలను ఆర్జించారు. తన పోర్ట్ ఫోలియోలోని టాటా గ్రూపునకు చెందిన టైటాన్, టాటా మోటార్స్ షేర్ల లాభాలతో ఆమె మరింత ధనవంతురాలిగా మారిపోయారు. ఏకంగా 400 కోట్ల రూపాయలను తన నెట్ వర్త్‌కు జోడించుకున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వ్యాపార వృద్ధి, ఇతర వ్యాపార అప్‌డేట్స్‌తో సోమవారం నాటి మార్కెట్‌లో టైటాన్, టాటా మోటార్స్ షేర్లలో భారీ కొనుగోళ్లు జరిగాయి. రేఖా పోర్ట్‌ఫోలియోలోని షేర్ల మార్కింగ్స్ డీల్స్‌తో ఆమె నికర విలువ ఆకాశానికి ఎగిసింది. ట్రేడింగ్ ఆరంభం 15 నిమిషాల్లోనే టైటాన్ షేరు ధర రూ.2,598.70 గరిష్టానికి చేరింది. క్రితం ముగింపుతో పోలిస్తే రూ.50కుపైనే పెరిగింది. అదేవిధంగా టాటా మోటార్స్ షేరు ధర రూ.32.75కి చేరింది. 2022 అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికి టైటాన్ కంపెనీ షేర్‌హోల్డింగ్ డేటా ప్రకారం, రేఖాకు 4,58,95,970 టైటాన్ షేర్లున్నాయి. ఇది కంపెనీ మొత్తం చెల్లించిన మూలధనంలో 5.17 శాతం. కాబట్టి సోమవారం సెషన్‌లో మొదటి 15 నిమిషాల్లో టైటాన్ షేరు ధర పెరిగిన తర్వాత రేఖా నికర విలువ దాదాపు రూ.230 కోట్లు పెరిగింది. అలాగే టాటా మోటార్స్ షేర్లు 5,22,56,000షేర్లు లేదా కంపెనీలో 1.57 శాతం వాటి. కాబట్టి రేఖా నికరవిలువలో మొత్తం పెరుగుదల దాదాపు రూ.170 కోట్లు. కాగా ప్రముఖ పెట్టుబడిదారుడు, దివంగత రాకేశ్ ఝున్‌ఝున్‌వాలా సతీమణి రేఖా ఝున్‌ఝున్‌వాలా.




# వడ్డీరేట్ల పెంపునకు ఆర్‌బిఐ బ్రేక్!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మళ్లీ వడ్డీరేట్లను పెంచేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ, ఏప్రిల్ సమావేశాల్లో వడ్డీరేట్ల పెంపు పాస్ చేసినట్లు వెల్లడించింది. అయితే చాలా మంది ఈ క్రమంలో 25 బేసిస్ పాయింట్ల రెపో రేటు పెంపును అంచనా వేశారు. ప్రపంచ వ్యాప్తంగా సెంట్రల్ బ్యాంకులు కూడా రేట్ల పెంపుకు బ్రేకులు వేయాలని యోచిస్తున్నాయి. ఇండియాచాట్స్ డాట్ కామ్ వ్యవస్థాపకుడు శ్రీవాస్తవ అంచనాల ప్రకారం రిజర్వ్ బ్యాంకు దేశంలో వడ్డీ రేట్లను ప్రస్తుతం ఉన్న స్థాయిలోనే దీర్ఘకాలం కొనసాగించవచ్చని తెలిపారు. ప్రస్తుతం దేశంలో ద్రవ్యోల్బణం పూర్తిగా తగ్గలేదని, ఈ అంశంలో జాగ్రత్తగా ఉండాలని వెల్లడించింది. ఇప్పటికే ఆస్ట్రేలియా, పోలాండ్ సెంట్రల్ బ్యాంకులు రేట్లపెంపును ఇప్పటికేనిలిపివేశాయి. యుఎస్ బ్యాంకింగ్ సంక్షోభం భయాలు ప్రపంచ వ్యాప్తంగా ఇతర దేశాలకు తాకుతాయనే ఆందోళనల నేపథ్యంలో గందరగోళం ఏర్పడింది. ఈ క్రమంలో ఏప్రిల్ 6న నిర్వహించిన ద్రవ్య పరపతి సమీక్షా సమావేశంలో రెపో రేటును యథాతథంగా ఉంచాలని ఆర్‌బిఐ నిర్ణయించింది. ఏప్రిల్5న పోలాండ్ సెంట్రల్ బ్యాంకు ప్రస్తుత వడ్డీరేట్లను 6.75 శాతం వద్ద కొనసాగించాలని నిర్ణయించింది. ఆర్‌బిఐ పాలసీ ప్రకటనపై భారతీయ బాండ్ ఈల్డ్ మార్కెట్ హర్షం వ్యక్తంచేసింది. ఈ క్రమంలో 10 సంవత్సరాల బాండ్ ఈల్డ్ మునుపటి ముగింపు 7.267శాతం నుంచి 6బిపిఎస్ తగ్గి 7.204 శాతానికి చేరుకుంది. 5 సంవత్సరాల బాండ్ ఈల్డ్ మునుపటి ముగింపు 7.142 శాతం నుంచి 13 బిపిఎస్ తగ్గి 7.008 శాతం వద్దకు చేరుకుంది. అయితే ఒక సంవత్సరం బాండ్ ఈల్డ్ 23 బేసిస్ పాయింట్లు కోల్పోయి 6.896శాతం వద్ద ముగిసింది.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం స్వల్ప లాభాల్లో ముగిసాయి. దీంతో వరుసగా ఆరో సెషన్‌లోనూ మార్కెట్లు లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు నాలుగు వారాల గరిష్టం వద్ద స్థిరపడడం విశేషం. చివరికి సెన్సెక్స్ 13.54 పాయింట్ల స్వల్ప లాభంతో 59,846.51 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 24.90 పాయింట్ల లాభంతో 17,624.05 పాయింట్ల వద్ద నిలిచింది. టాటా మోటార్స్, విప్రో, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్‌అండ్‌టి, మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, ఎన్‌టిపిసి, టిసిఎస్, టైటాన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఐసిఐసిఐ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎస్‌బిఐ, సన్‌ఫార్మా వంటి షేర్లు అత్యధికంగా నష్టపోయాయి. యునైటెడ్‌బ్రూవరీస్ షేరు ఇంట్రాడేలో రూ.1,388.30 వద్ద యేడాది గరిష్టానికి చేరింది. కంపెనీ భవిష్యత్తు వృద్ధిపై ప్రతికూల అంచనాల నేపథ్యంలో గత మూడు నెలల్లో ఈ స్టాక్ 17 శాతం క్షీణించింది. చివరికి 0.80 శాతం క్షీణించి రూ.1,397.15 వద్ద నిలిచింది. ప్రపంచ వ్యాప్తంగా జాగ్వార్ ల్యాండ్‌రోవర్ సహా టాటా మోటార్స్ విక్రయాల్లో ఎనిమిది శాతం వృద్ధి నమోదైంది. దీంతో కంపెనీ షేరు సోమవారం ఇంట్రాడేలో 8శాతానికిపైగా పెరిగింది. చివరికి 5.31 శాతం లాభంతో రూ.460.90 వద్ద నిలిచింది.



# ఫ్యూచర్ రిటైల్ కోసం 49 కంపెనీల క్యూ..

**ముంబై, ఏప్రిల్ 10:** అప్పుల్లో కూరుకుపోయిన ఫ్యూచర్ రిటైల్ కంపెనీని సొంతం చేసుకోవాలని చాలా సంస్థలు భావిస్తున్నాయి. ఈ క్రమంలో దాదాపు 49 సంస్థలు తమ ఆసక్తిని వ్యక్తీకరణలను సమర్పించాయి. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం రిలయన్స్ రిటైల్, డబ్ల్యూహెచ్‌ఎస్‌మిత్ ట్రావెల్ లిమిటెడ్, జిందాల్ పవర్ లిమిటెడ్, జెపి ఫ్లవర్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్, గోర్డాన్ బ్రదర్స్ నేతృత్వంలోని కన్సార్టియం, సహారా ఎంటర్‌ప్రైజెస్‌తో పాటు మరిన్ని కంపెనీలు ఫ్యూచర్ రిటైల్ కోసం తమ ఇఒఐలను సమర్పించిన 49 కంపెనీల్లో ఉన్నాయి. సోమవారం నాటి ట్రేడింగ్‌లో ఫ్యూచర్ రిటైల్ షేర్లు 4.17 శాతం పెరిగింది. గత నెలలో ఫ్యూచర్ రిటైల్ లిమిటెడ్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ అండ్ డైరెక్టర్ పదవికి కిషోర్ బియానీ చేసిన రాజీనామాను ఉపసంహరించుకున్నారు. ప్రస్తుతం ఫ్యూచర్ రిటైల్ దివాలా ప్రక్రియలో ఉంది. రిజల్యూషన్ ప్రొఫెషనల్ లేఖలోని విషయాలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. పైగా లేఖను రీకాల్ చేయమని అభ్యర్థించారు. దీనికి ముందు ఫ్యూచర్ రిటైల్ ఆస్తులను ముఖేష్ అంబానీ నేతృత్వంలోని దేశీయ రిటైల్ దిగ్గజం చేజిక్కించుకోవాలని ప్రయత్నించింది. అయితే అప్పట్లో ఫ్యూచర్ గ్రూప్ అమెజాన్ సంస్థలకు మధ్య ఉన్న గొడవల కారణంగా ఆ డీల్ కొలిక్కిరాలేదు. ఆ తర్వాత కంపెనీ మరిన్న ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వచ్చిన విషయం విదితమే.




# అదానీ గ్రూప్ షేర్ల ర్యాలీ




**ముంబై, ఏప్రిల్ 10:** గురువారం మార్కెట్ల ముగింపు ధరల కంటే అధిక రేట్లలో అదానీ గ్రూప్ షేర్లు ట్రేడవుతున్నాయి. సోమవారం మార్కెట్లో దాదాపు 10 అదానీ గ్రూప్ కంపెనీలు భారీ లాభాల్లో ట్రేడయ్యాయి. మూడు కంపెనీలు 5శాతం అప్పర్ సర్క్యూట్‌లో లాక్-ఇన్ కావడంతో బుల్స్ దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ టోటల్ గ్యాస్, అదానీ ట్రాన్స్‌మిషన్ కంపెనీల షేర్లు ఎన్ఎస్ఇ, బిఎస్ఇలలో అప్పర్ సర్క్యూట్‌ను తాకాయి. మిగిలిన ఏడు అదానీ షేర్లలో అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు ధర 2.50శాతానికిపైగా పెరగ్గా, అదానీ పోర్ట్స్ 1.50శాతం, అదానీ పవర్ షేర్లు ఒక శాతం మేర పెరిగాయి. బంగ్లాదేశ్‌కు అదానీ పవర్ థర్మల్ విద్యుత్ సరఫరా వార్తల నేపథ్యంలో అదానీ పవర్ షేర్లు లాభపడ్డాయి. ఈ ప్రభావం అదానీ ట్రాన్స్‌మిషన్ షేర్లపై కూడా పడింది. భారత ప్రభుత్వం సిఎన్‌జి, పిఎన్‌జీ విషయంలో కొత్త ధరల లెక్కింపు ఫార్ములాను తీసుకొచ్చిన తరుణంలో అదానీ టోటల్ గ్యాస్ షేర్లు లాభపడ్డాయి. ప్రభుత్వం కొత్త విధానాన్ని ప్రారంభించగానే ఆ ప్రయోజనాలను ముందుగా కస్టమర్లకు అందించిన కంపెనీ అదానీ గ్రూప్ కావడం విశేషం. ఈ క్రమంలో అదానీ ఎంటర్‌ప్రైజెస్ 1,792 రూపాయలు, అదానీ గ్రీన్ ఎనర్జీ 899.15 రూపాయలు, అదానీ పోర్ట్స్ 649.2 రూపాయలు, అదానీ పవర్ 194.1రూపాయలు, అదానీ ట్రాన్స్‌మిషన్ 1,000.85రూపాయలు, అదానీ విల్మర్ 409.2రూపాయలు, అదానీ టోటల్ గ్యాస్ 906.15రూపాయలు, ఎన్‌డిటివి 195.65 రూపాయలు, ఎసిసి సిమెంట్స్ 1,738 రూపాయలు, అంబుజా సిమెంట్స్ 384.30 రూపాయల వద్ద ట్రేడవుతున్నాయి.

# వాణిజ్యం

## గూగుల్ పేలో లోపం.. ఖాతాల్లోకి 80వేలు

**ముంబై, ఏప్రిల్ 10:** గూగుల్ పే యూజర్ల ఖాతాల్లోకి అకస్మాత్తుగా డబ్బులు వచ్చిపడుతున్నాయి. దీంతో చాలా మందికి అసలు ఏం జరుగుతుందో తెలియడం లేదు. చాలా మంది రెడ్డిట్ వినియోగదారులు తమఖాతాల్లో ఊహించనివిధంగా డబ్బు క్రెడిట్ అయిందని తెలిపారు. ఈ క్రమంలో కొంత మంది ఖాతాల్లో ఏకంగా 1,072 డాలర్లు అంటే భారత కరెన్సీ ప్రకారం దాదాపు రూ.80వేలు వచ్చాయి. అయితే కంపెనీ కొత్త ఫీచర్లను లాంచ్ చేయడానికి ముందు చేసిన పరీక్షల్లో భాగంగా ఇది జరిగిందని తెలుస్తోంది. సాంకతిక లోపం కారణంగా దీనికి కారణంగా గుర్తించారు. ఈ క్రమంలో గూగుల్ కంపెనీ నుంచి కొంత మందికి ఇప్పటికే ఇ-మెయిల్స్ వచ్చాయని వెల్లడైంది. ఇప్పటి వరకు ఎంత మంది వినియోగదారులు అనుకోకుండా డబ్బు క్రెడిట్‌లను అందుకున్నారనేది అస్పష్టంగా ఉందని తెలుస్తోంది. ఈ క్రమంలో కొంత మందికి చిన్న మొత్తంలో డబ్బు క్రెడిట్ కాగా మరికొందరికి మాత్రం 1000డాలర్ల కంటే ఎక్కువ మొత్తం వచ్చిచేరింది. అయితే ఈమొత్తాన్ని తిరిగి రివర్స్ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు గూగుల్‌తెలిపింది. అయితే అలా చేయలేని పక్షంలో నగదును తమ వద్దేఉంచుకోవాలి. ప్రస్తుతం ఈతప్పిదంవల్లడబ్బు కేవలం గూగుల్ పిక్సెల్ యూజర్లకు మాత్రమే డబ్బు వెళ్లిందా అనే ఆండ్రాయిడ్ యూజర్లకు కూడా జరిగిందాఅనేది ఇప్పటి వరకు తెలియదు.

## ఎక్స్‌ఎల్6, సియజ్ కార్ల ధరలు పెంచిన మారుతి!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** దేశీయ అతిపెద్ద ప్యాసింజర్ వాహనాల తయారీ సంస్థ మారుతి సుజుకి తన ప్రీమియం మోడల్‌కార్లు ఎక్స్‌ఎల్6, సియాజ్ సెడాన్‌ల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. ద్రవ్యోల్బణ పరిస్థితులు, నియంత్రణ అవసరాల కారణంగా పెరుగుతున్న వ్యయ ఒత్తిడి కారణంగా ఎక్స్‌ఎల్6 మోడల్ ధరలను అన్ని వేరియంట్లపై రూ.15వేలు, సియాజ్ ధరను రూ.11వేల వరకు పెంచినట్లు కంపెనీ తెలిపింది. ధరలను సవరించిన తర్వాత ఎక్స్‌ఎల్6 మోడల్ ప్రారంభ ధర రూ.11.56 లక్షల నుంచి మొదలవనుంది. ఇక సెడాన్ మోడల్‌లో బేసిక్ వేరియంట్‌పై రూ.10,500, మిడ్‌రేంజ్‌పై రూ,6,500, టాప్ మోడల్‌పై రూ.11వేలు పెరిగినట్లు కంపెనీ వివరించింది. ధరల పెంపు ప్రభావాన్ని వీలైనంత వరకు వినియోగదారులకు బదలీ కాకుండా అవసరమైన చర్యలను చేపడుతున్నామని, పెరుగుతున్న తయారీ ఖర్చులు, ముడిసరుకుల పెరుగుదల భారం మధ్య తప్పనిసరై కార్ల ధరలను పెంచామని కంపెనీ పేర్కొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14